www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

ఆదివారం
15-12-2024

సంపుటి : 01 । సంచిక : 223 । పేజీలు : 12 । వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD

# 50 వసంతాల అరుణోదయం

- ఆకట్టుకున్న ప్రజా కళల ప్రదర్శన
- రెపరెపలాడిన ఎర్రజెండాలు
- మంచి మార్గంలో సమాజం ముందుకు సాగేటట్టు కళాకారులు చొరవ చూపాలి: జ్ఞాన అలోసియస్

2

వలసవాద పోరాటాలకు, మహత్తర తెలంగాణ సాయుధపోరాటానికి సాక్షీభూతంగా నిలిచిన హైదరాబాద్‌లో అరుణోదయ సాంస్కృతిక సంస్థ పురుడుపోసుకొని 50 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సభలు నిర్వహించారు. సుందరయ్య పార్క్ నుంచి వీఎస్‌టీ ఫంక్షన్ హాల్ వరకు ప్రజా కళల ప్రదర్శన నిర్వహించారు. ఎర్రజెండాల రెపరెపలతో ఘనంగా ప్రారంభమై డప్పు, డోలు, గుసాడి మర్ఫా,కోలాటం, జెముడికా, ఓగ్గుడోలు, శారద గాండ్లు, తదితర సాంప్రదాయ నృత్యాలతో ఉదయించే సూర్యుని గుర్తు గల అరుణోదయ జెండాలతో అత్యంత ఆకర్షణీయంగా సాగింది. ఆదివారం ప్రతినిధుల సభ నిర్వహించనున్నారు. 'ప్రజా సాంస్కృతికోద్యమం-ఎదురువుతున్న సవాళ్లు', 'సామ్రాజ్యవాద సాంస్కృతిక దాడిని నివారించడం ఎలా?' అనే అంశాలపై వక్తలు ప్రసంగించనున్నారు.



## ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా భారత రాజ్యాంగం

### దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది

- ఈ దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలి
- మాతృభాషలో చదివిన పిల్లల్లో సమగ్ర వికాసం సాధ్యపడుతుంది
- దేశానికి కాంగ్రెస్ చేసిన నష్టం అంతా ఇంతా కాదు
- ఆనాటి కాంగ్రెస్ నేతలు రాజ్యాంగానికి 75 సార్లు సవరణలు చేశారు: ప్రధాని మోదీ



**ఢిల్లీ:** భారత రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందని ప్రధాని మోదీ అన్నారు. ఎందరో మహానుభావులు కలిసి మన రాజ్యాంగాన్ని రచించారని చెప్పారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో మోదీ మాట్లాడారు. ప్రజాస్వామ్య పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశం గర్వపడే క్షణాలని అన్నారు. రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో రకాలుగా ప్రయత్నించిందని విమర్శలు గుప్పించారు. ''దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది. దేశ అధ్యక్షురాలిగా ఆదివాసీ మహిళ మిగతా2లో...



## ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

### గురుకులాల ప్రక్షాళనకు చిత్తశుద్ధితో ఉన్నాం

గురుకులాలు అంటే బహుముఖ ప్రతిభకు కేంద్రాలు అనే గుర్తింపు తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చిలుకూరులో గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్‌ను ప్రారంభించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాలు, హాస్టళ్లలో ఒకే విధమైన మెనూ అమలు చేస్తున్నారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త మెనూ రూపొందించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడారు..గురుకులాల బాట కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామని చెప్పారు. పాఠశాలల్లోని విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలు బాగున్నాయని చెప్పారు.

డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్‌దే

గురుకులాలు అంటే బహుముఖ ప్రతిభకు కేంద్రాలు అనే గుర్తింపు తీసుకురావాలి

2

విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పని రాష్ట్రంలోని మహిళా సంఘాలకు అప్పగించాం: సీఎం రేవంత్ రెడ్డి

ఎన్టీఆర్ జీవిత చరిత్రను

## పాఠ్యాంశంగా చేర్చాలి

- ఆయన నటించిన ప్రతి సినిమా ఓ సందేశాత్మకం
- లోతుగా చూసిన వాళ్లకే అర్థమవుతుంది
- క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడి పనిచేయడం ఆయన నుంచి ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సిన అంశాలు
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

2

మరోసారి రైతుల

## ఢిల్లీ చలో మార్చ్

- శంభు సరిహద్దులో ఉద్రిక్తత
- పోలీసుల బాష్పవాయువు, జల ఫిరంగుల ప్రయోగం
- కనీస మద్దతు ధర సహా 11 డిమాండ్ల సాధన కోసం మార్చ్



2

## ఏ బుక్ చదవాలన్నది అభ్యర్థుల ఇష్టం

- మార్చి నాటికి గ్రూప్-1, 3 ఫలితాలు
- గ్రూప్-2 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశాం
- అభ్యర్థులు ధైర్యంగా పరీక్షలు రాయండి
- ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తాను
- టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం

2



## బీజేపీ అగ్రనేత ఆడ్వాణీకి అస్వస్థత

2

ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చేరిక

ఆరోగ్యం నిలకడగా ఉందని జాతీయ మీడియా కథనాలు

## ఉద్యమం నుంచి ఉన్న తెలంగాణ తల్లినే ఆరాధిస్తాం

స్పష్టం చేసిన ఎమ్మెల్సీ కవిత

తెలంగాణ సంస్కృతిపై దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలి

తెలంగాణ తల్లిపై ప్రేమ లేదు కాబట్టే రేవంత్ రెడ్డి రూపం మార్చారు



2

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి



## నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫామ్ ధర ₹ 101 | రిటైల్ ₹ 124 |
| స్కిన్ ₹ 179 | స్కిన్ లెస్ ₹ 205 |

పునరుత్పాదక విద్యుత్ రంగంలో పెట్టుబడులను

## స్వాగతిస్తున్నాం

### ఏపీలో ఎస్ఏఈఎల్ రెండు దశల్లో 1200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి పెట్టుబడులు పెట్టనుంది: సీఎం చంద్రబాబు

**విశ్వంభర, అమరావతి:** ఎస్ఏఈఎల్, నార్ఫండ్, ఎన్డీబీ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయ్యారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులపై వారు చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ రంగంలో పెట్టుబడులను స్వాగతిస్తున్నామన్నారు. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తికి ఎస్ఏఈఎల్ అనుసరిస్తోన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వివరించిందన్నారు. వ్యవసాయ వ్యర్థాలను మిగతా2లో...



'ఎక్స్'లో స్పందించేవారు..

## గతంలో ఎందుకని గురుకులాల్లో తిరగలేదు?

- అసత్య ప్రచారాలు మానుకోవాలి
- తెలంగాణ అన్ని రకాలుగా అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం
- విద్యార్థులకు మెరుగైన విద్య, ఆహారం అందించే దిశగా ముందుకెళ్తున్నాం: మంత్రి పొన్నం

2

## అరుణాచలేశ్వరస్వామి ఆలయ మహాదీపోత్సవం

- భక్తులతో కిటకిటలాడిన తిరువణ్ణామలై
- ఘనంగా చంద్రశేఖరస్వామి తెప్పోత్సవం



**తిరువణ్ణామలై:** అరుణాచలేశ్వరస్వామి ఆలయ మహాదీపోత్సవం సందర్భంగా తిరువణ్ణామలై భక్తులతో కిటకిటలాడింది. కార్తిక మహాదీపోత్సవం శుక్రవారం ముగిసినా ఆలయంలో మరో నాలుగు రోజులపాటు ఉత్సవాలు కొనసాగుతాయి. శనివారం మిగతా2లో...

## ఎన్టీఆర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి

**విశ్వంభర, విజయవాడ:** క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడి పనిచేయడం వంటివి ఎన్టీఆర్ నుంచి ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సిన అంశాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. విజయవాడలోని పోరంకిలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాల్లో వెంకయ్యనాయుడు పాల్గొన్నారు. వజ్రోత్సవాల్లో భాగంగా 'తారకరామం-అన్నగారి అంతరంగం' శీర్షికతో 'ఎన్టీఆర్ లిటరేచర్, సావనీర్ అండ్ వెబ్‌సైట్' కమిటీ ఒక పుస్తకాన్ని ప్రచురించింది.వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన నటించిన ప్రతి సినిమా ఓ సందేశాత్మకమని లోతుగా చూసిన వాళ్లకే అర్థమవుతుందన్నారు. నేటి తరం తెలుసుకోవాల్సిన అంశాలు 'ఎన్టీఆర్ అంతరంగం' పుస్తకంలో ఉన్నాయన్నారు. ఎన్నో సందేశాలను సినిమా ద్వారా వివరించింది ఎన్టీఆర్ మాత్రమేనని కొనియాడారు. స్వర విన్యాసం, నట విశ్వరూపంలో ఆయనకు ఆయనే సాటి అని పేర్కొన్నారు. తెలుగు భాషా మాధుర్యాన్ని ఎన్టీఆర్ ప్రపంచానికి చాటారని వెంకయ్యనాయుడు కొనియాడారు.

## మరోసారి రైతుల 'దిల్లీ చలో' మార్చ్..

**దిల్లీ:** పంజాబ్-హరియాణా సరిహద్దు ప్రాంతం శంభు వద్ద మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శనివారం మధ్యాహ్నం 'దిల్లీ చలో' మార్చ్‌ను ప్రారంభించిన రైతులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు, జల ఫిరంగులను ప్రయోగించారు. కనీస మద్దతు ధర సహా 11 డిమాండ్ల సాధన కోసం 101 మంది అన్నదాతలు ఈ మార్చ్‌లో పాల్గొన్నారు. డిసెంబర్ 6 నుంచి దిల్లీ వైపుగా వెళ్లేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. కానీ ఈ రోజుతో కలిపి మూడోసారి వారి ప్రయత్నాన్ని పోలీసులు భగ్నం చేశారు. కాగా తాజా మార్చ్‌ను దృష్టిలోపెట్టుకొని హరియాణా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. మొబైల్ ఇంటర్నెట్ సేవలు నిలిపివేసింది. శనివారం ఉదయం ఆరు గంటల నుంచి 17వ తేదీ అర్ధరాత్రి వరకు సేవలను నిలిపివేస్తున్నట్లు ఓ ప్రకటన విడుదల చేసింది. ''ఒకవైపు రైతులను అడ్డుకోవడం లేదని ప్రభుత్వం చెబుతోంది. మరోపక్క వారిపై బాష్పవాయువును ప్రయోగిస్తోంది. పాకిస్థాన్ సరిహద్దు అన్నట్లు వ్యవహరిస్తోంది. నాయకులు దిల్లీకి వెళ్లి నిరసన తెలపాలనుకుంటే అనుమతి తీసుకుంటారా..? రైతులు తమ పంటలకు కనీస మద్దతు ధర కావాలని మాత్రమే అడుగుతున్నారు. వారికి మేం ఎల్లప్పుడూ అండగా ఉంటాం'' అని స్టార్ రెజ్లర్, కాంగ్రెస్ నేత బజరంగ్ పునియా శంభు సరిహద్దు ఉద్రిక్తతపై స్పందించారు.

## బీజేపీ అగ్రనేత ఆడ్వాణీకి అస్వస్థత

**దిల్లీ:** బీజేపీ అగ్రనేత, మాజీ ఉప ప్రధాని ఎల్‌కే ఆడ్వాణీ అస్వస్థతకు గురయ్యారు. చికిత్స నిమిత్తం ఆయనను దిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.
ఆడ్వాణీ ఆరోగ్యం క్షీణించడంతో రెండు రోజుల క్రితమే ఆయన్ను ఆసుపత్రిలో చేర్పించినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. 97 ఏళ్ల వయసులో ఉన్న ఆయన వృద్ధాప్య సమస్యలతో బాధ పడుతున్నారు. ఈ ఏడాది ఆగస్టులో కూడా అపోలోలో చికిత్స తీసుకున్నారు. 1927 నవంబరు 8న అవిభక్త భారత్‌లోని కరాచీ (ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉంది)లో జన్మించిన ఆడ్వాణీ సుదీర్ఘకాలం బీజేపీలో పనిచేసి వివిధ హోదాల్లో సేవలందించారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న'తో సత్కరించింది.

## 'ఎక్స్'లో స్పందించేవారు..

**విశ్వంభర, హైదరాబాద్:** గడచిన పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన పార్టీ నాయకులకు కనీస చిత్తశుద్ధి లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. గురుకులాలపై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. షేక్‌పేట్‌లోని గురుకుల పాఠశాలను సందర్శించిన మంత్రి.. కలెక్టర్ అనుదీప్‌తో కలిసి కామన్ డైట్ మెనూను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. తెలంగాణ అన్ని రకాలుగా అభివృద్ధి చెందడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అందులో భాగంగానే విద్యార్థులకు మెరుగైన విద్య, ఆహారం అందించే దిశగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచామని.. దానివల్ల రాష్ట్రంలో 8 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరిందన్నారు. 'ఎక్స్' వేదికగా స్పందించే వారు.. గతంలో గురుకులాల్లో ఎందుకు తిరగలేకపోయారని పొన్నం ప్రశ్నించారు. విద్యార్థులందరూ కష్టపడి తమ కుటుంబానికి, తమ గ్రామాలకు పేరు తేవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి భోజనం చేశారు. వారికి ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## ఏ బుక్ చదవాలన్నది అభ్యర్థుల ఇష్టం..

**విశ్వంభర, హైదరాబాద్:** వచ్చే ఏడాది మార్చి నాటికి గ్రూప్-1, 3 పరీక్షల ఫలితాలు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఇక ఆది, సోమవారాల్లో నిర్వహించబోయే గ్రూప్-2 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. టీజీపీఎస్సీ కేవలం సిలబస్ మాత్రమే ఇస్తుందని, ఏ బుక్ చదవాలన్నది అభ్యర్థుల ఇష్టమని ఆయన చెప్పారు.
గ్రూప్-2 ఇప్పటి వరకు నాలుగు సార్లు వాయిదా పడింది. హైకోర్టు, సుప్రీంకోర్టులో గ్రూప్-2 ఎగ్జామ్‌కు అన్ని అడ్డంకులు తొలగిపోయాయి. 5 లక్షల 51 వేల మంది గ్రూప్-2 కోసం దరఖాస్తు చేసుకున్నారు. 75 శాతం ఇప్పటి వరకు హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారు. అభ్యర్థులు ధైర్యంగా పరీక్షలు రాయండి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తాను అని బుర్రా వెంకటేశం తెలిపారు.పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై నమ్మకం ఉంచి పరీక్షలురాయండి. ఎవరి ఓఎంఆర్ షీట్ వారికే ఉంటుంది. ప్రతి అభ్యర్థికి బయోమెట్రిక్ తప్పనిసరి. వేగంగా గ్రూప్-2 పరీక్షల ఫలితాలు ఇస్తాం. పది రోజులుగా అన్ని అంశాలను సమీక్షించుకున్నాం. పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతాయని టీజీపీఎస్సీ చైర్మన్ పేర్కొన్నారు.





# 50వసంతాల అరుణోదయం

**విశ్వంభర, హైదరాబాద్:**

అరుణోదయ సంస్కృతిక సమాఖ్య (ఏసీఎఫ్) 50 వసంతాల సభలు (1974-2024) కార్యక్రమం ఉదయం 9:30 గ||లకు సుందరయ్య పార్కు నుండి ప్రజా కలల ప్రదర్శనలతో ఎర్రజెండాల రెపరెపలతో ఘనంగా ప్రారంభమై డప్పు, డోలు, గుసాడి మర్ఫా,కోలాటం, జెముడికా, ఓగ్గుడోలు, శారద గాండ్లు, తదితర సాంప్రదాయ నృత్యాలతో ఉదయించే సూర్యుని గుర్తు గల అరుణోదయ జండాలతో అత్యంత ఆకర్షణీయంగా సాగింది. అరుణోదయ ఉభయ రాష్ట్రాల గౌరవాధ్యక్షురాలు: విమలక్క, తెలంగాణ కార్యదర్శి మల్సూర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు: బోయ సుంకులు, సుధాకర్ తదితరులతో పాటు ఆహ్వాన సంఘం అధ్యక్షుడు: జయదీర్ తిరుమలరావు ప్రో||కొండా నాగేశ్వరరావు, ఆచార్య కట్టా భగవంత రెడ్డి ప్రొ||కొల్లాపురం విమల, ప్రొఫెసర్ మనోజ, తెలంగాణ,ఏపీ రైతు కూలీ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు: కామ్రేడ్ కర్నాకుల వీరాంజనేయులు పటోళ్ల నాగిరెడ్డి, పీవోడబ్ల్యూ (స్త్రీ విముక్తి) సుజ్ఞానమ్మ అరుణ, పీడీఎస్‌యూ (విజృంభన) నాయకులు అల్లూరి విజయ్, ఎపి. పీడీఎస్‌యూ సతీష్ తదితరులు ర్యాలీ వెంట నడిచారు. అరుణోదయ పూర్వ నాయకులు: అంబిక, ప్రొఫెసర్ వినయ్ బాబు తదితరులు హాజరయ్యారు.
ర్యాలీ అనంతరం సీనియర్ అరుణోదయ నాయకులు కానూరి సహచరులు బోయ సుంకులు జెండా ఆవిష్కరణ చేశారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులతోపాటు విమలక్క ముఖ్య అతిథి జ్ఞాన అలోసియస్ , ప్రారంభో ఉపన్యాసకులు కే.శ్రీనివాస్ తదితరులను, పోతుల రమేష్ వేదిక మీదికి ఆహ్వానించారు. అలాగే ముంబై,కర్ణాటక రాష్ట్రాల నుండి ప్రజా సాంస్కృతిక సంఘాల కు చెందిన అనేకమంది సౌహార్ధ ప్రతినిధులు హాజరైనారు, తమిళనాడు మిత్రులు సందేశం రాతపూర్వకంగా పంపారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథి జ్ఞాన అలోసియస్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఏ సాంస్కృతిక సంఘం చెయ్యని పని అరుణోదయ చేసిందని కొనియాడారు. భారతదేశ చరిత్రలో ఏ సంస్కృతిక సమాఖ్య చేయని పని అరుణోదయ చేసింది అన్నారు.గ్రామాల్లోని యువతలో మత తత్వం రోజు రోజు కు పెరుగుతుంది అన్నారు.చెడు భావాలకు వ్యతిరేకంగా మంచి, సానుకూల భావాలు ప్రచారం చేయాలి అన్నారు. కనీస ఆదర్శాల పరిరక్షణ చాలా ముఖ్యం అన్నారు. మంచి మార్గంలో సమాజం ముందుకు సాగేటట్టు కళాకారులు చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమం లో రైతు-కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి,వెల్తురు సదానందం, ఆంధ్ర ప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి: వీరాంజనేయులు,రాష్ట్ర అధ్యక్షులు: సుంకన్న, అరుణ, కరీం పాషా, రాజబాబు, బాషిపంగు రమేష్,సుజ్ఞానమ్మ, సతీష్, మల్లేష్, యోజన, అల్లూరి విజయ్, రాజమల్లు, పృథ్వీరాజ్, యాదవ్ రెడ్డి, వినయ్ బాబు, వెంకటేశ్వర్లు, రుద్ర శంకర్, రంజిత్, అరుణోదయ కళాకారులు: అనిత, మల్సూర్,ప్రభాకర్, పోతుల రమేష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

**విశ్వంభర, హైదరాబాద్:**



దశాబ్దకాలంగా ప్రభుత్వ, రెసిడెన్షియల్, సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో చదివే విద్యార్థుల కంటే ప్రైవేట్ స్కూల్స్‌లో చదివే వాళ్లకే టాలెంట్ ఉంటుందనే ప్రచారం పెరిగిపోయిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ప్రచారానికి చెక్ పెట్టాలంటే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యతగా విధులు నిర్వర్తించినప్పుడే సాధ్యమైతుందన్నారు. సోషల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదివే విద్యార్థుల్లో కూడా మల్టీ టాలెంటెడ్ విద్యార్థులున్నారనే విషయాన్ని చిలుకూరు రెసిడెన్షియల్ ఉపాధ్యాయులు నమ్మకం కలిగించారని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు గ్రామంలోని రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కామన్ డైట్ ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరై శనివారం ప్రసంగించారు. ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివి అని అన్నారు. విద్యార్థుల కోసం ఖర్చుచేసే నిధులు ఖర్చు కావని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు భవిష్యత్తుకు ఆదర్శమని గుర్తించేలా చేస్తామని తెలిపారు.
ప్రతి నెల 10వ తేదీన గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేసేలా ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కకి సూచిస్తామని అన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులకు డైట్ , కాస్మోటిక్ ఛార్జీలు 16 యేండ్లుగా పెంచలేదని సీఎం రేవంత్ రెడ్డి గత ప్రభుత్వాలను విమర్శించారు. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలో డైట్ 40శాతం, కాస్మోటిక్ 200 శాతం చొప్పున చార్జీలను పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని సీఎం అన్నారు. ప్రభుత్వ , రెసిడెన్షియల్లో, సోషల్ వెల్ఫేర్ స్కూల్స్‌లో చదివే విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రభుత్వంపై నమ్మకం, భరోసా కల్పించేలా పని చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పీవీ నరసింహారావు మొట్టమొదటిసారిగా రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభించారని గుర్తు చేశారు. రెసిడెన్షియల్ స్కూల్లో చదువుకున్న విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్లుగా ఎంతోమంది అయ్యారని అన్నారు.
ప్రస్తుతం టీజీపీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న బుర్రా వెంకటేశం ఐఏఎస్ గా, మాజీ టీజీపీఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి ఐపీఎస్‌లు సర్వేలు రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులేనని అన్నారు. రెసిడెన్షియల్, ప్రభుత్వ స్కూల్ ల్లో చదువుకున్న వాళ్లు ఎంతో మంది గొప్ప గొప్ప పదవులు, బాధ్యతలు చేపట్టారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలలో సంపూర్ణ విశ్వాసం కల్పించాలని ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో డైట్, కాస్మోటిక్, మౌలిక వసతులకు సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని నిరూపించేందుకు సింగిల్ స్ట్రోక్ లో డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 26వేల ప్రభుత్వ స్కూల్స్ 23లక్షలు విద్యార్థులు చదువుకుంటున్నారు.. 11వేల ప్రైవేట్ స్కూల్స్‌లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. ప్రయివేట్ స్కూల్స్ లో చదువు చెప్పేవారికి ప్రభుత్వ ఉపాధ్యాయుల కంటే ఎక్కువ అర్హత ఉందా? అని సీఎం ప్రశ్నించారు.
మల్టీ టాలెంటెడ్ స్టూడెంట్స్ మనం ఎందుకు తయారు చేయలేకపోతున్నామనే విషయాన్ని ఆలోచించాలని టీచర్లకు సీఎం సూచించారు. ఎందుకు మనం ఆ ఆలోచన చేయకూడదు.. ఇది మన బాధ్యత కాదా? అని అన్నారు. 70 ఏళ్ల నుంచి మనం నేర్చుకున్నదేంటి... వచ్చే విద్యా సంవత్సరం కోసం ముందు నుంచే ఎందుకు ప్రణాళికలు వేసుకోవడం లేదనే విషయాన్ని సీఎం చర్చించారు. ఇది ప్రభుత్వం తరపున మనం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. వీటికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇది మన బాధ్యత.. ఈ బాధ్యత నుంచి మనం తప్పించుకోలేమని అన్నారు. ఈ మధ్య ఫుడ్ పాయిజన్ జరిగి ఒక బాలిక మరణించింది.. ఆ బాలిక తల్లిదండ్రులు ఎంత బాధపడి ఉంటారనే విషయాన్ని గమనంలోకి తీసుకోవాలని తెలిపారు. పిల్లలపై శ్రీమంతుడుకి , పేదవాడికి ఒకే రకమైన ప్రేమ ఉంటుందని అన్నారు. మనల్ని నమ్మి వాళ్లు హాస్టళ్లకు పంపితే.. మనం ఎంత బాధ్యతగా ఉండాలో ఒక్కసారి ఆలోచన చేయాలని నిర్వాహకులకు సీఎం సూచించారు. ఇది మన గౌరవ ప్రతిష్టలను పెంచేదా.. తగించేదా..? బాధ్యతగా వ్యవహరిస్తే గౌరవం పెరుగుతుందని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు.
విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పని రాష్ట్రంలోని మహిళా సంఘాలకు అప్పగించామన్నారు. కుట్టు పనికి ఇచ్చే రుసుం రూ.25 నుంచి రూ.75 కు పెంచి వారికి అప్పగించామని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత కరెంట్ ఇస్తున్నామని అన్నారు. వారంలో రెండు,మూడు రోజులు రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామన్నారు. నైపుణ్యం లేకపోవడం వల్లే నిరుద్యోగ సమస్య పెరుగుతోందని తెలిపారు. అందుకే రాష్ట్రంలో 75 ఐటీఐ లను టాటా సంస్థతో కలిసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసామన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా నిరుద్యోగులకు నైపుణ్యాలను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ దేశానికే ఆదర్శంగా నిలుపుతామని స్పష్టం చేశారు. 2028 ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయబోతున్నాం అని పేర్కొన్నారు. క్రీడల్లో రాణించిన వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో నిఖత్ జరీన్, సిరాజ్ లాంటి వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు.
క్రీడల్లో రాణించండి, మీలో టాలెంట్ కు పదును పెట్టండిని యువతకు పిలుపునిచ్చారు. విద్యార్థులలో ఉన్న ఇతర టాలెంట్ ను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. వారికి కావాల్సిన శిక్షణ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్పొరేట్ కు ధీటుగా ప్రతీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ విద్యార్థులు అనాథలు కాదు... వాళ్లు రాష్ట్ర సంపద అని సీఎం కితాబ్‌నిచ్చారు. నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. భవిష్యత్ లో నేను ఎక్కడికి వెళ్లినా రెసిడెన్షియల్ స్కూల్స్ విజిట్ చేస్తానని అన్నారు. ఎవరైనా తప్పు చేస్తే వారిపై చర్యలు తప్పవు అని హెచ్చరించారు. విద్యార్థులతో మెస్ మేనేజ్మెంట్ కమిటీలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వారు తినే ఆహారాన్ని వాళ్లే మానిటరింగ్ చేసుకునే వీలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

## ఉద్యమం నుంచి ఉన్న తెలంగాణ తల్లినే ఆరాధిస్తాం..

**విశ్వంభర, హైదరాబాద్:** ఉద్యమం సమయం నుంచి ఉన్న తెలంగాణ తల్లినే ఆరాధిస్తామని నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి దేశపతి శ్రీనివాస్, మాజీ ప్రభుత్వ సలహాదారు రమణాచారి, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, జూలూరి గౌరీ శంకర్, ఆయాచితం శ్రీధర్, తేలు విజయ, దేవీప్రసాద్, కవులు, కళాకారులు హాజరయ్యారు. తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్పు, తెలంగాణ అస్థిత్వం తదితర అంశాలపై జాగృతి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కవిత. అనంతరం కవిత మాట్లాడుతూ మన సంస్కృతిపై దాడి జరుగుతుంటే ప్రతీ ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ తల్లిపై ప్రేమ లేదని.. కాబట్టి సీఎం రేవంత్ రెడ్డి రూపం మార్చారన్నారు. తెలంగాణ తల్లి చేతిలో ఉన్న బతుకమ్మను చూస్తే తెలంగాణ సమాజాన్ని చూసినట్లుంటుందని.. అందరం కలిస్తేనే ఒక అందమైన బతుకమ్మ అవుతుందన్నారు. అందరం కలిస్తేనే అందమైన సమాజం అవుతుందన్న సందేశం ఇచ్చేది బతుకమ్మ అని.. అలాంటి బతుకమ్మ తెలంగాణ తల్లి చేతిలో లేకపోతే తెలంగాణ సమాజంలో స్నేహశీలత, సుహృద్భావం ఎలా కనిపిస్తుంది ? అంటూ ప్రశ్నించారు. మన అస్థిత్వాన్ని దెబ్బతీసే ధైర్యం ఎవరికీ లేదని.. కానీ, అలాంటి ప్రయత్నాలు జరుగుతుంటే అడ్డుకోవాల్సిన అవసరం మనకు ఉందన్నారు. ఉనికి, సంస్కృతిపై దాడి జరుగుతుంటే మాట్లాడకపోతే చరిత్ర మనల్ని క్షమించదన్నారు. తెలంగాణ ఉద్యమం, తెలంగాణ పునర్నిర్మాణంలో రేవంత్ రెడ్డి ఎక్కడా లేరన్నారు. తెలంగాణ పునర్నిర్మాణ సమయంలో రేవంత్ రెడ్డి కేసీఆర్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర చేశారని.. ఉద్యమకాలంలో ఉద్యమకారులపై తుపాకీ ఎక్కిపెట్టిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో నుంచి ఉన్న తెలంగాణ తల్లినే ఆరాధిస్తామని.. ఒక చేతిలో జొన్నకర్ర, మరొక చేతిలో బతుకమ్మ ధరించిన తెలంగాణ తల్లి వైభవంపై పద్యాలు, కవితలు రచించి పుస్తకాలు జాగృతి తరఫున వెలువరించనున్నట్లు పేర్కొన్నారు. పిల్లలు వాడే నోట్ బుక్స్, రైటింగ్ ప్యాడ్స్ అన్నింటిపై తెలంగాణ తల్లిని ముద్రించి పిల్లలకు ఇచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. తెలంగాణ తల్లికి ఆరాధనతో కార్యక్రమం మొదలుపెట్టే సంప్రదాయాన్ని ఇక ముందూ కొనసాగిస్తామన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాలను గ్రామ గ్రామానా ప్రతిష్టించే కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బతుకమ్మ అగ్రవర్ణాల పండుగ అన్న వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తెలంగాణ జాతికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం రేవంత్ రెడ్డి రూపొందించి.. ఆవిష్కరించిన విగ్రహానికి కాంగ్రెస్ మాతగా నామకరణం చేస్తూ తీర్మానం చేశారు.

## పునరుత్పాదక విద్యుత్ రంగంలో పెట్టుబడులను స్వాగతిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఉపయోగించి రైతుల ఆదాయాన్ని పెంచే ఈ తరహా ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయడానికి పూర్తి సహకారం అందించే దిశగా తమ చర్చలు సాగాయని సీఎం అన్నారు. ఏపీలో ఎస్ఏఈఎల్ రెండు దశల్లో 1200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి పెట్టుబడులు పెట్టనుందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ఉన్న అన్ని అనువైన పరిస్థితులపై చర్చించామన్నారు.

## అరుణాచలేశ్వరస్వామి ఆలయ మహాదీపోత్సవం..

(మొదటి పేజీ తరువాయి)

రాత్రి చంద్రశేఖరస్వామి తెప్పోత్సవం ఘనంగా జరిగింది. ఆదివారం వేకువజామున ఉన్నాములై సమేత అరుణాచలేశ్వరస్వామి ప్రత్యేక అలంకరణలో గిరి ప్రదక్షిణ చేస్తారు. రాత్రి పరాశక్తి అమ్మవారి తెప్పోత్సవం నిర్వహిస్తారు. సోమవారం రాత్రి సుబ్రమణ్యస్వామి తెప్పోత్సవం ఉంటుంది. మంగళవారం రాత్రి ఉత్సవంలో చివరి రోజు చండికేశ్వరస్వామిని వెండి వృషభ వాహనంపై ఊరేగిస్తారు. తిరువణ్ణామలైలో అన్ని వీధులు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వివాహ మండపాలు, లాడ్జిల్లో గదులు నిండిపోయాయి.



# ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా భారత రాజ్యాంగం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికయ్యారు. మహిళలకు అన్ని రంగాల్లోనూ గౌరవం దక్కాలి. మన రాజ్యాంగం.. మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలిచింది. దేశం అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. ఈ దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలి. ప్రజల మధ్య ఐకమత్యం.. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. భిన్నత్వంలో ఏకత్వం మనదేశ గొప్ప విధానం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత స్వార్థపరుల వల్ల అనేక కష్టాలు పడ్డాం. బానిస మనస్తత్వంతో ఉన్నవాళ్లు దేశాభివృద్ధికి ఆటంకం కలిగించారు. దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు విషబీజాలు నాటారు'' అని మోదీ అన్నారు. ఉపాధిని వెతుక్కుంటూ



పేదలు పలు ప్రాంతాలకు వెళ్తారని, పేదలకు ఇబ్బంది లేకుండా వన్ నేషన్.. వన్ రేషన్ కార్డ్ విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ''పేదలు ఎక్కడున్నా రేషన్ సులువుగా తీసుకోవాలి. ఆయుష్మాన్ కార్డు ద్వారా ఉచితంగా వైద్య చికిత్స అందిస్తున్నాం. డిజిటల్ ఇండియా దిశగా దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. మన రాజ్యాంగం.. అన్ని భాషలను గౌరవించింది. రాష్ట్రాల మాతృభాషల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టాం. మాతృభాషలో చదివిన పిల్లల్లో సమగ్ర వికాసం సాధ్యపడుతుంది'' అని తెలిపారు.

**కాంగ్రెస్ చేసిన నష్టం అంతా ఇంతా కాదు**

మన రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు, రాజ్యాంగ నిర్మాతల కృషిని మట్టిపాలు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది. భిన్నత్వంలో ఏకత్వ భావనను ఆ పార్టీ అర్థం చేసుకోలేదు. రాజ్యాంగ శక్తి, ప్రజల ఆశీర్వాదం మాకున్నాయి. మా పరిపాలన చూసి ప్రజలు మూడు సార్లు మాకు అధికారం ఇచ్చారు. ఎన్ని కష్టాలు వచ్చినా రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలు అండగా నిలిచారు. ఈ దేశాన్ని ఒకే కుటుంబం 55 ఏళ్లపాటు పాలించింది. ఆ కుటుంబం ఈ దేశానికి అనేక విధాలుగా నష్టం కలిగించింది. 1947 నుంచి 1952 వరకు ఎన్నికైన ప్రభుత్వం మనకు లేదు. ఆ సమయంలో ఆ కుటుంబం ఈ దేశానికి చేసిన నష్టం అంతా ఇంతా కాదు. రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు అనేక విధాలుగా ప్రయత్నించారు. రాజ్యాంగ మార్పుపై రాష్ట్రాల సీఎంలకు నెహ్రూ లేఖలు రాశారు. ఆయన తప్పు చేస్తున్నారని బాబూ రాజేంద్ర ప్రసాద్ కూడా చెప్పారు. ఎంతోమంది పెద్దలు సలహాలు ఇచ్చినా నెహ్రూ వినలేదు. రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు అనేకసార్లు ప్రయత్నించారు.

**ప్రజల హక్కులు హరించారు**

ఆనాటి కాంగ్రెస్ నేతలు రాజ్యాంగానికి 75 సార్లు సవరణలు చేశారు. ఎమర్జెన్సీ విధించి ప్రజల హక్కులు హరించారు. వేలాది మందిని జైళ్లకు తరలించారు. కోర్టుల నోరు, పత్రికల గొంతు నొక్కేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదోన్నతిని కూడా అడ్డుకున్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అనేక కుట్రలు పన్నారు. నెహ్రూ, ఇందిర, రాజీవ్ ముగ్గురూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీశారు. కీలక నిర్ణయాలు తీసుకునేది పార్టీ అధ్యక్షురాలు అని మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అన్నారు. ఇదే కాంగ్రెస్ పాలన తీరుకు నిదర్శనం'' అని మోదీ విమర్శలు గుప్పించారు.

# ప్రజల కోసమే పుట్టిన అరుణోదయం



‘సాహిత్యానికి, కళలకూ అవసరమైన ముడి పదార్థాల గని ప్రజల జీవితమే’ అన్న చైనా విప్లవ కవి లూసన్ సూక్తి తెలుగు నేలమీద ప్రతిధ్వనిస్తోంది. అందుకే 50 వసంతాలుగా ప్రజల మధ్య జీవిస్తూ, శ్రామికుల జీవితాలతో, వారి పోరాటాలతో పెనవేసుకున్న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య (ఏసీఎఫ్) 2024 డిసెంబర్ 14,15 తేదీలలో హైదరాబాద్‌లో అరుణోదయ 50 వసంతాల మహాసభలు జరుపుకుంటున్నది.‘మాకొద్దీ తెల్ల దొరతనమన్న’ గరిమెళ్ల, కత్తీ కలం పట్టిన సుబ్బారావు పాణిగ్రాహి, ‘దొర ఎవడురా’ అంటూ నల్ల దొర తనాన్ని ప్రశ్నించిన గూడ అంజన్నలతో పాటూ ‘ఇదేనోయ్ నవ యుగం విప్లవ యుద్ధాల యుగం’ అంటూ పాడుతూ... 1974లోఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలోని ఒక తరగతి గది గదిలో అరుణోదయ ఆవిర్భావించింది. ఏభై ఏళ్లు అంటే ఆషామాషీ కాదు, అది ఒక మైలురాయి. సంస్థని ప్రారంభించినవారు, ఆ సంస్థని నడిపినవారు, నేటిదాకా దానికొక ఆలంబనగా నిలిచిన వ్యక్తులు, శక్తులు ఎవరైనా వారికి అభినందనలు తెలపవలసిందే. ఇదొక విలువైన సందర్భం. సమాజానికి అవసరమైన వేడుక. 50 ఏళ్ళ పండగ - గతాన్ని మననం చేసుకుంటూ, భవిష్యత్తును తీర్చిదిద్దే ఆవశ్యకత. ప్రజా జీవితంలో, సాంస్కృతిక, రాజకీయ, సామాజిక రంగంలో అది ఒక కొండగుర్తు. కొన్ని విజయాలు, మరికొన్ని ప్రయత్నాలు ఏవైనా గాని వాటిని పాఠాలుగా ఆత్మ విమర్శతో ముందడుగు వేయడానికి ఉపయోగపడే ఇంధనం వంటిది ఏభైయవ వసంతం.అనేక ప్రజా సమూహాలు కలగలిసిన సంస్థ గురించి ఆలోచించినప్పుడు ఏభై ఏళ్ళ కాలం పెద్దదే. దీనిని చాలా మంది గుర్తిస్తారు. ఒక మహోత్సవంగా జరపాలని ఆశిస్తారు. ఏభై ఏళ్ళ సందర్భాన్ని ‘స్వర్ణోత్సవాలు’ అంటారు. ఆ పదాన్ని ఇష్టపడనివారు ‘సింపుల్’గా 50 ఏళ్ళు అంటారు. పండగ అనో, వేడుక అనో అంటారు. అరుణోదయ మాత్రం ‘50 వసంతాల సభలు’ అంటున్నది. ప్రజలకు సంబంధించిన ఏ సంస్థ అయినా 50 ఏళ్ళు పూర్తి చేసుకోవడం పండగే. ముఖ్యంగా ఇప్పుడున్న పరిస్థితులలో.. ప్రజల కోసమే పుట్టిన సంస్థ ప్రజల చైతన్యంలో భాగమై ప్రజా జీవితాల కోసం కంకణబద్ధమైన ఆలోచనలను వెదజల్లుతూ నిలబడడం ప్రజావిజయంగా భావించాలి.







1974 ఏప్రిల్ 14న జార్జిరెడ్డి వర్ధంతి సభలో అమరులు నీలం రామచంద్రయ్య, పీడీఎస్‌యూ నిర్మాత జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ చొరవతో ప్రారంభమైన అరుణోదయ... చలపతిరావు నేతృత్వంలో పురుడు పోసుకుంది. 1974 ఏప్రిల్ 14న పలు సంప్రదింపులతో జంపాల చంద్రశేఖర ప్రసాద్ చొరవతో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో మే 12, 1974న లాంఛనంగా ఏర్పడింది. విప్లవ విద్యార్థి నాయకత్వం చొరవ, శ్రమ, కృషితో పట్టణ మధ్యతరగతి- యువకులతో ప్రారంభమై గ్రామాలను, జానపదాలను వెతు క్కుంటూ పయనం సాగించింది. దేశంలో అత్యవసర పరిస్థితి ప్రక టించిన రోజున జరిగిన సామర్లకోట సభా కార్యక్రమం నాటికే అరుణోదయ సెంట్రల్ ట్రూపు వందల ప్రదర్శనలిచ్చింది. విశ్వ విద్యాలయాల నుండి బస్తీలకు, గ్రామాలకు సాగిన ఈ ప్రయాణంపై రాజ్యం ఉక్కుపాదం మోపడంతో ఎమర్జెన్సీలో అరుణో దయ బాధ్యులు చలపతిరావు, ప్రజా వాగ్గేయకారుడు గూడ అంజన్న, అరుణోదయకు బ్యానరు గీతం అందించిన కాశీపతి తదితరులు జైలుపాలయ్యారు. ప్రజా సాంస్కృతికోద్యమానికి ప్రాణం పోసిన నీలం రామచంద్రయ్య, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్‌లు బూటకపు ఎన్‌కౌంటర్‌లో అమరులయ్యారు.

ఈ ఇద్దరు అమరులకు జోహార్ల గీతాలాపనతోనే నా ప్రజా సాంస్కృతికోద్యమ యాత్ర ప్రారంభమైంది. చలపతి, కానూరి వారి తదనంతరం గొప్ప కవిగాయక సుప్రసిద్ధుల నిర్వాహణతో దూసుకుపోయింది. ఎన్ని అవాంఛనీయ పరిస్థితులు ఎదురైనా కదం తొక్కుతూ, పదం పాడుతూ పోదాం ముందుకే... అంటూ తన ప్రయాణం సాగించింది. ఈ ప్రస్థానంలో ఎంతో మంది కవిగాయకులు, కళాకారులు ఎన్నో ఆంక్షలు ఎదుర్కొన్నారు, జైళ్ళకు వెళ్ళారు. ప్రజా కళారంగాన్ని ఉవ్వెత్తున ఉద్యమంగా, ఉద్యమాలకు బాసటగా నిలిపారు. వామపక్ష భావాలతో భూమి, భుక్తి, గూడు కోసం వర్గపోరాటాలను రాశిలోనూ, వాసిలోనూ తీర్చిదిద్దారు. ఈ క్రమంలో ఎందరో అమరులయ్యారు. గత ప్రభుత్వం హయాంలో కూడా అరుణోదయ కళాకారులను వేధింపులకు గురి చేశారు. సాంస్కృతిక సంస్థ కార్యాలయానికి తాళాలు వేశారు. కళాకారుల మీద కేసులు పెట్టారు. అయినా ప్రజల కోసం ప్రజాబాణీలను, ప్రజా సంగీతాన్ని ఆసరా చేసుకొని ప్రజల మధ్య రాగాలై, బాణీలై, గానాలై కళారూపాలై తమవంతు పాత్ర పోషించారు.

ప్రజలకు దూరమైన భావాలూ, జీవితాలూ, రాజకీయాలూ కాకుండా వారిని కేంద్రంగా చేసుకుని వారి సమస్యల కోసం వారు నిలిచిన నేలలోంచి నిలబడి కళారూపాలను సృష్టించడంలో అరుణోదయ తనదైన ముద్ర వేసింది. ముఖ్యంగా కుల, వర్గ పోరాటాలను ఎజెండాపైకి తేవడంలోనూ, ఆ అంశాలను సాహిత్యంలో, కళల్లో, కళారూపాలలో ప్రదర్శించిన అరుణోదయ ముందు నిలిచింది.

నిజానికి విద్యార్థి సంఘాలు, అరుణోదయ సంస్థలు ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉంది. ఐక్య సాంస్కృతిక కార్యాచరణ అవసరం ప్రజలు గుర్తించారు. కానీ ఎలాంటి రాజకీయ, నిర్మాణ సమస్యల వల్ల ఐక్యం కాలేకపోయాయో తెలియదు. కానీ, సాంస్కృతిక పోరాటం మాత్రం తీవ్రంగా చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. నిజానికి దేశీయ ప్రజాస్వామ్యం అభివృద్ధి చెంది, ఆయా ప్రజలలో ఐక్యత తీసుకురావాల్సి వుండగా గ్రూపులు, పార్టీలు విడనాడి ప్రజలను విడదీయడం జరుగుతుంది. కులాన్ని గుర్తించని ప్రగతిశీల రాజకీయవాదం ఎంత గొప్పదైనా ప్రజలను కలిపే ప్రయత్నాలలో, ఆలోచనలలో వెనుకబడిపోయారు. వివిధ వర్గాల, కులాల, ఉపకులాల మధ్య గల చిన్న చిన్న వైరుధ్యాలను రూపుమాపలేని విధంగా ప్రణాళికలను తయారు చేసుకున్నారు. ఒకవైపు కుల, మత భావన, ఆధిపత్యం సజావుగా కొనసాగుతుంటే ప్రజలను ఒక్కతాటిపైకి తెచ్చేదెవరు?

ప్రజల సాంస్కృతిక రూపాలు, కళారంగాన్ని, శ్రమ సాంస్కృతిక రంగాన్ని పట్టించుకోకపోవడం ఎందువల్ల జరుగుతోంది? ఇలాంటి చాలా ప్రశ్నలకు ప్రజలకు జవాబు లభించడం లేదు. అందుకే ఈ సంక్లిష్ట సమయంలో సాంస్కృతిక రంగంపై పెనుభారం పడింది. ఈ పరిస్థితులను అర్థం చేసుకుంటూ ఒక్కో సమస్యను ప్రజలకు విడమరుస్తూ అనేక వేదికల మీద వాటిని ప్రచారం చేస్తున్న అరుణోదయ కళాకారులను అభినందించవలసిందే. ఈ సంస్థను విమలక్క తన భుజస్కంధాలపై మోస్తూ భారమైనప్పటికీ ఆగకుండా సాగుతున్నందుకు అభినందించాలి. అరుణోదయ తమ కళాకారులను, కార్యకర్తలను తామే కష్టపడి తయారు చేసుకోవడం గమనార్హం. గాలికి వచ్చేవాళ్లు... అలా వచ్చి ఇలా వెళతారు. కానీ, అరుణోదయ స్థిరంగా కార్యకలాపాలను కొనసాగిస్తున్నదంటే కళాకారులను ప్రజలలోంచి వెతికి తమలో భాగం చేయడమే. ప్రజా రాశుల



నుండి చేరవలసిన వాళ్ళను వెతుక్కోలేనితనం ఓటమికి దారితీస్తుంది. ప్రజాతంత్ర జనస్వామ్యం గుర్తించని సంస్థలు డీలా పడిపోతాయి. ప్రజలలో పనిచేయని రచయిత, మేధావి కృత్రిమ భావాలకు కాల్పనిక ఆలోచనలకు దగ్గరవుతారు. నాణ్యమైన ఫలితాలను సాధించలేని వ్యక్తుల వల్ల చిన్న ఉద్యమాలు కూడా విజయవంతం కావు. అవును, ఇప్పుడు బహిరంగంగా ప్రజోద్యమాలు అవసరం. వాటి రూపకల్పన, వాటి పని విధానం ప్రజల మధ్య, విశాలాకాశం కింద పురుడు పోసుకోవాలి. కొత్త కొత్తగా ఏర్పడిన సమస్యలు మారుతున్న సాంకేతిక అభివృద్ధి, సామాజిక చలనాలు, ప్రజా ఆకాంక్షలను అధ్యయనం చేసి, మార్కెట్‌ను, మతాన్ని, కొత్త దోపిడీ రూపాలను మనం అర్థం చేసుకోవాలి.విశాల హృదయంతో ప్రజా సమూహాలను వారి సమస్యల పరిష్కారానికి వారినే సిద్ధం చేయాలి. అలాంటి కృషిని అరుణోదయ కొంత చేయగలుగుతున్నందుకు సంతోషించాలి. సాంస్కృతిక కళారంగం తల్లిలా ప్రజలను చేరదీయాలి. రాజకీయ రంగం చేసే పనికన్నా ఎక్కువ శ్రమపడాలి. రాజకీయ పదజాలం ఎక్కువగా ఉపయోగించడం పాత పద్ధతి. కవిత్వం, గానం, గీతం వంటి వాటిని జీవితాల్లోంచి వెలికి తీసి ప్రజల భాషలో వినిపించాలి. ఏ నిర్మాణానికి అయినా ఒక లక్ష్యం వుంటుంది. దాని లక్ష్యాల కోసం అది పనిచేస్తుంది. ఆ స్వేచ్ఛను ఇతర వేదికలవారు హరించకూడదు. తాము చేయవలసిన పనిని ఇతరులు చేయాలని చెప్పడం సరైనది కాదు. నక్సల్బరీ వసంత మేఘ గర్జనలు విప్లవ ప్రత్యామ్నాయంగా రంగం మీదికి వచ్చి దేశ ప్రజలకు ఒక కొత్త దారిని ఆవిష్కరించిన అర్ధ శతాబ్దిలో తెలుగునేల సృష్టించిన సాహిత్యానికి, విప్లవ కళా రూపాలకు అంతు లేదనే చెప్పవచ్చును. దాదాపు వందకుపైగా దృశ్య, శ్రవణ సీడీలతో, వేల పాటలతో, వేలాది కళా ప్రదర్శనలతో వందలాది కళాకారులతో అరుణోదయ లక్షలాది ప్రజల గుండెలు తట్టింది. కోట్లాది ప్రజలపై ప్రభావం పడవేసింది. ఈ కాలంలో మూడు తరాలకు వారధిగా కానూరి వెంకటేశ్వరరావు, బుర్ర కథ కుల్లో నాజర్ వారసత్వంగా రామారావు, సీనియర్ కళాకారుడుగా సుంకులన్నను ఉద్యమం సృష్టించుకుంది. నాలాంటి ఎంతో మంది మహిళా కళాకారులను ప్రజలమధ్య సజీవంగా నిల బెట్టుకుంది. ఇదంతా విప్లవ ప్రజా ఉద్యమాల ఘనతతోపాటు అరుణోదయ కమిట్‌మెంట్, వందలాది జ్ఞాత-అజ్ఞాత కళాకారుల సమష్టి కృషి అన్నది మరువలేనిది.

అయితే దేశంలో సాంస్కృతిక సామ్రాజ్యవాదం, బ్రాహ్మ ణీయ కులోన్మాదం విశృంఖలంగా విస్తరిస్తున్నాయి. దేశవాళీ బహుళత్వాన్ని, ఆహార వైవిధ్యాన్ని, సామాజిక న్యాయాన్ని అణచి వేస్తూ క్రూరంగా సవాలు చేస్తున్నాయి. మానవీయ సంబంధాల్ని, మనిషికి-మనిషికి ఉన్న ప్రజాస్వామ్య సంబంధ బాంధవ్యాల్ని వ్యాపార వినిమయ సంస్కృతితో పరిహాసం చేస్తున్నాయి. దేశ భక్తిని సరిహద్దుల్లో, అభివృద్ధిని ఆకాశహర్మ్యాల్లో చూపిస్తూ మాన వాభివృద్ధిని తొక్కి పెడుతున్నాయి. అందుకే విదేశీ సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా, దేశభక్తిని, ఫ్యూడల్ సంప్రదాయక వాదాల్ని ఓడించే ప్రజాస్వామ్యాన్ని, పితృస్వామ్యాన్ని అంతంజేసే స్త్రీ విము క్తిని కోరుతూ, కుల నిర్మూలన వాదాన్ని, ప్రాంతీయ ప్రజాస్వా మ్యాన్ని ఎండగడుతూ అరుణోదయ గళమెత్తి పాడుతుంది.

అరుణోదయ తన పాత ప్రణాళికను మరింతలో చూపుతో ఇతర ప్రగతిశీల సంస్థల కన్నా గుణాత్మకంగా కొత్త చూపుతో తీసుకురావాలని ఆశ. కుల సమస్యను గుర్తించ నిరాకరించిన సంస్థలు కుల సమస్యను రూపుమాపలేవు. అందుకే అరుణోదయ మీద ఆ భారం వుంది. దానిని తమ సుదీర్ఘ కాలపు అనుభవం, ప్రత్యక్ష పరిశీలన, అన్ని కులాల కళాకారులతో కలిసిపోయి ఐక్యంగా పనిచేసే తీరు భవిష్యత్తులో మార్గదర్శి కావాలి. మన దేశంలోని కుల సమస్య, దోపిడీ, ప్రజాస్వామ్య భావాలను క్రమ విధానంలో పెంచి పోషించే ఆలోచనల దిశగా ప్రయాణించాలి. బతుకమ్మ పేరుతో మహిళల సమస్యలను పర్యావరణాన్ని కాపాడుకోవాలనే పిలుపు ఇచ్చి, ఊరూరా తిరిగి పాటలు పాడి, ఆటలు ఆడటం సరికొత్త విధానం. ఇక్కడ బతుకమ్మని కాపాడుకోవడానికి పర్యావరణ ఉద్యమాలు అవసరం. మహిళలపై జరిగే లైంగిక దోపిడీని, కార్పొరేట్లకోసం అడవిని, ఆదివాసీలను తరలించే ఆలోచనలకు అడ్డుకట్ట వేసే అడ్డుకునే ప్రచారం చేయడం జరుగుతోంది. పాత సమస్యలను కొత్త ఆలోచనలతో కొత్త ఎత్తుగడలతో ఎదుర్కోవడం అవసరం. అరుణోదయ ఈ విషయంలో ఆగకుండా తన ప్రయాణం కొనసాగిస్తోంది. అందుకు 50 ఏళ్ళ సభలు జరుపుకుంటున్న సందర్భంలో అరుణోదయంకు అభినందనలు.



















# సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటించే సాంస్కృతిక రూపమే ప్రజా సంస్కృతి

**భారతదేశ చరిత్రను నిశితంగా పరిశీలిస్తే ఆధిపత్య వర్గాల సంస్కృతి నిజమైన సంస్కృతిగా చిత్రీకరించే ప్రయత్నాలు మెండుగానే జరిగాయి. ఆధ్యాత్మికత ఆచార వ్యవహారాల ప్రామాణికమైన, జీవన విధానం పేరిట సనాతన ధర్మ గ్రంథాలు, సాహిత్య అధ్యయనాన్ని సాహిత్య వికాసాన్ని అడ్డుకున్నారు. క్రీస్తుపూర్వం 6వ శతాబ్దంలోనే బౌద్ధ జైన మతాలు సామాజిక రుగ్మతలను, నిచ్చెన మెట్ల సామాజిక వ్యవస్థ క్రమానుగత రూపాన్ని ప్రశ్నించాయి. ఈ ప్రశ్నలు ఆయా కాలాలలో సంస్కరణ ఉద్యమాలుగా భక్తి ఉద్యమాలుగా సృజనాత్మక ఉ ద్యమాలుగా ఎదిగాయి. ఇది చరిత్ర చెబుతున్న సత్యం. వీటన్నింటిని మరుగున పెట్టి ఏక సంస్కృతి రూపంలో మత చాందసవాద శక్తులు సాగిస్తున్న ప్రచారం అత్యంత ప్రమాదకరం.ఈ నేపథ్యంలో ప్రజా సంస్కృతిక రూపాలు సాహిత్య రూపాలను వేదికలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నది. మార్క్స్ చెప్పినట్లు వర్గ సమాజంలో కళలకు సాహిత్యానికి ప్రయోజనం ఉంటుంది. అది ఏ వర్గం చేతిలో ఉంటే ఆ వర్గ ప్రయోజనాలను నెరవేరుస్తుంది ప్రజల యొక్క ఆలోచనల అలజడిని అదిమిపెట్టేందుకు శాస్త్రీయ భావాలను నిరోధించేందుకు సమాజ వికాసానికి దోహదపడే పురాగామి శక్తుల చేతులకు సంఖ్యలు వేయడానికి పాలకవర్గం నిరంతరం ప్రయత్నం చేస్తుంది. ఈ క్రమంలో ప్రజల ఆలోచనలకు అభ్యుదయ శక్తుల వైపు మరలకుండా కాలయాపన చేసే వినిమయ సంస్కృతిని ప్రజల బుర్రలలో నాటేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తుంది ఇలాంటి పాలకవర్గాల నిజస్వరూపాన్ని ప్రజలకు చేరవేయడానికి ప్రజా కళలు సాహిత్యం వివిధ రూపాలలో ముందుకు రావాలి. రాజకీయ లక్ష్యసాధనకు సాంస్కృతిక రంగ నిర్మాణం బలంగా జరగాల్సిన అవసరం నేడు ఉన్నది.**



మానవ జీవన గమనాన్ని అర్థం చేసుకునే క్రమంలో సంస్కృతి ఒక ముఖ్యమైన అంశం. మానవ పరిణామ క్రమాన్ని పరిశీలించి, విశ్లేషించే క్రమంలో ఆయా కాలాలలో ఆయా నిర్దిష్ట సంఘటనలు విషయాలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రభావితం చేస్తాయనేది ఒక భౌతికపరమైన సత్యంగా గోచరిస్తుంది. అమీబా నుండి ఆదిమ మానవుడి వరకు జరిగిన నిత్య పరిణామాలు మానవ రూపాన్ని సుస్థిరం చేశాయి. ఆదిమ మానవ జీవన సంచారం నుండి అంతరిక్ష పరిశోధనల వరకు నిరంతరం సాగిన భౌతిక అభివృద్ధికర అంశాలతో పాటు సైద్ధాంతిక పరమైన ఆలోచనల సంఘర్షణల నుండి నూతన మానవుడిని ఆవిష్కరించే ప్రయత్నం ఒక ప్రయాణంగా సాగింది. ఈ క్రమంలోనే ఆచారపు వ్యవహారాలు, అలవాట్లు, జీవనశైలి మానవ సంబంధాలు, భావోద్వేగపు బంధనాలు, సాంస్కృతికపరమైన విలువలు నిరంతరం మానవ సంస్కృతిని నిర్దేశించుకోవడానికి నిర్వచించటానికి కారణాలుగాను, కారకాలుగాను ప్రభావితం చేశాయి అనేది నిర్వివాదాంశం. నేడు ప్రజాసాంస్కృతిక రంగంపై వేలాదిగా ప్రజాజీవనంలో అంతర్భాగంగా ఉన్న సంస్కృతిపై ముప్పేట సామ్రాజ్యవాద దాడి జరుగుతున్న వేళ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య మహాసభల సందర్భంగా మరొకసారి ప్రజా సంస్కృతిపై జరుగుతున్న దాడి, దాన్ని సమున్నతంగా నిలబెట్టాల్సిన చారిత్రక సందర్భంలో ప్రజా కళలు మానవ సంస్కృతిపై విహంగ వీక్షణం చేయాల్సిన ఒక అవసరం నేడు ఏర్పడింది. రాతియుగపు కాలం నుండి రాకెట్ కాలం వరకు మానవుడు తన మనగడం కోసం సాగించిన పోరాటం నుండి ప్రజా సాంస్కృతిక కళారూపాలు ఏర్పడ్డాయి. తనను తాను మెరుగుపరుచుకునే క్రమంలో మానవ నాగరికత ఒక కందన లాగా ప్రజా జీవనాన్ని నడిపింది. తన చెమట చుక్కలను మానవ ప్రగతికి ఇంధనంగా మార్చిన మానవుడు తన శ్రామిక జీవన సౌందర్య ప్రయాణంలో కళలు, చిత్రాలు, సాహిత్యం మానవ జీవన గమనాన్ని మరింత అర్థవంతంగా మార్చాయి. క్రీస్తుపూర్వం 25వేల కాలం నాడే మానవుడు నివసించిన గుహల తాలూకా చిత్రాలు ఇందుకు తార్మనాలుగా చెప్పవచ్చు. శ్రమించే క్రమంలో తను ఎదుర్కొన్న ప్రతి అంశాన్ని ఒక కళాత్మకంగా వ్యక్తీకరించటం మానవ ప్రయాణంలో వచ్చిన ఒక గుణాత్మక మార్పు, వేట కాలం నుండి ఆహార ఉత్పాదన వరకు సంచార జీవితం నుండి వ్యవసాయ దశ వరకు గుంపు జీవితం నుండి గణజీవితం వరకు మానవ జీవిత అనుభవాలు వివిధ రూపాలలో కళాత్మకంగా వ్యక్తీకరించబడ్డాయి. ప్రతి కళాత్మక రూపం కళలకు, ఒక సామాజిక ప్రయోజనం ఉన్నదని, అది ఒక నిరంతర క్రియాశీలక దృగ్విషయంగా పరిగణించబడింది. అలా సహజంగా వ్యక్తీకరించబడ్డ ప్రజా కళలు సమిష్టి కృషి పూర్వకమైన ప్రయత్నాన్ని ముందుకు తీసుకుపోయాయి. సమిష్టి జీవనంలో తమ శ్రమకు ఆనందంగా వ్యక్తీకరించటం ద్వారా పని సంస్కృతిని మెరుగుపరచుకోవడానికి కళారూపాలు నిరంతరం మానవ పురోగతికి నిచ్చెనలుగా వ్యవహరించాయి. రాను రాను ఉత్పత్తి సాధనాలు ఉత్పత్తి శక్తుల నుండి పెట్టుబడిదారి చేతులకు చేరటంతో వర్గ విభజన జరగటం, తద్వారా ప్రజా సంస్కృతి వివిధ దశలలో బలహీనంగా మారటం చరిత్ర నేర్పిన సత్యం. పెట్టుబడిదారి వ్యవస్థ తన వర్గ అవసరాలకు అనుగుణంగా కళలను, సాహిత్యాన్ని, కవులను గాయకులను పండితులను ఆదరించింది. తమది కానీ సంస్కృతికి తమ సంస్కృతిగా భ్రమింప చేయటానికి తన కనుసన్నులలో ఉన్న మీడియా ద్వారా ప్రజలపై రుద్దింది. 21వ దశాబ్దపు ప్రపంచీకరణ విలువ ప్రపంచవ్యాప్తంగా మీడియా సంస్థలను బలమైన సాంస్కృతిక కేంద్రాలుగా రూపుదిద్దింది. శ్రమ నుండి కలలను వేరుచేసి పెట్టుబడిదారి వర్గపు అనుకూల భావజాలాన్ని అసలైన సంస్కృతిగా నిరంతరం ప్రచారం చేస్తూ ప్రజాజీవనంలో గందరగోళానికి దారితీసింది ఈ క్లిష్టమైన అమూర్తంగా ప్రవేశిస్తున్న సామ్రాజ్యవాద విష సంస్కృతి నుండి, ప్రజలను బయటకు తీసుకు రావలసిన ఆవశ్యకత ప్రజా సాంస్కృతిక సంస్థలపై వాటిని నడిపిస్తున్న రాజకీయ నిర్మాణలపై ఉన్నది. మధ్యయుగాలలో 14వ శతాబ్దంలో ఐరోపాలో బయలుదేరిన సాంస్కృతిక పునర్జీవన ఉద్యమం ఇటలీ కేంద్రంగా అన్ని ప్రాశ్చాత్య దేశాలకు పాకింది. అప్పటికి అల్లుకొని పోయిన మత చాందసవాదం నుండి మానవీయత వైపు సాగాలని ప్రవచించిన సాంస్కృతిక పునర్జీవన ఉద్యమం సాహిత్యాన్ని కొంత మేరకు ప్రభావితం చేసినప్పటికీ ప్రజా సంస్కృతిని ఎత్తిపట్టకపోగా బూర్జువా ప్రజాస్వామ్యం భావనలకే ప్రజా చైతన్యాన్ని పరిమితం చేసింది. 90వ దశకంలో సోవియట్ యూనియన్ క్షీణించే దశకు చేరిన తర్వాత ప్రపంచ రాజకీయ వ్యవస్థ ఒక్కసారిగా ఏక ధ్రువ ప్రపంచంగా అమెరికా గుత్తాధిపత్య కేంద్రంగా మారింది. ఈ పరిణామాలు అమెరికాను పెట్టుబడిదారీ దేశం నుండి గుత్త సామ్రాజ్యవాదంగా చేశాయి. లెనిన్ చెప్పినట్లు పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క అత్యున్నత రూపమే సామ్రాజ్యవాదం. వస్తు సంస్కృతి వినిమయ సంస్కృతి కవలలుగా ముందుకు సాగాయి. ప్రపంచీకరణ నినాదపు వెలుగులో సామ్రాజ్యవాద విష సంస్కృతి వ్యాప్తికి అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం ఒక రక్షణ కవచంగా నిలిచింది. వేగవంతం చేసింది. సామ్రాజ్యవాద సంస్కృతిని ప్రచారం చేసే అత్యంత ఆధునిక రూపాలు బహుళజాతి సంస్థలు ప్రపంచ బ్యాంకు మీడియా సంస్థలు మూడో ప్రపంచ దేశాల సాంస్కృతిక రంగాన్ని తమ కనుసన్నలలో బంధించాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో బలపడ్డ భారతీయ పెట్టుబడిదారి వర్గం అమెరికా సామ్రాజ్యవాదాన్ని బాహాటంగానే భుజానికి ఎత్తుకుంది. జేమ్స్ పెట్రాస్ చెప్పినట్లు అమెరికా సాంస్కృతిక సామ్రాజ్యవాదానికి రెండు ప్రధాన లక్ష్యాలు ఉన్నాయి. ఒకటి ఆర్థికపరమైనది. రెండవది రాజకీయపరమైనది. కనుక నేడు అమెరికా రాజకీయంగా ప్రపంచ పోలీసుగా చలామణి అవుతూ ప్రపంచ రాజకీయాలను శాసిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా సోషలిస్టు శక్తుల విస్తరణను అడ్డుకోవడానికి తన ఆధిపత్య భావజాలాన్ని అంగీకరించే అన్ని దేశాలతో అవసరాల ప్రాతిపదికన సంబంధాలు కొనసాగిస్తుంది. మరొక ప్రక్క తన ఉత్పత్తుల అమ్మకానికి అనుకూలమైన సంస్కృతిని వ్యాపింప చేస్తూ ధనార్థన ధ్యేయంగా ప్రపంచ మార్కెట్ను శాసిస్తుంది. వర్తమాన దేశాలలో ప్రజల మెదళ్లను తనకు అనుకూలమైన భావజాలాన్ని నింపేందుకు ప్రింట్ ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా ఆన్లైన్ సంస్థల ద్వారా బహుళ రూపాల్లో పనిచేస్తుంది. సోషలిస్టు శక్తుల ఎదుగుదల సాంస్కృతిక రూపాలను నిశితంగా గమనిస్తూ, వాటిని అణచివేసేందుకు దేశీయంగా ఉన్న పెట్టుబడిదారీ వ్యవస్థలను సంస్థలను పెట్టుబడిదారి వర్గం బలోపేతం చేస్తుంది. ఈ మొత్తం పరిణామాలలో అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమంటే రాజకీయ లక్ష్యం యొక్క సాంస్కృతిక నిర్మాణాన్ని పెట్టుబడిదారి శక్తులు అర్థం చేసుకునేంతగా సామ్రాజ్య వాద వ్యతిరేక సంస్థలు అర్థం చేసుకోలేక పోవటమే కాక, మరింత ప్రామాణికతలేని అంశాల సాకుగా బలహీనతకు గురవుతున్నాయి. భారతదేశంలో పెను ప్రమాదంగా దూసుకు వస్తున్న హిందూ ఫాసిజాన్ని ఎదుర్కోవటానికి కార్యాచరణ కోసం ఆలోచన చేస్తున్నప్పటికీ ఆలోచన బలహీనంగా ఉన్నది. వేదికల మీద చేసే ప్రసంగాలు ఆచరణలో పరిపక్వతను చూపలేకపోతున్నాయి.

మార్క్స్ చెప్పినట్లు గుత్త పెట్టుబడి కేంద్రీకరణ ప్రపంచీకరణ గా అర్థం చేసుకున్నట్లయితే ప్రపంచీకరణ యొక్క సాంస్కృతిక ప్రతిబింబమే సామ్రాజ్యవాద విష సంస్కృతిగా అర్థం చేసుకోవచ్చు. భారతదేశంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం హిందూ ఫాసిజాన్ని మరింత వేగవంతం చేసింది. బహుళ సంస్కృతి లకు కేంద్రంగా ఉన్న భారత జీవనాన్ని భిన్నత్వ సంస్కృతి నుండి ఏకరూప సంస్కృతిగా భ్రమింపజేసేందుకు ఒకే దేశం ఒకే ప్రజలు ఒకే సంస్కృతి నినాదాన్ని ఎత్తుకుంది అంతర్జాతీయంగా అమెరికన్ సామ్రాజ్యవాద కాంక్ష దేశీయగా కార్పొరేట్ కాషాయీకరణలు భారతీయ జీవన మూలాలపై ముప్పేట దాడికి కొనసాగిస్తున్నాయి. దేశంలోని పాలకవర్గాల చేత ప్రోత్సహించబడుతున్న మీడియా సంస్థలు సాంస్కృతిక రూపాలు సామాజిక అభివృద్ధిని కాంక్షించకపోగా తిరోగమన భావజాలాన్ని ప్రజల మెదలపై రుద్దుతున్నాయి. సామ్రాజ్యవాద సంస్కృతి ప్రజలను వారి వారి నిత్య జీవితాల్లోకి వాస్తవాలను కాకుండా పెట్టుబడి దారి వినిమయ సంస్కృతి సృష్టించిన ఆలోచనల అగాధంలోకి నెట్టి వేస్తున్నాయి. తద్వారా పాలకవర్గాలు ప్రజల మెదళ్లను తక్షణ సమస్యలపై కాకుండా ఎందుకు అక్కరకురాని వినోద కాలక్షేప సంస్కృతి వైపు మరల్చటంలో విజయాలు సాధిస్తున్నాయి. మరొకవైపు డబ్బు అధికారం హోదా విచ్చలవిడి శృంగారం, భోగ విలాసాలు, జాతి అహంకారం స్టేటస్ గా జీవించడం లాంటి. అంశాలను జీవితపు పరమార్థంగా ప్రచారం చేస్తున్నాయి. సమాజపు పురోగతికి నూతన ఆలోచనలకు వేదికగా శాస్త్రీయపరమైన సంఘర్షణలకు వేదికలుగా ఉండాల్సిన మానవ మెదళ్లను అద్భుత కల్పనలకు పుక్కిటి పురాణాలకు, సాధ్యం కానీ రంగుల కలల ప్రపంచంగా భ్రమింప చేస్తున్నాయి. పాలకవర్గాలు ప్రజల భావాలను ఎలా ప్రభావితం చేస్తాయో అర్థం చేసుకోవడం అవసరం. ఈ సందర్భం కామ్రేడ్ మార్క్స్, ఎంగెల్స్ మాటల్లో చెప్పాలంటే ప్రతి యుగంలోనూ పాలకవర్గ భావాలే పాలక భావాలుగా ఉంటాయి. భౌతిక ఉత్పత్తి సాధనాలను తన స్వాధీనంలో ఉంచుకున్న వర్గమే మేధో ఉత్పత్తి సాధనాలపై కూడా తన అదుపును కలిగి ఉంటుంది. ఈ సందర్భంగా సంస్కృతిని ముఖ్యంగా ప్రజా సంస్కృతిని నిర్వచించి అమలు చేయాల్సిన ఉన్నది. సూక్ష్మంగా చెప్పాలంటే సువిశాలమైన మానవ సమాజ ప్రయాణంలో ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమించిన విలువల ప్రాతిపదికగా పరిణామం చెందిన సమిష్టి జీవన విధానమే సంస్కృతిగా అర్థం చేసుకోవచ్చు. సమాజ అభివృద్ధికి మానవుడే కొనసాగించే శాస్త్రీయమైన అవగాహననే సంస్కృతి యొక్క లక్ష్యంగా చూసినప్పుడు ఈ దేశంలో ప్రజాస్వామిక విప్లవ శక్తుల బాధ్యత మరింతగా పెరుగుతుంది.

అమెరికా సామ్రాజ్యవాదం కనుసన్నలలో భారతదేశ పాలకవర్గం దేశ ప్రజలపై కొనసాగిస్తున్న ఫాసిస్టు దాడికి వ్యతిరేకంగా సాంస్కృతిక పోరాటం కొనసాగించాల్సిన చారిత్రక సందర్భం లో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నిర్వహిస్తున్న 50 వసంతాల సభ విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా ఆశిస్తూ ఈ సభలలో ప్రజా కళలను– సాహిత్యాన్ని, ప్రజా సాంస్కృతిక పోరాటాలను ఆచరణాత్మక కార్యక్రమం ద్వారా ముందుకు వస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఉజ్వలమైన 50 వసంతాలు పూర్తిచేసుకున్న అరుణోదయకు విప్లవ జేజేలు.



- ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్
ఉస్మానియా యూనివర్సిటీ

# రేపే లోక్‌సభ ముందుకు వన్ నేషన్-వన్ ఎలక్షన్ బిల్లు

**దేశంలో జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులకు గత గురువారం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. కాగా ఈనెల 16న లోక్‌సభ ముందుకు వన్ నేషన్-వన్ ఎలక్షన్ బిల్లు రానున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి ఎన్నికల బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేలా రాజ్యాంగ సవరణ బిల్లుకు ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడంతో అధికార భాజపా 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' అనే కీలక ప్రణాళిక అమలుదిశగా ముందడుగు వేసింది.**



మూడు కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన చట్టాలను రాజ్యాంగ సవరణ బిల్లుతో అనుసంధానించేందుకు, చట్టాలను సవరించడానికి ఒక సాధారణ బిల్లుతో సహా రెండు ముసాయిదా చట్టాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన ఇటీవల సమావేశమైన కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన రెండు బిల్లుల్లో ఒకటి రాజ్యాంగ సవరణ బిల్లు కాగా.. మరొకటి సాధారణ బిల్లు. మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లోని (పుదుచ్చేరి, ఢిల్లీ, జమ్మూకశ్మీర్) అసెంబ్లీలకు సంబంధించిన చట్టాలను సవరించేందుకు సాధారణ బిల్లును తీసుకొస్తున్నారు. క్యాబినెట్ ఎజెండాలో ఈ బిల్లులు లేకపోయినా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాల పట్టుపట్టడంతో ఇవి ఆమోదం పొందాయని అధికారిక వర్గాలు వెల్లడించాయి.

లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతోపాటే స్థానిక ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలోని కమిటీ సిఫార్సు చేసింది. ఇందుకోసం రెండు రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టాలని సూచించింది. అయితే స్థానిక ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టిన కేంద్రం.. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలపై తీసుకొచ్చిన బిల్లులకు ఆమోదం తెలిపింది. దీనికి 50శాతం రాష్ట్రాలు ఆమోదం తెలపాల్సిన అవసరం లేదని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. స్థానిక ఎన్నికలనూ వాటితో కలిపి నిర్వహించాలంటే రాజ్యాంగ సవరణతోపాటు 50శాతం రాష్ట్రాలు ఆమోదం తెలపాల్సి ఉంటుంది.అయితే రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల మద్దతు అవసరం. ఎన్డీయేకు అంత బలం లేదు. దీంతో ఇండియా కూటమిలోని కొన్ని పార్టీల మద్దతు తీసుకోవాల్సి ఉంటుంది. ఇది ఎలా సాధ్యమనేది బిల్లు ప్రవేశపెట్టినప్పుడు తేలుతుంది. 542 మంది సభ్యులు ఉన్న లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది మద్దతుంది. ఇండియా కూటమికి 235 మంది సభ్యులున్నారు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే 361 మంది సభ్యుల మద్దతు అవసరం. బిల్లులపై సమగ్ర చర్చ జరగాలని భావిస్తున్న కేంద్ర ప్రభుత్వం.. వాటిని పార్లమెంటులో ప్రవేశపెట్టాక పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపనున్నట్లు తెలుస్తోంది. ఈ కమిటీ ద్వారానే రాష్ట్రాల స్పీకర్లతో సంప్రదింపులు జరపాలని భావిస్తోంది.

అసలు జమిలి ఎన్నికలు సాధ్యమేనా? జమిలిని అమలు చేయాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం... 1952లో తొలి సాధారణ ఎన్నికల నుంచి 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే తర్వాతి కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం వంటి కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. జమిలి ఎన్నికలు జరగాలంటే దాదాపు 18 రాజ్యాంగ సవరణలు, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదని కోవింద్ కమిటీ చెప్పింది. ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 356, ఆర్టికల్ 324, ఆర్టికల్ 83(2), ఆర్టికల్ 172(1), ఆర్టికల్ 83కు సంబంధించి పలు సవరణలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

జమిలి ఎన్నికలకు సంబంధించి రాజ్యాంగ సవరణలతో కూడిన బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు కనీసం 67 శాతం సానుకూల ఓట్లతో ఆమోదించాల్సి ఉంటుంది. అంతేకాకుండా.. ఎన్నికల అంశం ఉమ్మడి జాబితాలో ఉన్న నేపథ్యంలో ఈ బిల్లుకు దేశంలోని కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోద ముద్రవేయాలి. అంటే 543 స్థానాలున్న లోక్‌సభలో కనీసం 67 శాతం అంటే.. 362 ఎంపీలు ఈ బిల్లుకు అనుకూలంగా ఓటువేయాలి. దీంతోపాటు రాజ్యసభలో 245 సీట్లలో 67 శాతం అంటే 164 మంది సభ్యులు ఈ బిల్లును సమర్థించాలి. దీనికి తోడు కనీసం 14 రాష్ట్రాల అసెంబ్లీలు బిల్లును ఆమోదించాల్సిన అవసరం ఉన్నది. జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే లాజిస్టిక్స్ సమస్య అడ్డంకిగా మారుతున్నట్టు విశ్లేషకులు చెబుతున్నారు. ఈవీఎం యంత్రాలతో పాటు వందశాతం వీవీప్యాట్స్ అందుబాటులో ఉంచడం అనేది పెద్ద సమస్యని అంటున్నారు. ఎన్నికల సామగ్రిని భద్రపరుచడానికి తగినన్ని గోడౌన్ల కూడా సమస్యగా మారింది. 15 ఏండ్లకోసారి ఈవీఎంలను మార్చాల్సి ఉంది. ఈవీఎంలలో 40% వరకు డెడ్‌లైన్ దాటినవేనని నిపుణులు చెబుతున్నారు. 2009 లోక్‌సభ ఎన్నికలకు వెయ్యి 115 కోట్లు, 2014లో 3వేల 870 కోట్లు ఖర్చు అయితే.. 2019లో ఈ ఖర్చు పది వేల కోట్ల రూపాయలకు పెరిగినట్లు అంచనా. ఇక శాసనసభ ఎన్నికల నిర్వహణను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఒక్కొక్క రాష్ట్రానికి రూ. 250 కోట్లు ఖర్చవుతుందనుకుంటే, మొత్తం 28 రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభ ఎన్నికలకు, స్థానిక సంస్థల ఎన్నికలకు కలిపి అయ్యే ఖర్చు పెద్దమొత్తంలో ఉండబోతోంది.జమిలి వల్ల లాభాలు చూస్తే.. తరచూ వచ్చే ఎన్నికల కోడ్ వంటి అడ్డంకులు తప్పడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వాలు దృష్టిసారించవచ్చు. ఎన్నికల వ్యయం, సిబ్బంది వినియోగం, నిర్వహణ భారం తగ్గుతుంది. ఓటింగ్ శాతం పెరుగుతుంది. ఒకేసారి ఎన్నికల నిర్వహణతో ఓటు వేయడానికి ప్రజలు తరుచూ వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఉత్పాదకత పెరుగుతుంది. నష్టాలు కూడా ఉన్నాయి. భారత్ వంటి అత్యధిక జనాభా కలిగిన దేశంలో ఒకేసారి ఎన్నికలు కష్టం. పారదర్శకతపై అనుమానాలు కలుగొచ్చు. జమిలిపై రాజ్యాంగంలో ప్రస్తావన లేదు కాబట్టి, ఇప్పటికైతే ఇది రాజ్యాంగ విరుద్ధం. గడువులోపే ప్రభుత్వాలు పడిపోతే జమిలి లక్ష్యమే దెబ్బతింటుంది. అవిశ్వాసం ఎదుర్కొనే ప్రభుత్వాల విషయంలోనూ ఇది జరుగొచ్చు. జమిలితో జాతీయ పార్టీలకు మేలు జరుగొచ్చు. జాతీయ అంశాల ఆధారంగా అసెంబ్లీకి కూడా ప్రజలు ఓటేస్తే, ప్రాంతీయ పార్టీలు ఎన్నికల్లో దెబ్బతినే ప్రమాదం ఉంది. జమిలి నిర్వహణకు భారీగా సిబ్బంది, ఈవీఎంలు, వీవీప్యాట్లు అవసరం.

## పర్యావరణ పరిరక్షణలో మేము సైతం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో అయ్యప్ప భక్తులు



**విశ్వంభర, కడ్తాల్:** గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు కడ్తాల్ పట్టణ అయ్యప్ప భక్తులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. మైసిగండి శివాలయం,రామాలయం దేవాలయ ఆవరణలో భీముడు గురుస్వామి, అయ్యప్ప భక్తులు, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా లక్ష్మీ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో అయ్యప్ప భక్తులు భాగస్వాములు అయినందుకు వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఇరుముడి,పడిపూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూనాద్,మాజీ వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, రామచంద్రయ్య,భక్తులు వెంకటేష్,మహేష్,శ్రీను, నాగార్జున, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## శివుని గుట్టపై బోర్ డ్రిల్లింగ్ పనులు ప్రారంభం



**విశ్వంభర, వెల్దండ:** వెల్దండ మండలంలో పురాతన కాలంనాటి శివుడు గుట్టపై శివాలయం వద్ద కొత్తగా బోర్డ్ డ్రిల్లింగ్ పనులను స్వర్గీయ పాలాది వెంకట్ రాములు జ్ఞాపకార్థం అతని తనయుడు పాలాది రంగనాథం వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి ప్రారంభించారు. వారితో కలిసి సింగల్ విండో డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మట్ట వెంకటయ్య గౌడ్ భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో భక్తులకు ఇబ్బందులు ఉండడంతో సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ తన వ్యక్తిగతగా నిధులు వెచ్చించి రహదారి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో విజేందర్రెడ్డి, శంకరయ్య, రంగయ్య, దర్గయ్య, రషీద్, పురుషోత్తం, కిష్టాలు, భయం మల్లయ్య, మష్రూమ్లో వెంకటయ్య, దేవేందర్, తిరుపతి రెడ్డి, గోసుల కొండలు, సంతు, శేఖర్, భీమయ్య, రమేష్, రామస్వామి, పర్వతాలు, భరత్ పాల్గొన్నారు.

## దత్తాత్రేయ జయంతి వేడుకలు



**విశ్వంభర, షాద్ నగర్:** దత్తాత్రేయ స్వామి నవరాత్రి ఉత్సవంలో భాగంగా శనివారం దత్త జయంతిని పురస్కరించుకొని షాద్ నగర్ శివ మారుతి గీత అయ్యప్ప దేవాలయంలో అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి నందీశ్వర్, దాసు కృష్ణయ్య ఆధ్వర్యంలో విశేష పూజలు జరిగాయి.

## 199 బూత్ కమిటీ అధ్యక్షుడిగా శ్రీకాంత్



**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు చంద్రయన్ పల్లి తాండ 199 బూత్ కమిటీ అధ్యక్షుడిగా జటావత్ శ్రీకాంత్ ను తండా వాసులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి శక్తి కేంద్రం ఇంచార్జ్, 15వ వార్డ్ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ వైఫల్యాన్ని ప్రజలకు తెలియజేసి రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కృష్ణ నాయక్, లస్కర్, గోపాల్, లక్ష్మణ్, రాములు, సోమ్లా, లక్య, సజ్య, దేవ్ సింగ్, రమేష్, రాజు,పాల్గొన్నారు.

## హాస్టల్‌లో వంటలను పరిశీలించిన కుడా చైర్మన్



**విశ్వంభర, వరంగల్:** గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు డైట్ అండ్ కాస్మోటిక్స్ పైన చార్జీలు పెంచిన సందర్భంగా సంగెం మండల కేంద్రంలోని గురుకుల ఎస్టీ బాయ్స్ హాస్టల్ లో పిల్లలు తల్లితండ్రుల సమావేశంలో కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధికారికంగా పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణంలోని వంట గది, బాత్ రూములు, పిల్లల కోసం చేస్తున్న వంటలను పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించనున్న అన్నం, కూరలను పరిశీలించి నాణ్యత లోపం లేకుండా చూసుకోవాలని,ఆహార పదార్థాల్లో నాణ్యత లోటు ఉంటే చర్యలు తప్పవన్నారు. పిల్లలు మరియు వారి తల్లి తండ్రులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ బోధన ఎలా ఉందని, ఎలాంటి ఆహారం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారా అని ఆరా తీశారు. భవిష్యత్తులో గ్రీన్ ఛానల్ ద్వారా మెస్ చార్జీలు చెల్లిస్తామన్నారు. విద్యార్థులకు బట్టలు, పుస్తకాలు అన్ని రకమైన కిట్లు అందిస్తున్నామని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో మెరుగైన సౌకర్యాలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రానున్న పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థుల నుండి మంచి రిజల్ట్స్ సాధించేలా ప్లాన్ చేయాలని, పిల్లలకు మంచి ఆహారం, వసతి సదుపాయాలు కల్పించాలని, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీఓ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ నమూనా ఇళ్లకు

# ముగ్గు పోసిన ఎమ్మెల్యే నాగరాజు



**విశ్వంభర, వరంగల్:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66వ డివిజన్ హాసన్పర్తి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేదల కోసం ఇందిరమ్మ నమూనా ఇల్లు కోసం ముగ్గు పోసిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సత్య శారదాదేవి, హాసన్పర్తి మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదిముభారక్ లబ్దిదారులకు సుమారు 15 లక్షల 1740 రూపాయల విలువ గల చెక్కులను హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ సత్య శారదాదేవి తో కలిసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికలలో భాగంగా నిరుపేదల పక్క ఇల్లు ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టిస్తామన్న మాట ప్రకారం ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి అభ్యర్థులను ఎంపిక చేసి దశల వారీగా మొదట ఇంటి స్థలం ఉన్న వాళ్ళందరికీ కట్టిస్తూ బీసీల అందరికీ 5 లక్షలు ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు 6 లక్షల రూపాయలు ఇస్తుందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రైతుల కోసం ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు. మహిళల అభివృద్ధి కోసం 500 కే గ్యాస్ సిలిండర్, మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి వారిని కోటీశ్వరులుగా చూడాలని ముఖ్యమంత్రి గొప్ప ఆశయంతో ముందుకు వెళ్తున్నారు అన్నారు. ఎవరు అధైర్య పడొద్దని ప్రతిపక్షాల మాటలు నమ్మి అపోహలకు పోయి ఎవరికి ఒక రూపాయి కూడ ఇవ్వవదని, ఎవరైనా డబ్బుల అడిగితే నా డయల్ యువర్ ఎమ్మెల్యే నెంబర్ 8096107107 కి ఫిర్యాదు చేయవచ్చున్నారు. దశలవారీగా ఒకరి తరువాత ఒకరికి నిరుపేదలందరికీ ఇల్లు ఇచ్చే విధంగా నేను కృషి చేస్తానని ఎమ్మెల్యే నాగరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఎమ్మార్వో, ఎంపీడీవో, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి పల్లకి సేవలో పాల్గొన్న ఎమ్మెల్సీ



**విశ్వంభర, షాద్ నగర్:** అయ్యప్ప మాలదరించడం జన్మజన్మల పుణ్యమని, ఏకాగ్రత మానసిక ప్రశాంతత, దైవచింతనను పెంచుతుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చౌడమ్మగుట్ట శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో శనివారం అయ్యప్ప స్వాములకు ఎమ్మెల్సీ నగర్ కుంట నవీన్ రెడ్డి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి పల్లకి సేవలో పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం మహాభాగ్యమని, ఎంతో పుణ్యఫలం లభిస్తుందని అన్నారు. అయ్యప్ప స్వామి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ కొందుటి నరేందర్, కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్, ఈశ్వర్ రాజు, నడికుడ యాదగిరి యాదవ్, జూపల్లి శంకర్, చెట్ల నరసింహ, గూదే వసంతరావు, దినేష్, మల్లేష్, గూనెల్లి రమేష్, అశోక్ గౌడ్, బాల్ రెడ్డి, సికేరా రమేష్, రవి, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, క్యాసెట్ శ్రీనివాస్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య యాదవ్, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, అయ్యప్ప స్వాములు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అసమ్మతి ప్రజాస్వామ్యానికి జీవనాడి

- ప్రముఖ రచయిత, కవయిత్రి డాక్టర్ మీనా కందసామి



**విశ్వంభర, సంగారెడ్డి:** జిల్లా ప్రశ్నించడం ప్రజల హక్కని, అసమ్మతి ప్రజాస్వామ్యానికి జీవనాధారం అని ప్రముఖ రచయిత, కవయిత్రి డాక్టర్ మీనా కందసామి ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని మీడియా స్టడీస్, ఆంగ్లంఇతర భాషల విభాగాల ఆధ్వర్యంలో 'అసమ్మతి, సంభాషణ: ప్రజాస్వామ్య సమాజంలో మానవ హక్కుల ప్రాముఖ్యత' అనే అంశంపై శనివారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు.మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో డాక్టర్ మీనా మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యంలో అసమ్మతి యొక్క కీలక పాత్రపై తన అభిప్రాయాలు, దృక్పథాలను వెల్లడించారు. ప్రస్తుత సామాజికరాజకీయ దృశ్యాన్ని ప్రశ్నించడం యొక్క ఆవశ్యకతను ఆమె నొక్కి చెప్పారు. దైహిక సమస్యలతో విభేదించడానికి, విమర్శనాత్మకంగా పాల్గొనడానికి ప్రజలకు స్వేచ్ఛ, స్థలం ఉందా అని ఆలోచించమని ఆమె కోరారు. ప్రైవేటు యాజమాన్యంలో మీడియా ఏకీకరణ యొక్క భయంకరమైన ధోరణిని ఆమె ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఇది తరచుగా అట్టడుగు స్వరాలను నిశ్శబ్దం చేస్తోందంటూ ఆవేదన వెలిబుచ్చారు.అసమ్మతి రచయితలు, మేధావులను 'అర్బన్ నక్సల్స్' లేదా 'జాతి వ్యతిరేకులు' అని ముద్ర వేసే సమస్యాత్మక ధోరణిని కూడా డాక్టర్ కందసామి ప్రస్తావించారు. కార్పొరేట్ అభివృద్ధి, వనరుల దోపిడీపై రాజ్యం దృష్టి సారించడాన్ని ఆమె విమర్శించారు. భిన్నాభిప్రాయాలకు సమాజం ఎలా విలువ ఇస్తుందో పునఃపరిశీలన చేయాలని పిలుపునిచ్చారు.గీతం ఆంగ్ల అధ్యాపకుడు డాక్టర్ సయంతన్ మండల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం చివరన డాక్టర్ కందసామి తన పదునైన పద్యం 'రేపు ఎవరో మిమ్మల్ని అరెస్టు చేస్తారు' ఆమె ప్రసంగంలోని అంశాలను లోతుగా ప్రతిధ్వనింపజేసింది. సమాజంలో విమర్శనాత్మక ఆలోచనను పెంపొందించడంలో ఇటువంటి చర్చల ప్రాముఖ్యత ఉందంటూ డాక్టర్ శ్రుతీష్ చేసిన వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఇందులో పాల్గొన్నవారు మానవ హక్కులు, భిన్నాభిప్రాయాల ఆవశ్యకత, ప్రజా సంభాషణను రూపొందించడంలో మీడియా పాత్ర గురించి అవగాహనను పునరుద్ధరించుకున్నారు.

## పౌష్టిక ఆహార మెనూను ప్రారంభించిన డీఎంహెచ్ఓ



**విశ్వంభర, వరంగల్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ వసతి గృహాల విద్యార్థినీ విద్యార్థుల కొరకు నూతనంగా ప్రవేశపెట్టిన పౌష్టిక ఆహార మెనూ ను కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాలతో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు శనివారం న్యూ శాయంపేట బీసీ వెల్ఫేర్ బాలికల వసతి గృహము నందు ప్రారంభించినారు. ఈ సమావేశంలో డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పౌష్టిక ఆహార డైట్ ను 40 శాతం అదనంగా, పిల్లల కాస్మోటిక్ అవసరాలను 200 శాతం పెంచడము జరిగినదని తెలిపారు. ఈ నూతనంగా సవరించిన డైట్ ను పిల్లలకు అందించి వారి శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడేటట్లు వసతి గృహ నిర్వాహకులు నిర్వహించాలని కోరినారు. పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సురక్షితమైన నీటిని, కలుషితం గాని ఆహారమును తీసుకోవాలని కోరారు. డిప్యూటీ డెమో అనిల్ కుమార్ మాట్లాడుతూ పర్సనాలిటీ డెవలప్మెంట్, మానసిక ఒత్తిడి, విద్యకు సంబంధించిన మెలుకువలపైన వివరించారు. పేరెంట్స్ కమిటీ నుండి వచ్చిన సరోజ మాట్లాడుతూ పిల్లలు సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నతమైన స్థితికి చేరాలని కోరారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణవేణి వసతి గృహ వంటశాలను, స్టోర్ రూములను, భోజనశాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడిస్తూ, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ఆహ్వానిత అధికారులు భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, వర్ధన్నపేట డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణవేణి, విద్యార్థినిల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణం



**విశ్వంభర, తలకొండపల్లి:** తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం స్వామివారికి తిరుకల్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ యాటా గీత నరసింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, ఈవో స్నేహలత, వెల్జాల్ అజీజ్, నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ గీత నరసింహాకు సన్మానం



**విశ్వంభర, తలకొండపల్లి:** ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ కు తలకొండపల్లి మండల కేంద్రానికి మొదటిసారిగా విచ్చేసిన శుభ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తలకొండపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, అంజయ్య గుప్తా, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు విష్ణు, యూత్ కాంగ్రెస్ తాలూకా జర్నల్ సెక్రెటరీ నరేష్ ముదిరాజ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ రూ.10వేల ఆర్థిక సహాయం



**విశ్వంభర, కడ్తాల్:** విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించి, ఉన్నతమైన స్థానాలలో నిలబెట్టడానికి ప్రతిఒక్కరు కష్టపడి పనిచేయాలని కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి అన్నారు. శనివారం కడ్తాల్ గిరిజన బాలుర ఆశ్రమ వసతి గృహంలో ఏర్పాటు చేసిన కామన్ డైట్ కార్యక్రమంలో పాల్గొని అధ్యపకులకు పలు సూచనలు చేశారు.కామన్ డైట్ ద్వారా విద్యార్థులకు భోజన ఏర్పాటులో సమయపాలన పాటించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు, అనేక సౌకర్యాలు కల్పించారని అన్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ లో ప్రతిభ కలిగిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నారని వారందరికీ రాజకీయాల కతీతంగా అందరం నమ్మకం, ఆత్మవిశ్వాసం కలిగించాలని కోరారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పరేడ్ బ్యాండ్ కొనుగోలు నిమిత్తం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభ్యాసం మరియు వసతుల ఏర్పాటులో రాజకీయాలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతానరసింహ, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ రెడ్డి,చేగురి వెంకటేష్ నాయకులు బిక్యానాయక్, బిచ్యా నాయక్, మల్లేష్ గౌడ్, యాదయ్య గౌడ్, గురిగళ్ళ రామచంద్రయ్య, ఎంపీడీవో సుజాత, ఏవో శ్రీలత, రాములు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఈ నెల 16 న చలో మానుకోట



**విశ్వంభర, మహబూబాబాద్ టౌన్:** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ 12 వసంతాలు పూర్తి చేసుకున్న సంధర్భంగా ఎస్టీవీఎస్ దశాబ్ది ఉత్సవాలను మానుకోట జిల్లా కేంద్రంలోని యశోద గార్డెన్ లో డిసెంబర్ 16, 2024 సోమవారం నిర్వహించడం జరుగుతుందని ఎస్టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రామన్న నాయక్ తెలిపారు. స్థానిక జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కళాశాలలో ఎస్టీవీఎస్ దశాబ్ది ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రామన్న నాయక్ మాట్లాడుతూ ఈ సమావేశానికి జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ న్యూ ఢిల్లీ జాటోత్ హుస్సేన్ నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేయుచున్నారు. కావున జిల్లాలోని వివిధ కుల విద్యార్థి, సంఘం ప్రతినిధులు, విద్యార్థులు, మేధావులు, కవులు, కళాకారులు, ఉద్యమ కారులు, పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ ప్రొపెసర్ తిరుపతి,విజయ్ కుమార్, బీపీఓ రమేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ సుందర్ నాయక్, రవీందర్ ఎస్టీవీఎస్ జిల్లా అధ్యక్షుడు ధరంసోత్ వీరేశ్, ధారవత్ సుభాష్ నాయక్, మూడు వెంకన్న, మలోత్ సురేష్, సూరయ్య, బానోత్ తరుణ్, భగత్ సింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా 6వ మహాసభలు




**విశ్వంభర, షాద్ నగర్ :** తెలంగాణ రాష్ట్ర యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా 6వ మహాసభలు షాద్ నగర్ పట్టణంలోని ఠాగూర్ ఆడిటోరియంలో ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం టీఎస్ యూటీఎఫ్ సీనియర్ నాయకులు రాములయ్య యూటీఎఫ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఎస్టీఎఫ్ఐ జెండాను యూటీఎఫ్ సీనియర్ నాయకులు అర్జున్ రెడ్డి ఆవిష్కరణ చేయగా జాతీయ జెండాను పి.వెంకట రమణ ఆవిష్కరణ చేశారు.



**రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిల్లలకు అందించే డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ మండలం, ముత్యాలమ్మ గూడెం గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో పథకాన్ని ప్రారంభించి, డైట్ మెనూ చాట్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్**

**- విశ్వంభర, మహబూబాబాద్**

విశ్వంభర V3 NEWS లక్ష్యం సమాజహితం

# నాణ్యమైన విద్య, పౌష్టికాహారం ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ఉన్నత ప్రమాణాలతో కార్పొరేట్ స్థాయి విద్య భోధన అందిస్తున్నాం
- ప్రతిపక్షాల ఉచ్చులో ఆశ్రమ పాఠశాల సిబ్బంది పాడుకుడదు
- గతం గంటే నేడు మెరుగైన వసతులు కల్పిస్తున్నాం
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే నాయిని



**విశ్వంభర, వరంగల్:** ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య బోధన, నాణ్యతపరమైన భోజన సదుపాయాలను ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కాజీపేట 63వ డివిజన్ బీసీ బాలుర వసతి గృహం హంటర్ రోడ్డులోని మైనారిటీ బాలికల వసతి గృహంలో రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలలో పెంచిన 40 శాతం ఛార్జీల అమలును ఎమ్మెల్యే నాయిని ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆశ్రమ పాఠశాలను తనిఖీలు చేశారు. భోజన శాల, తరగతి గదులను పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులకు గత 16 సంవత్సరాల నుండి ఉన్నటువంటి కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పైగా పెంచడం జరిగిందన్నారు. అన్ని వసతి గృహాలు గురుకుల విద్య సంస్థలలో ని విద్యార్థిని విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత అవసరాలను అలాగే పేద సామాజిక ఆర్థిక నేపథ్యాల విద్యార్థుల పోషకాహార అవసరాలను తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించిందాన్నారు. ప్రపంచ స్థాయి విద్యా పాఠ్యేతర మౌలిక సదుపాయాలను అందించడంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్ ఏర్పాటు వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల అభివృద్ధికై నిబద్ధతను చూపించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఏకరీతి ఆహార ప్రణాళికను ఏర్పాటు చేయడం, డైట్ తయారీ సర్వింగ్ మెథడాలజీ యొక్క ప్రమాణీకరణ చేపట్టి తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మారుమూల వసతి గృహాలు, గురుకుల విద్య సంస్థలలో ని విద్యార్థిని విద్యార్థులకు పోషకమైన, రుచికరమైన ఆహారాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విధమైన నిబద్ధత భారతదేశంలోనే మొదటిది ప్రపంచంలోని ఏ దేశంలోనూ ఈ విధమైన కార్యాచరణ చేపట్టడం జరగలేదని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. స్టోర్జ్ లే అవుట్ కిచెన్ ఫ్లోర్ మేనేజ్ మెంట్ ప్రొవిజన్ ప్రొక్యూర్మెంట్ డిస్ట్రిబ్యూషన్ తో పాటు డైనింగ్ ఏరియా మేనేజ్మెంట్ ఫుడ్ సర్వింగ్ ప్రాక్టీస్ ల ప్రమాణీకరణ వంటివి ఆహార సరఫరా నాణ్యతను నిర్ధారిస్తుంది. ఆహారంలో ఎలాంటి కలుషితం కాకుండా ఫుడ్ పాయిజనింగ్ వంటివి జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది. తదుపరి నెలల్లో ప్రణాళికాబద్ధమైన నిరంతర శిక్షణ పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు. అనంతరం మైనారిటీ విద్యార్థులు వారి ల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, వారి తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవం

- పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పిల్లలకు అందించే డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం మరిపెడ లోని తెలంగాణ గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల మరియు కాలేజ్ లో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్, కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్ నాథన్ కేకన్ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం వారు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

## వల్లంపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**విశ్వంభర, మేడిపల్లి:** వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మేడిపల్లి, భీమారం మండలాల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఏనుగు రమేష్ రెడ్డి సహకారంతో మాజీ సర్పంచ్ వెల్మ సమత నవీన్ రెడ్డి మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామంలో ఐదుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. గ్రామానికి చెందిన కోటే లక్ష్మి రూ. 52000 లు, కోటే బుచ్చిరెడ్డి రూ. 60,000 లు, లోకిని రాకేష్ రూ. 20,000 లు, ధనిశెట్టి ఎల్లయ్య రూ. 25000 లు, గోలి నగేష్ రూ. 11000 ల మొత్తం విలువ గల చెక్కులను గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ప్రజా ప్రభుత్వం లో ఆరోగ్యం, సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని, ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థికంగా ఇబ్బందులలో ఉన్న వారికి ఒక వరంలా ఉన్నదని నాయకులూ తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లకు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు వడ్డె రాంరెడ్డి, మాజీ సర్పంచ్ వెల్మ సమత నవీన్ రెడ్డి, ఉపాధ్యక్షులు జిల్లా రమేష్, మాజీ సర్పంచ్ గౌరీ దశరథం, సందేల తిరుపతి, కొప్పేలా కృష్ణారెడ్డి, దర్శనాల లక్ష్మి నర్సయ్య, బద్దం రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే వీరేశం



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామంలోని పలువురు నాయకులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. పక్షవాతంతో భాదపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బత్తుల వెంకటేష్ ను పరామర్శించి, అతని ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకొని ఆర్థిక సహాయం అందజేశారు. కాలుకు శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బత్తుల శ్రీశైలంను పరామర్శించి, అతని ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకొని ఆర్థిక సహాయం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బత్తుల ఉపేంద్రను పరామర్శించి, అతని ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తొరుపునూరి సంజీవను పరామర్శించి, అతని ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## పడిపూజలో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి



**విశ్వంభర, మహేశ్వరం:** మహేశ్వరం మండలం మొబత్ నగర్ లో పాప నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజా మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లే కుమార్, పున్న గణేష్ నేత గడ్డి అన్నారం మార్కెట్ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, పాండునాయక్, శివ, శ్రీరాములు, శ్రీకాంత్ రెడ్డి, చక్రియ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, రాజు నాయక్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కంపు కొడుతున్న గ్రామపంచాయతీలు

**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని అనేక వార్డులలో చెత్త చెదారంతో నిండి కంపు కొడుతున్న దుర్వాసనతో వార్డుల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నర్సింహ అన్నారు. శనివారం సీపీఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉట్కూరి నర్సింహ మాట్లాడుతూ, అనేక వార్డులలో చెత్త చెదారంతో దుర్వాసన వస్తున్న మురుగు కాలువలు నిండి, నీరు రోడ్ల పైకి వస్తున్నాయన్నారు. పాలకులు లేకపోవడంతో గ్రామ పంచాయతి అధికారులు పట్టించుకోవడం లేదని దుర్వాసన వలన దోమలతో, ఈగలతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, అదేవిధంగా కుక్కలు, పందులతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే సంబందిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, రచ్చ యాదగిరి, ఏనుతుల రమేష్, కళ్లెం యాదగిరి, కళ్యాణ్, మత్స్యగిరి, ఉట్కూరి కృష్ణ, సిహెచ్. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ రెసిడెన్షియల్

## బాయ్స్ స్కూల్‌లో డైట్ మెనూ ప్రారంభం

**విశ్వంభర, మెట్ పల్లి:** తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ మెట్పల్లిలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మున్సిపల్ కమిషనర్ టి మోహన్, ప్రిన్సిపాల్ తిరుపతి డైట్ మెనూ ప్రారంభించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మున్సిపల్ కమిషనర్ టి మోహన్ లను ప్రిన్సిపాల్ తిరుపతి స్వాగతించారు. అనంతరం వంటగది, ర్ రూమ్స్, టాయిలెట్స్, బెడ్రూమ్స్, క్లాస్ రూమ్స్ పరిశీలించి స్టూడెంట్ తో మాట్లాడారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి డైట్ మెనూ గురించి స్టూడెంట్ కు పేరెంట్స్ కు వివరించి బుక్ లెట్ ప్రారంభించారు. అనంతరం స్టూడెంట్స్ మరియు వారి పేరెంట్స్ తో కలిపి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి రాములు సీఐ రంజన్ రెడ్డి, ఎస్సై కిరణ్ కుమార్, ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, మెప్మా టీఎంసీ సోమిరెడ్డి, శివ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## స్కూల్ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**విశ్వంభర, వరంగల్:** ప్రతీ విద్యార్థికి చదువుతో పాటు నైపుణ్యం కూడా ఉండాలని అప్పుడే ఏ రంగంలో అయిన రాణించగలమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాలలోని డిల్లీ పబ్లిక్ స్కూల్ 11వ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో మెరుగైన విద్య అందించాలని 10 ఏళ్ల క్రితం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ను ప్రారంభించారాని ఈ సందర్భంగా ఢిల్లీ పబ్లిక్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో అత్యున్నత స్థానాలలో భారతీయులే ఉన్నారని చదువుతో పాటు నైపుణ్యం ఉంటే ఏ రంగంలో అయిన రాణించవచ్చని తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ళు గడిచిన విద్య, వైద్య రంగాలలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రంగాలలో అభివృద్ధి జరగాలంటే పెట్టుబడులు పెట్టాలని ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులు చేయడం లేదని అన్నారు. నాణ్యమైన విద్య అందుబాటులో లేకపోవడంతో నేడు విద్యను కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దేశంలో విద్య పరంగా అసమానతలు ఏర్పడడం వల్ల అందరికీ ఒకే రకమైన విద్య అందడం లేదని వెల్లడించారు. ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థి కార్పొరేట్ పాఠశాలలో చదివే విద్యార్థితో పోటీ పడలేక పోతున్నారని నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో విఫలం అవుతున్నామని పేర్కొన్నారు. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిసారించాలని కోరారు. విద్యతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. భవి తరాలు ప్రపంచంతో పోటీ పడాలంటే ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ గోపాల్ రెడ్డి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ రాజీ రెడ్డి, వైస్ ఛైర్మన్ రవి కిరణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఇన్నారెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 765 కేవీ హైటెన్షన్ విద్యుత్ స్తంభాలతో రైతులకు ఇబ్బంది



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల్ మండల కేంద్రానికి సమీపంలో 765 కేవీ విద్యుత్ హైటెన్షన్ పోల్ సర్వే లైన్ మార్చాలని మండల రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బొప్పిడి గోపాల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంబీఏ గార్డెన్ లో బాధిత రైతులు, బీదర్ పవర్ ట్రాన్స్మిషన్ ప్రైవేట్ లిమిటెడ్ డీజీఎం సంతోష్ మరియు ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రం సమీపంలోని సన్న చిన్న కారు రైతుల పొలాల మీదుగా బీదర్ పవర్ గ్రిడ్ ట్రాన్స్ మిషన్ లిమిటెడ్ అధారిటీ ద్వారా బళ్లారీ నుంచి ర్మాన్ పెట్ వరకు హైటెన్షన్ లైన్ ఏర్పాటు క్రమంలో భాగంగా పోల్స్ వేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్వేచేసి, లైన్ అలైన్మెంట్ మార్కింగ్ చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని మండల కేంద్రానికి 5 కి.మీ దూరంలో అగ్రి కల్చర్ జోన్, ప్రభుత్వ భూములు ఉన్నాయని, వెంటనే హైటెన్షన్ పాల్ సర్వే అలైన్మెంట్ ను మార్చాలని కోరారు. బీదర్ దగ్గర 3,000 ఎకరాలలో ఏర్పాటు చేస్తున్న సోలార్ యూనిట్ నుండి కరెంటు సరఫరాకు (స్తంభాలు, వైర్లు)మరొక 2,700 ఎకరాల వ్యవసాయ భూమిని నిరుపయోగంగా మార్చుతున్నారని దుయ్యబట్టారు. ఫార్మా సిటీ కొరకు ఇప్పటికే రైతుల నుండి తీసుకున్న 18,000 ఎకరాల భూమిలో ఈ పవర్ గ్రిడ్ ఏర్పాటు చేయడంతో కనీసం ఈ ప్రాంత రైతులకు న్యాయం చేసిన వారవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, జంగా రెడ్డి, గూడూరు మల్లికార్జున్ రెడ్డి, జనార్దన్, ఎలగమోని పాండు, అభిషేక్, క్యామ రాజేష్, బోసు రవి, రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీలతో పారదర్శక పాలన : కేఎల్ఆర్



**విశ్వంభర, మహేశ్వరం:** ఇందిరమ్మ కమిటీలతో పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించేందుకు వారధులుగా పని చేస్తారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ప్రజాపాలనలో ఇచ్చిన అర్జీల ఆధారంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి రూ.5లక్షల వరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించనుందని కేఎల్ఆర్ తెలిపారు. మహేశ్వరం పట్టణంలో కాకి ఈశ్వర్ నివాసంలో కాంగ్రెస్ నాయకులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఇంటి స్థలం ఉన్న ఇళ్ల లబ్ధిదారులకు విడతల వారిగా సర్కార్ సహాయం అందించేందుకు ఇందిరమ్మ కమిటీలు కృషి చేస్తాయన్నారు కిచ్చెన్న. గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను పర్యవేక్షించేందుకు మండలాలు, డివిజన్ల వారిగా 5 నుంచి 8 మందిని స్పెషల్ అబ్జర్వర్లను పార్టీ నాయకులను నియమిస్తున్నట్లు లక్ష్మారెడ్డి తెలిపారు. ఇంటి స్థలం ఉన్న వారికి ఆర్థిక సహాయం ఇళ్లు, స్థలం లేని అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్స్ ఇస్తామని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. మహేశ్వరం నియోజకవర్గంలో గూడు లేని పేద, మధ్య తరగతి ప్రజలు స్థానిక ఇందిరమ్మ కమిటీలను సంధర్శించాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలి




**విశ్వంభర, మహేశ్వరం:** ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు నిత్య కృత్యంగా మారాయని, ఇది చాలా బాధాకరమని మహేశ్వరం నియోజకవర్గ జర్నలిస్టులు అన్నారు. గత 4 రోజుల క్రితం నటుడు మంచు మోహన్ బాబు ఇంటి వద్ద నెలకొన్న పరిస్థితులను ప్రజలకు తెలియజేయడానికి వెళ్ళిన జర్నలిస్టులపై దాడి చేసిన సందర్భంగా శనివారం మహేశ్వరం చౌరస్తా అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు వద్ద జర్నలిస్టులు నిరసన తెలియజేశారు. అనంతరం మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలని మహేశ్వరం పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఏఎస్ఐ రమేష్‌కు ఫిర్యాదు చేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఇది ప్రజాస్వామ్యంలో భావ ప్రకటన స్వేచ్ఛను హరించడమేనన్నారు. వార్తను కవర్ చేసేందుకు వెళ్లిన రిపోర్టర్ల పైన దాడి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. రోజు రోజుకూ దాడులు పెరిగిపోతున్న నేపథ్యంలో జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. మీడియా ప్రతినిధులపై దాడి చేసిన వారిని, ప్రోత్సహించిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై హత్యాయత్నం కేసులో అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మరోసారి జర్నలిస్టులపై జరగకుండా ప్రభుత్వం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మహేశ్వరం జర్నలిస్టులు కోరారు. గాయపడ్డ జర్నలిస్టు రంజిత్ కు కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని మహేశ్వరం జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జగన్ రెడ్డి, కబీర్, బంటు వెంకటేశం, తడక నరసింహ, పల్స నరసింహ, పాల కుర్ల వెంకటేష్, జనార్ధన్, గాజుల నరసింహ, శ్రీను రాజేష్, ప్రవీణ్, వెంకటేశం, గొంగడి శ్రీను, రాజేశ్వరి, ముత్తయ్య ముదిరాజ్, ప్రభాకర్, చంద్రశేఖర్, నాగేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి 18 కలశాల మహా పడిపూజ



**విశ్వంభర, ఎల్బీనగర్:** రామ చంద్రన్ నాయర్ గురు స్వామి దివ్య కరకమలములచే ఫని కుమార్ గురుస్వామి (18వ మాలాధారణ) 18 కలశాల మహా పడిపూజ కార్యక్రమం న్యూ మారుతి నగర్ కమ్యూనిటీ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఫనికుమార్ కుటుంబ సమేతంగా కుమారుడు సర్వేను కౌశిక్ (కన్నేస్వామి) తో కలిసి ఈ మహా పడిపూజలు నిర్వహించారు. ఈ మహా పడి పూజా మహోత్సవానికి పలు ప్రాంతాల నుంచి అయ్యప్ప మాల ధార భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని కోరుతూ జరిపిన ఈ పూజలలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కథలాపూర్ మండలంలో

## గ్రామస్థాయి బూత్ కమిటీలు



**విశ్వంభర, మేడిపల్లి:** కథలాపూర్ మండల బీజేపీ ఇంచార్జీ ఎస్ ఎన్ రెడ్డి కట్లకుంట ఆధ్వర్యంలో కథలాపూర్, పోసాని పేట్, దూలూరు, తండ్రియాల గ్రామాలలో బూత్ కమిటీలను నియమించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జగిత్యాల జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షుడు కోడి పెల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ అతి త్వరలో జరగబోవు స్థానిక ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులను గెలిపించడానికి కార్యకర్తలు బూత్ కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. ఎన్నుకోబడిన కమిటీ సభ్యులకు నియామిక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కోడి పెల్లి గోపాల్ రెడ్డి మండల అధ్యక్షుడు కంటే సత్యనారాయణ, బీజేపీ సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు, మల్యాల మారుతి, కాసోజు ప్రతాప్, మహేష్, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

## పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన ఆది శ్రీనివాస్

**విశ్వంభర, తంగళ్ళపల్లి:** వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్ ను ఆయన నివాసంలో తంగళ్ళపల్లి నూతన ప్రెస్ క్లబ్ పాలకవర్గం, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రెస్ క్లబ్ నూతన పాలకవర్గాన్ని శాలువాతో ఎమ్మెల్యే ఆది శీనివాస్ సత్కరించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి పత్రిక విలేకరులని అన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని అన్నారు. నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డిని సిరిసిల్లలోని వారి కార్యాలయంలో ప్రెస్ క్లబ్ నూతన పాలకవర్గం, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సిరిపాక ప్రణయ్ కుమార్, ఉపాధ్యక్షులు కంకణాల రాజేష్, కోశాధికారి కలకుంట్ల శ్రీనాథ్ రావు, సహాయ కార్యదర్శి దాసరి పరశురాములు, ప్రెస్ క్లబ్ సభ్యులు దొంతుల ఆంజనేయులు, రంగు శ్యామ్, కలికోట చందు, దినేష్, ప్రశాంత్, సంతోష్ లు కలరు.



# రాష్ట్ర వ్యాప్తంగా కామన్ డైట్ ప్లాన్ ప్రారంభం

- తొలిసారి డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు
- అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి



**విశ్వంభర, మహబూబాబాద్:** రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలో ఒకే విధమైన డైట్ ప్లాన్ ను నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని, రాష్ట్రంలో గత పదేళ్లలో మొదటిసారిగా, సంక్షేమ హాస్టళ్ల చరిత్రలో మరెన్నడూ లేని విధంగాడైయిట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచుతూ ప్రభుత్వం ప్లవాత్మక నిర్ణయం తీసుకొని అమలుపరుస్తున్నామని, పెంచిన డైట్ ఛార్జీల లో భాగంగా రాష్ట్రంలోని ఎస్.సి, ఎస్.టి. బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్లో అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు గురుకుల, రెసిడెన్షియల్ హాస్టళ్లను నేడు వ్యక్తిగతంగా సందర్శించి, అక్కడే విద్యార్థులతో కలిసి భోజనం చేసి పరిస్థితులను స్వయంగా అంచనా వేయడం జరుగుతుందని, రాష్ట్రంలోని పాఠశాలలో 667.25 కోట్లతో మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వం కల్పించింది. హాస్టల్ల పనితీరును నిరంతరం పర్యేవేక్షించేందుకు ఆకునూరి మురళీ అధ్యక్షతన స్టేట్ ఎడ్యుకేషన్ కమిషన్ కూడా ఏర్పాటుతోపాటు, రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గం ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణానికి కూడా శ్రీకారం చుట్టిందని, ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటి హాస్టల్లో మరింత ప్రామాణికమైన ఆహారాన్ని అందించే కార్యక్రమంతోపాటు మెరుగైన విద్యా బోధనా అవకాశాలను పెంపొందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం రాష్ట్రంలోని అన్ని గురుకుల సంక్షేమ హాస్టల్లో ఈ పథకం అమలు చేస్తున్నారు. మరిపెడ తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, కాలేజ్ లో కామన్ డైట్ మెనూ ప్రారంభించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసి సరదాగా మాట్లాడుతూ అందుతున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలేజీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తవుతున్న సందర్భంగా ఆరు గ్యారెంటీలు అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ ప్రభుత్వం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు పడకల గదుల మంజూరు చేసి పేదరిక నిర్మూలనకు కృషి చేస్తూ పేదవాడి సొంత ఇంటి కలని నెరవేర్చడం జరుగుతుదన్నారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతుందని, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాను అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ ఆవరణంలో దంతాలపల్లి, సీరోలు, నరసింహులపేట మండలాలకు (మూడు) 108 వాహనాలను ప్రారంభించారు. టీజీ డబ్ల్యూఆర్ ఈఐఎస్ పాఠశాలను సందర్శించి పిల్లలతో ముచ్చటించారు. అందుతున్న సేవలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకొని ఆరోగ్య తెలంగాణగా, విద్య తెలంగాణగా రూపొందించడం కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ పేద విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత చదువులతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కే.వీర బ్రహ్మచారి, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, సంబంధిత జిల్లా అధికారులు, విద్యార్థినీ, విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలి

**- బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**



**విశ్వంభర, జగిత్యాల:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఏస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అధ్యక్షతన జగిత్యాల పట్టణానికి సంబందించిన నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ యల్ రమణ, మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్, కౌన్సిలర్లు, జగిత్యాల పట్టణ బీఆర్ఏస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ రావు మాట్లాడుతూ బీఆర్ఏస్ పార్టీ బలోపేతనికి అందరు కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**విశ్వంభర, మహేశ్వరం:** మహేశ్వరం మండల కేంద్ర పరిధిలో గల ఎస్సీ బాలికల హాస్టల్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన కామన్ డైట్ ప్లాన్ లో భాగంగా మండల పరిషత్తు అభివృద్ధి అధికారి శైలజ రెడ్డి, ఎంపీఓఎస్ రవీందర్ రెడ్డి, మిషన్ భగీరథ ఏఈ రఘు విద్యార్థులకి మెస్ ఛార్జీలు పెంచిన సందర్భంగా ఎస్సీ గర్ల్స్ హాస్టల్, ఎస్టీ బాయ్స్ హాస్టల్ పరిధిలో పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ నీ తప్పక పాటించాలని, సరిపోయినంత మొత్తం లో వంట చేయవలెనని, పరిశుభ్రత పాటించాలని, రుచికరంగా భోజనం తయారు చేయాలని అక్కడ ఉన్న సిబ్బందికి వార్డెన్ లకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు టీచర్స్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటింటి సర్వేలో సీపీఐ కౌన్సిలర్లు



**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 22, 36 వార్డుల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇంటింటి సర్వేల్లో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి, 36వ వార్డు కౌన్సిలర్ బి నీరజారెడ్డి ధర్మన్న వార్డు ఆఫీసర్లు యుగంధర్ జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందించి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. మానుకోట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని వేలాదిమంది ప్రజలను ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. ఈ సర్వేలో ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. సర్వే కార్యక్రమంలో పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, వెలుగు శ్రావణ్, గాదం శ్యాం ప్రసాద్ యాదవ్, అలీమ్, అహ్మద్, బానోతు ప్రవీణ్, ఎండి మహమూద్, కూరాకుల పాల్, నునావతు బాలు పాల్గొన్నారు.

### శృంగేరీ శంకరమఠంలో

## దేప భాస్కర్ రెడ్డి ప్రత్యేక పూజలు



**విశ్వంభర, ఎల్బీనగర్:** మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ అల్కాపూరి కాలనీ లోని శృంగేరీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం శ్రీ శారదా పీఠం శృంగేరీ శంకరమఠం లోని గురు దత్తాత్రేయ జయంతి సందర్భంగా ఆలయంలో రామకృష్ణ పురం డివిజన్ మాజీ కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మాధికారి కేవీ శ్రీనివాస్ శర్మ, కె.న్. మూర్తి, గౌరీ భాస్కర్, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

## జ్యువెలరీని ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని




**విశ్వంభర, హన్మకొండ:** హన్మకొండ చౌరస్తాలో జీవన్ లాల్ కాంప్లెక్స్ ప్రక్కన ముకుంద జ్యువెలరీ అవుట్లెట్ శనివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ముకుంద జ్యువెలరీ ప్రొప్రైటర్ నికిత రెడ్డి మీడియాతో మాట్లాడారు. హనుమకొండలో జ్యువెలరీ షాప్ ప్రారంభించడం ఎంతో ఆనందదాయకం అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం కేంద్రంలో నిర్వాహకులు సూర్యదేవర కార్తీక్ ఆధ్వర్యంలో శనివారం మహా దివ్య పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.**

**- విశ్వంభర, భూపాలపల్లి**

## పీవీటీ మార్కెట్లో 21 వ వార్షిక సంబురాలు



**విశ్వంభర, ఎల్బీనగర్:** కొత్తపేట చౌరస్తాలోని పీవీటీ మార్కెట్లో 21వ వార్షిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా కార్యాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పీవీటీ మార్కెట్ కమిటీ మర్చంట్ అధ్యక్షులు కైరం కొండ ధనుంజయ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కస్టమర్లు, హోల్ సేల్ వ్యాపారస్తులు పీవీటీ మార్కెట్ పట్ల అభిమానం చూపిస్తూ ఎంతో నమ్మకంతో మా వద్ద వస్త్రాలు కొనుగోలు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అదే రీతిలో నాణ్యతతో పాటు సత్వర సర్వీసును అందిస్తామని తెలిపారు. మార్కెట్లో ఎన్నో వ్యాపార సంస్థలు వస్తున్నప్పటికీ పీవీటీ మార్కెట్ నూతన డిజైన్ లతో అందరి అభిమానాన్ని చూర గొంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు బొడ్డు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి భువనగిరి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి తడక కృష్ణ, కోశాధికారి చెరుకు బిక్షపతి, డైరెక్టర్లు ప్రసాద్ కుమార్, సురేష్, రెడ్డయ్య, పోచయ్య ,రాజేంద్రప్రసాద్, రచ్చ రాజు, ఫౌండర్ కమిటీ ఛైర్మన్ చంద్రయ్య, పురుషోత్తం, దానయ్య, సోమయ్య, సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి కైరం కొండ సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, పెంటయ్య శ్రీనివాస్, కస్టమర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యపై బడ్జెట్లో ఎక్కువ నిధులు కేటాయించాలి

**- టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య**




**విశ్వంభర, షాద్ నగర్:** రాబోయే బడ్జెట్లో తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యపై ఎక్కువ నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలలోనే అందరికీ సామాజిక విద్యా విధానం అందుతుందని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య అన్నారు. శనివారం టీఎస్ యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా 6వ మహాసభ షాద్ నగర్ లో నిర్వహించిన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రెండు లక్షల పాఠశాలలు మూతపడ్డాయి అని 10 లక్షల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి అని అన్నారు. విదేశీ యూనివర్సిటీలను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని, వాటిని ఏ విధంగా అర్థం చేసుకోవాలని అన్నారు.ప్రభుత్వం, ప్రభుత్వ విద్యా విధానాన్ని వదులుకోవడానికి ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని అనిపిస్తుందని అన్నారు. నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తున్నామని దేశంలో ఉన్న అందరి విద్యార్థులకు ఒకే రకమైన విద్యా అందాలి అన్నదే యూటీఎఫ్ లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుండి ప్రభుత్వ విద్య తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది అని తెలిపారు. ప్రభుత్వ విద్య అభివృద్ధితోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని ఇది పాలకులు గ్రహించాలి అని అన్నాడు. పెండింగ్ లో ఉన్న 4 డీఏ లను వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్, ఉపాధ్యక్షులు రాములయ్య, సరూర్నగర్ అధ్యక్షులు రమావత్ తావూరియా నాయక్, పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## న్యూ కామన్ డైట్ మెనూ ప్రారంభించిన ఎమ్మెల్యే



**విశ్వంభర, పెద్ద శంకరంపేట:** న్యూ కామన్ డైట్ ను నారాయణఖేడ్ ల్లోని గురుకుల పాఠశాలలో నారాయణఖేడ్ ఆర్ డీ ఓ తో కలిసి ఎమ్మెల్యే సంజీవరెడ్డి శనివారం ప్రారంభించారు. నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ గ్రామ శివారులో గల ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల వసతి గృహం, సోషల్ వెల్ఫేర్ బాలుర హాస్టల్లో న్యూ కామన్ డైట్ మెనూ ఇంప్లిమెంటేషన్ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఆర్డీఓ అశోక్ చక్రవర్తి తో కలిసి వసతి గృహంలోని పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి నూతన మేనుకు సంబంధించిన వంటకాలను పరిశీలించి ఆర్డీవో ఎమ్మెల్యేలు భోజనం చేసి సంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాలలోని విద్యార్థుల క్లాస్ రూమ్ లు, వసతి గృహాలు, పాఠశాల యొక్క వంటగదిని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం, నీటి వసతి అందించాలన్నారు. విద్యార్థులు మంచి చదువులు చదివి వారి తల్లిదండ్రులకు, నారాయణఖే నియోజకవర్గానికి మంచి పేరును తేవాలని విద్యార్థులకు ఎమ్మెల్యే సూచించారు. అలాగే పాఠశాలలోని ఉపాధ్యాయులకు విద్యార్థులకు మంచి విద్యను, మంచి అలవాట్లను నేర్పించాలని వారు అన్నారు. అనంతరం పాఠశాలలోని ఏలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకొనిరావాలి వారు అన్నారు. ముఖ్యంగా మా ప్రభుత్వం విద్యార్థుల కోసం కొద్ది రోజుల క్రితమే డైట్ కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు నారాయణఖేడ్ మండల ఎమ్మార్వో, నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ దారం శంకర్ సెట్, తహేర్ మండల అధ్యక్షులు, గుండె రావు పాటిల్, శంకర్ ముదిరాజ్, కిషన్ నాయక్, అధికారులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల బృందం పాల్గొన్నారు.

## డిండి వసతి గృహాలలో నూతన మెనూ ప్రారంభం



**విశ్వంభర, డిండి:** డిండి మండల కేంద్రంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వసతి గృహాలలో రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు డైట్ 40 శాతం, కాస్మెటిక్ చార్జెస్ 200 శాతం పెంచిన దృష్ట్యా మండల కేంద్రంలోని వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహంలో, ఎస్సీ బాలుర వసతి గృహంలో శనివారం నూతన మెనూ చార్టుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంలో వసతి గృహాల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి తల్లిదండ్రులకు తగిన సూచనలు ఇచ్చారు. బీసీ హాస్టల్లో తహసీల్దార్ అంబటి ఆంజనేయులు మెనూ చార్టును ప్రారంభించి ప్రసంగించారు. అదేవిధంగా ఎస్సీ బాలుర వసతి గృహంలో ఎంపీడీవో వెంకన్న మెను చార్టును ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చారు. హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వము కల్పిస్తున్న వసతులను వినియోగించుకొని చక్కగా చదువుకొని వృద్ధిలోకి రావాలని వారు సూచించారు. నూతన మెనూ ప్రకారం వసతి గృహములోని బాల బాలికలకు, మెరుగైన, నాణ్యమైన భోజనం అందించాలని, కాస్మోటిక్ చార్జీల అందించాలని వార్డెన్లకు అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జీ ఎంపీఓ గోరేటి జంగయ్య, వార్డెన్ నాగరాజు, రిటైర్డ్ టీచర్ వి. శేఖర్ రెడ్డి, హాస్టల్ సిబ్బంది నాగమణి, సుజాత, హుస్సేన్, గోపాల్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 29ని రాష్ట్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలి

**విశ్వంభర, కాటారం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశంలో ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ ఇటీవల తీసుకొచ్చిన జీవో నెంబర్ 29 ని రాష్ట్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలని ఉద్యోగ నియమకాల్లో ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 100 ఉద్యోగాలు ఉంటే 50 ఉద్యోగాలు ఫస్ట్ మెరిట్ లిస్ట్ ద్వారా తీయడం జరుగుతుందని అన్నారు. మిగతా 50 లో ఎస్సీలకు 16 శాతం ఎస్టీలకు 11 శాతం బీసీలకు 25 శాతం పద్ధతుల్లో ఉద్యోగ నియమకాలు నియమించే వారని పేర్కొన్నారు. ప్రస్తుతం జీవో నెంబర్ 29 ని తేవడం ద్వారా మొదటి యాభై లో పదిమంది ఎస్సీలకు ఉద్యోగాలు వచ్చాయి అనుకుంటే, ఆ పది ఉద్యోగాలు వదిలి మిగతా ఆరు ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. మెరిట్ ద్వారా ఉద్యోగం వస్తే ఓపెన్ కాంపిటీషన్లో వదిలేయాలన్నారు. కానీ పదిమంది లెక్కకు తీసుకోవడం వల్ల ఆరుగురు ఎస్సీలను తీసుకొని 16 శాతం కోట అయిపోయిందని అంటున్నారని తెలియజేశారు. దీని వలన మరో పదిమంది దళిత విద్యార్థులకు నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఉద్యోగ నియామకాల్లో అన్యాయం జరుగుతుంది కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునర సమీక్షించి రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా నియామకాలు చేపట్టాలని పీక కిరణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## నేషనల్ లోక్ అదాలత్‌లో 320 కేసులు పరిష్కారం



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని కోర్టు ఆవరణలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జరిగిన నేషనల్ లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నేషనల్ లోక్ అదాలత్ లో వివిధ రకాలైన కేసులు, బ్యాంకు, బీఎస్ఎన్ఎల్, క్రిమినల్, సివిల్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఫ్రీ లిటిగేషన్, అనేక రకాల కేసులు లోకదాలత్ ద్వారా ప్రజలలో వచ్చే లిటిగేషన్స్ 320 పరిష్కారమయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా వచ్చిన క్లైంట్ లకు పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, జినుకల ప్రభాకర్, ఉయ్యాల హనుమంతు గౌడ్, లింగయ్య, సత్తయ్య, మామిడి వెంకటరెడ్డి, శ్రవణ్ కుమార్, బర్ల డేవిడ్, నకిరేకంటి మొగులయ్య, యాదాసు యాదయ్య, రమేష్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మల్లయ్య, కోర్టు సూపరింటెండెంట్లు నారగోని గంగాభవాని, బాలగోని శివరాజు పాల్గొన్నారు.

## డైట్ మెనూ ను ప్రారంభించిన సబ్ కలెక్టర్



**విశ్వంభర, మిర్యాలగూడ:** రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యాలయాలు సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ పట్టణం లో ఎస్ టీ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల అవంతిపురం నందు కామన్ నూతన డైట్ మెనూ ను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ప్రారంభించడం జరిగింది.ఈ క్రమంలో సబ్ కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించిన అనంతరం హాస్టల్ యొక్క పలు అంశాలు ఆహార పదార్థాలు, కిచెన్, హాస్టల్ చుట్టుపక్కల వాతావరణాన్ని, గదుల నిర్వహణను పరిశీలించి శుభ్రంగా, నాన్యమైన ఆహారాన్ని నూతన డైట్ మెనూ ద్వారా విద్యార్థులకు మంచి పౌష్టికాహార పదార్థాలను అందించాలని తెలియజేశారు. విద్యార్థులు వారి తరలిదండ్రులు తో కలిసి ముచ్చటించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేషనల్ లోక్ అదాలత్‌లో 382 కేసులు పరిష్కారం




**విశ్వంభర, ఆమనగల్లు:** మండల కేంద్రంలోని కోర్టు ఆవరణలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జరిగిన నేషనల్ లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ, భారతదేశ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నేషనల్ లోక్ అదాలత్ లో వివిధ రకాలైన కేసులు, బ్యాంకు, బీఎస్ఎన్ఎల్, క్రిమినల్, సివిల్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఫ్రీ లిటిగేషన్, అనేక రకాల కేసులు లోకదాలత్ ద్వారా ప్రజలలో వచ్చే లిటిగేషన్స్ 382 పరిష్కారమయ్యాయని అన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా మొత్తం 113 కేసులు పరిష్కరించుకోవడం జరిగింది. మిగతా కేసులలో ఫైన్ విధించి పరిష్కరించామని జడ్జి తెలిపారు.

## గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని సర్వేల్ గురుకుల పాఠశాలను యాదాద్రి జిల్లా కలెక్టర్ ఎం. హనుమంత్ రావు ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాలలోని తరగతి గదులు, వంటగదులను, బాత్రూమ్ లను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీల ప్రోగ్రాం ని ప్రారంభించారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తే ఉపాధ్యాయులే బాధ్యత వహించాలని అన్నారు. మెను ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు, అనంతరం విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన ఎలా ఉంది అని తెలుసుకొని విద్యార్థులచే కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మండల ఎమ్మార్వో కృష్ణ, ఎంపీడీవో నరసింహ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్

- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ తేజాజ్ నంద్ లాల్



**విశ్వంభర, హుజూర్నగర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా కామన్ డైట్, మెనూ కార్యక్రమాన్ని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, హుజూర్నగర్ పట్టణంలో జిల్లా కలెక్టర్ తేజాజ్ నంద్ లాల్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్టీ, మైనారిటీ ఇతర స్కూల్స్ నందు విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మటిక్ చార్జీలను పెంచడం జరిగిందని, చార్జీలను నాలుగు వారాలకు సంబంధించిన మెనూ కూడా ఈరోజు నుంచి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి రోజు కామన్ డైట్ ప్లాన్ తో పాటు ప్రతిరోజు స్కూల్ కి వచ్చిన సరుకులు బియ్యం, పప్పులు, కూరగాయలు, పాలు, నూనె వంటి వాటిని ఏ విధంగా సైంటిఫిక్ పద్ధతిలో నిలువ చేసుకోవాలో సూచించడం జరిగినదని, అలాగే వంట చేసే పద్ధతిని కూడా తెలుసుకొని ఎంతమందికి ఎంత క్వాంటిటీ వంట చేస్తే సరిపోతుందో తెలుసుకుని వంట చేయాలని, కిచెన్లో వంట చేసేటప్పుడు వంట పాత్రలు ఎలా ఉండాలో సూపర్వైజర్లకు, ప్రిన్సిపాల్ లకు ఆదేశాలు ఇచ్చి రోజువారీగా అమలు చేయడానికి అనేక స్కూల్స్ కాలేజీలలో అమలు చేస్తున్నాం అని చెప్పడానికి పిల్లలు యొక్క తల్లిదండ్రులు ధైర్యం కల్పించడానికి ఈరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఎడ్యుకేషన్ స్టాండర్డ్స్ ఎలా ఉన్నాయో విద్యార్థులకు కూడా అందుకు అనుగుణంగా విద్యా బోధన చేయాలని దానితోపాటు నాలెడ్జ్, స్కిల్ డెవలప్మెంట్, పర్సనాలిటీ కలిగి ఉండాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు శుభ్రంగా ఉండాలంటే బట్టలు, పుస్తకాలు తో పాటు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగినదని, ఉన్నత విద్య ఉంటే భవిష్యత్తులో ముందుకు వెళ్లడం జరుగుతుందని, దేశ భవిష్యత్తు ముందు ముందు యువత చేతిలో ఉంటుందని, కావున ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని, భవిష్యత్తులో ఏమి సాధించాలో దేని మీద ఇంట్రెస్ట్ ఉందో ముందుగానే ప్రణాళిక వేసుకొని అందుకు అనుకూలంగా కృషి చేయాలని, మన ఆలోచన ఎలా ఉండో మన మాటలు కూడా అలా వస్తాయని, రోజువారీ ప్రవర్తన ఎలా ఉంటే మనం నడవడిక కూడ అలాగే ఉంటుందని కలెక్టర్ అన్నారు. రాబోవు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నూటికి నూరు శాతం డిస్టింక్షన్ లో ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ విద్యార్థులను కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనాలు చేసి అందరికి డైట్, మెనూ చేర్పేన పంపు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ రెహానా, స్పెషల్ ఆఫీసర్ ఏ డి ఏ రమేష్ బాబు, ఎమ్మార్వో నాగార్జున రెడ్డి, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ విద్య

**విశ్వంభర, బడంగ్ పేట్:** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యను తీర్చిదిద్దుతున్నట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తెలిపారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ గుర్రంగూడలోని టీజీయంఆర్ఎస్ బాయ్స్ 1 స్కూల్ లో తెలంగాణ ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపు హర్షిస్తూ కామన్ డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల పట్ల సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చొరవకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రవేట పాఠశాలలో విద్యార్థులకు దీటుగా విద్యను అందించడమే కాకుండ పౌష్టికాహారం అందజేయడం అభినందనీయం అని మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచి నాణ్యమైన ఆహార అందజేస్తున్న ప్రభుత్వానికి అందుకు కృషి చేస్తున్న అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ రాజు, డిప్యూటీ మేయర్ ఇబ్రామ్ శేఖర్, కమిషనర్ పి. సరస్వతి, కార్పొరేటర్లు లక్ష్మా రెడ్డి, వంగేటి ప్రభాకర్, సుదర్శన్ రెడ్డి, శంకర్, ఆర్ బి మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ బాలరాజు, సుభాన్, విరకర్త రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను నాశనం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే

**- మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి**



**విశ్వంభర, పెద్ద శంకరంపేట:** నేటి కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో చెలోక్తులతో ప్రజలను మభ్యపెడుతూ పాలన కొనసాగిస్తుందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆరోపించారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుపుతుందని అన్నారు. ముఖ్యంగా నారాయణఖేడ్ అభివృద్ధికి ఎలాంటి కృషి సలపడం లేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నారాయణఖేడ్ నియోజకవర్గంలో విద్యావ్యవస్థ విషయానికి వస్తే కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేసిన 70 సంవత్సరాలు నారాయణఖేడ్ కు ఏ ఒక్క గురుకుల విద్యాలయాన్ని గాని తీసుకొచ్చి పెట్టిన పాపాన పోలేదని, అంతకముందు ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెండు గురుకుల విద్యాలయాలు ఏర్పాటు కాగా మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తాను ఎమ్మెల్యేగా గెలిచాక నారాయణఖేడ్ నియోజకవర్గానికి 8 గురుకుల పాఠశాలను తీసుకువచ్చానని తెలిపారు. మేము తీసుకువచ్చిన గురుకుల పాఠశాలల నిర్వహణ చేతకాక ఇప్పటి వరకు మెస్ చార్జీలు పే చేయక పిల్లలకు సరైన ఆహారం పెట్టక వాళ్ళు ఫుడ్ పాయిజన్ అయి ఆసుపత్రి పాలు అవుతున్న పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గానికి ఐదు మోడల్ స్కూల్ శాంక్షన్ అయితే అప్పటి కాంగ్రెస్ నాయకులు చేతకాన్ని తనం వల్ల రెండు మాత్రమే నిర్మించి మూడు మోడల్ స్కూళ్లను నిర్మింప చేతగాక వాటిని వాపోస్ పంపిన ఘనత వారిది అని అన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన టైంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జూనియర్ కాలేజ్లలో పిల్లలు కింద నేలపైన కూర్చొని చదువుకునేవారని తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత విద్యార్థులు కూర్చోవడానికి బెంచీలను మంజూరు చేయించి తీసుకువచ్చానని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఏ అర్హత ఉందని ఏ ముఖం పెట్టుకొని విద్యా వ్యవస్థ పైన మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ ఎంపీటీసీలు ముజామిల్, శ్రీనివాస్ పటేల్, మాజీ సర్పంచ్ రాజు నాయక్, మాజీ ఉపసర్పంచ్ సిద్దు, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, నాయకులు సురేష్, జ్ఞానేశ్వర్ కురుమ ఉన్నారు.

## కేసీఆర్‌ను మించిన నియంత సీఎం రేవంత్ రెడ్డి

- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి



**విశ్వంభర, చింతపల్లి:** కేసీఆర్ ను మించిన నియంత సీఎం రేవంత్ రెడ్డి అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, స్థానిక సంస్థల ఎన్నికల బీజేపీ జిల్లా ఇంచార్జీ కట్టా సుధాకర్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా పర్యటనలో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారిన ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు. ఏడాది నుండి కాంగ్రెస్ పార్టీ నానుస్తున్న ఫోన్ టాపింగ్ కేసు, కాలేశ్వరం ప్రాజెక్టు అక్రమాలు, విద్యుత్ ఒప్పందాలలో జరిగిన అవకతవకలు, రోడ్ సీజ్ విషయం అక్రమంగా అనుమతులు ఇచ్చిన కారు రేస్ కేస్, ధరణి అక్రమాలు, జన్వాడ ఫామ్ హౌస్ కేసుల్లో ఒక్కటి కూడా ఇప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించలేక పోయిందన్నారు. పైగా కేసీఆర్ కుటుంబంపై ఈగ వాలనివ్వడం లేదన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ భరితెగించి సీఎం రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నా కాంగ్రెస్ పార్టీ ఎందుకు నోరు మెదపడం లేదని కాంగ్రెస్ అధిష్టానం టికెట్లు అమ్ముకున్నట్టే కేసీఆర్ కుటుంబానికి అమ్ముడు పోయిందేమో అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పు చేసిందని ప్రతి రోజు స్పీచులు దించుతూ కాంగ్రెస్ పార్టీ ఓరగబెట్టిందన్నారు. అధికారం కోసం అమలుకు సాధ్యంకాని ఆరు హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచినా ఆరు గ్యారెంటీలు ఇప్పటికి దిక్కులేదు అన్నారు. మూసీ ప్రక్షాళన సుందరీకరణకు లక్ష తొమ్మిది వేల కోట్లు ఎక్కడినుంచి తెచ్చి పెడతారని దాని పూర్తి ప్రయోజనం ఏమిటో ప్రభుత్వానికి ఇంతవరకు క్లారిటీ లేదన్నారు. హైదరాబాద్ కబ్జా చేసిన రియల్టర్ల భరతం పడుతా అని గొప్పలు చెప్పి పేదల గుడిసెలు పీకి హైడ్రా అని డ్రామా చేస్తున్నారని ఇప్పుడు హైడ్రా ఊసు లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు అతి తక్కువ సమయంలో కాంగ్రెస్ పార్టీని చీదరించుకుంటున్నారని హేళన చేశారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీ ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలని బూత్ కమిటీ పూర్తి చేసుకున్న పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు శివర్ల రమేష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలు నాయక్, ఓబీసీ జిల్లా కార్యదర్శి వెన్నం శేఖర్, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్ గౌడ్, రాపర్తి సతీష్ పాల్గొన్నారు.

## కేజీబీవీ స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన



**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట మండలం ఇమాంపేట లోని కస్తూర్బా గాంధీ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల లో స్ప్రెడ్ ఇండియా మరియు సువెన్ ఫార్మా సహకారంతో కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటి ద్వారా ఏడు లక్షల రూపాయల వ్యయంతో జరిగే ప్రహరీ గోడ, ప్లే గ్రౌండ్ నిర్మాణానికి రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్ప్రెడ్ ఇండియా ద్వారా ఇమాంపేట కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు తమ స్వంత ఖర్చులతో పది లక్షల రూపాయల వ్యయంతో పరుపులను అందించామని అన్నారు. స్కూల్ బిల్డింగ్ ప్రహరీ గోడ, ప్లే గ్రౌండ్ నిర్మాణానికి సహకరించిన సువెన్ ఫార్మా యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల నందు అదనపు గదుల నిర్మాణం కోసం ఎస్టిమేషన్ రూపొందించి, అనుమతి కోసం ప్రభుత్వానికి పంపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు షఫి వుల్లా, వెలుగు వెంకన్న, ఎడ్ల గంగా భవాని, నాయకులు ముదిరెడ్డి రమణా రెడ్డి, గట్టు శ్రీనివాస్, జ్యోతి కరుణాకర్, రమేష్ నాయుడు, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, కుంచం అంజయ్య, ధర్మా నాయక్, వల్దాసు దేవేందర్, నిమ్మల వెంకన్న, ఫరూక్, బైరబోయిన శ్రీనివాస్, విద్యాశాఖ అధికారి పూలన్, స్కూల్ స్పెషల్ ఆఫీసర్ నారాయణమ్మ, సువెన్ ఫార్మా ప్రతినిధులు పాల్గొన్నారు.

## డైట్ చార్జీల పెంపు సాహసోపేత నిర్ణయం




**విశ్వంభర, షాద్ నగర్:** ముఖ్యమంత్రి తీసుకున్న డైట్ చార్జీల పెంపు చారిత్రక నిర్ణయం అని కొనియాడారు ప్రిన్సిపాల్ విద్యుల్లత. శనివారం షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం కమ్మదనం సంక్షేమ హాస్టల్లు, గురుకులాలలో కామన్ డైట్ మెనూ, కాస్మోటిక్స్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని డీపీఓ మల్లారెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గురుకులాలు, హాస్టల్లు, పాఠశాలలో విద్యార్థులకు డైట్ మెనూ చార్జీలు, కాస్మోటిక్ పెంచడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతను గుర్తు చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు మంచి నాణ్యమైన పౌష్టికారాన్ని కూడా అందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు సరైన డైట్ చార్జీలు పెంచేందుకు ముఖ్యమంత్రి తీసుకున్న దార్శనిక నిర్ణయానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన డీపీఓ మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీపీఓ మల్లారెడ్డి విద్యార్థుల యొక్క డైట్ ప్రత్యేకతను గురించి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చొరవ తీసుకున్నందుకు మేము ఎంతో సంతోషిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం, మెరుగైన జీవన ప్రమాణాలను గూర్చి తగిన సూచనలను సలహాలను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సందీప్, పంచాయతీ సెక్రెటరీ ఆఫీసర్ జగదీష్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యున్నతికి కామన్ డైట్ అమలు

**- గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**



**విశ్వంభర, వరంగల్:** విద్యార్థుల అభ్యున్నతికి కామన్ డైట్ ను ప్రభుత్వం అమలు చేస్తుందని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. వరంగల్ జిల్లా బల్దియా పరిధి 42వ డివిజన్ లోగల సాంఘిక సంక్షేమ మహిళల గురుకుల డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మేయర్ గుండు సుధారాణి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ రాధిక అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ విద్యార్థులను నైపుణ్య వంతులుగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఇటీవల రాష్ట్ర వ్యాప్తం గా ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలు నెలకొల్పే దిశగా యంగ్ ఇండియా వారి సహకారంతో అధునాతన సౌకర్యాలతో పాఠశాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని, విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడమే ధ్యేయంగా డైట్ చార్జీలతో పాటు కాస్మోటిక్ చార్జీలను కూడా పెంచడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లిదండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో శనివారం వారిని ఆహ్వానించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలసి మేయర్ భోజనం చేశారు. రోజువారి భోజనం బాగుందా లేదా అని విద్యార్థుల కమిటీ ద్వారా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ గుండు చందన పూర్ణచందర్, డీఈఓ జ్ఞానేశ్వర్, వయోజన విద్య డీడీ ధనరాజు, మల్టీజోన్ 1 జోనల్ ఆఫీసర్ అలివేలు, కళాశాల ప్రిన్సిపల్ డా. వీ. రాధిక, వైస్ అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కామన్ డైట్‌ను పరిశీలించిన డా. రాజేంద్ర

**విశ్వంభర, మూసారం బాగ్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి కామన్ డైట్ మెనూ కార్యక్రమానికి మూసరం బాగ్ కాలేజ్ బాయ్స్ హాస్టల్ ను డా. రాజేంద్ర సందర్శించారు. ఈ సందర్భంగా డా. రాజేంద్ర మాట్లాడుతూ విద్యార్థులతో ముఖాముఖిలో మాట్లాడి, హాస్టల్ నీ పరిశీలించారు. హాస్టల్ కిచెన్ నీ పరిశీలించి, హాస్టల్ వార్డెన్ పానుగంటి వెంకటయ్య పర్యవేక్షణలో హాస్టల్ వసతులు బాగున్నాయి అని, మెస్ కూడా బాగుంది అని విద్యార్థులతో మాట్లాడారని తెలిపారు. డాక్టర్ రాజేంద్ర , వార్డెన్ వెంకటయ్య , విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వార్డెన్ వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా పెంచి మంచి పౌష్టికాహారం అందిస్తుందని విద్యార్థులు దీన్ని సద్వినియోగపరచుకొని ఉన్నత స్థాయి ఉద్యోగులుగా ఎదగాలని సమావేశం లో తెలిపారు. వీరితోపాటు తెలంగాణ సమాజ్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వినయ్ విప్లవ్ మాట్లాడుతూ మెస్ చార్జీలు పెంచాలని మేము చేసినా ఉద్యమానికి రాష్ట్ర ప్రభుత్వం పెంచడం చాలా సంతోషకరమైన విషయం అని తెలియజేశారు. దీన్ని సద్వినియోగ పరుచుకొని విద్యార్థులు ఉన్నత ఉద్యోగులుగా ఎదగాలని వినయ్ విప్లవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులు పవన్, సురేష్ , సతీష్, రవి, వేణు, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.





ఇటీవల క్యాన్సర్ వ్యాధి వచ్చిన వ్యక్తికి పూర్తిగా నయం అయ్యేలా చేసిన యశోద హాస్పిటల్ అంకాలజిస్ట్ డా. సోమ శ్రీకాంత్ ను బాధిత కుటుంబ సభ్యులు వారిని సత్కరించి, వారికి బాహుబలి తాలి భోజనం పెట్టి కృతజ్ఞతలు తెలియజేశారు అని డాక్టర్ తెలిపారు.

- విశ్వంభర, సికింద్రాబాద్

## యువతలో గ్రీన్ స్కిల్స్ పెంపొందించడమే టాస్క్ లక్ష్యం

**- సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**విశ్వంభర, ఆమనగల్లు:** న్యూయార్క్ నగరంలో యువ ఆవిష్కర్తల ఇంపాక్ట్ సదస్సు శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సులో తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ 1ఎం1బీ సహకారంతో 1ఎం1బీ గ్రీన్ స్కిల్స్ అకాడమీని ప్రారంభించిందని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ టిహబ్ మరియు టివర్క్స్ ద్వారా రాష్ట్రంలోని కళాశాల యువతలో గ్రీన్ స్కిల్స్ ను వేగవంతం చేయడం లక్ష్యంగా అకాడమి వర్క్స్ చేస్తుందని, 1ఎం1బీ గ్రీన్ స్కిల్స్ అకాడమీలో ఐదు నెలల నాయకత్వ శిక్షణ మరియు సమస్య పరిష్కార నైపుణ్యాల శిక్షణ ఇస్తారని, తెలంగాణ నుండి 200 మంది ఫైనలిస్ట్‌ల నుండి యువ ఆవిష్కర్తలను ఎంపిక చేసి న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో జరిగే 1ఎం1బీ యాక్టివేట్ ఇంపాక్ట్ సమ్మిట్‌కు పంపిస్తారని, 1ఎం1బీ (1 మిలియన్ ఫర్ 1 బాలియన్) అనేది ఐక్యరాజ్యసమితి అంగీకారం పొందిన నాన్‌ప్రాఫిట్ సంస్థ, యువకులను భవిష్యత్తుకు సిద్ధపరిచి సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలు నేర్పించడం దీని లక్ష్యమని, 2014లో 1ఎం1బీ ను స్థాపించబడింది, ఐక్యరాజ్యసమితి ఆర్థిక మరియు సామాజిక సభ (ECOSOC)కు దీనికి ప్రత్యేక సలహాదారు స్థాయి ఉందని తెలియజేశారు. ఈసందర్భంగా తమ పిల్లల్లో సమర్ధత ను గుర్తించి గ్లోబల్ స్టేజ్ వరకు తీసుకెళ్లేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు నిబద్ధత, ఐటీఈ అండ్ సీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ మరియు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రోత్సాహం పట్ల యువ ఆవిష్కర్తల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



మన్నెగూడ లోని బీఎంఆర్ సార్ధ కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఓ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి తదితరులు.

- విశ్వంభర, మీర్ పేట్

## మిర్యాలగూడ ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు



**విశ్వంభర, మిర్యాలగూడ:** మిర్యాలగూడ మండలంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరిగినది. మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ మల్లికార్జున ఆగ్రో కెమికల్స్, నల్లగొండ ఆగ్రోస్ లిమిటెడ్, మిర్యాలగూడ రైతు మిత్ర ఫర్టిలైజర్ పెస్టిసిడ్స్ అండ్ సీడ్స్ మిర్యాలగూడ, షాపులలో తనిఖీలు నిర్వహించి నమూనాలను తగు పరీక్ష నిమిత్తం ల్యాబ్ కు పంపడమైనది. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ శ్రవణ్ మాట్లాడుతూ ఫర్టిలైజర్ దుకాణదారులు నాణ్యమైన ఎరువులను ఎమ్మార్పీ ధరల కంటే ఒకవేళ అమ్మినట్లయితే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మునుగోడు సహాయ వ్యవసాయ అధికారి వేణుగోపాల్ ఏడీఏ, కేతేపల్లి మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం, మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి డి సైదా, ఏఈఓ షఫీ పాల్గొన్నారని మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

# ఈ నాలుగు రాష్ట్రాల్లోనూ అత్యధిక రోడ్డు ప్రమాదాలు..!

**వెల్లడించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ**

**ఢిల్లీః** రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే దేశంలోని నాలుగు రాష్ట్రాల వివరాలను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో గడ్కరీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఏటా 1,78,000 మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వీరిలో 60 శాతం మంది 1834 ఏళ్ల మధ్య వయస్కులేనని తెలిపారు. 2024 చివరి నాటికి ప్రమాదాలు, మరణాలు 50 శాతం తగ్గుతాయని తాను చెప్పానన్నారు. ప్రమాదాల సంఖ్య తగ్గింపు విషయాన్ని పక్కనపెడితే.. పెరిగిందన్న విషయం ఒప్పుకోవడంలో తనకు ఎలాంటి సందేహం లేదన్నారు. ప్రభుత్వం తరపున ఎంత చేసినా ఇప్పటికీ చాలా మంది ప్రజలు చట్టానికి భయపడడం లేదన్నారు. అత్యధిక రోడ్డు ప్రమాదాలు నమోదవుతున్న రాష్ట్రాల్లో ఉత్తర ప్రదేశ్ ముందున్నది. ఉత్తరప్రదేశ్‌లో 23,652, తమిళనాడులో 18,347, మహారాష్ట్రలో 15,366, మధ్యప్రదేశ్‌లో 13,798 ప్రమాదాలు జరిగాయన్నారు.దేశ రాజధాని ఢిల్లీలో 1,457 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని.. ఆ తర్వాత బెంగళూరులో 915 మంది, జైపూర్‌లో 850 మృతి చెందారన్నారు. ప్రమాదాల్లో ఇంత మంది చనిపోతున్నాయని చట్టానికి ఎవరూ పడడం లేదంటూ ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. కొందరు హెల్మెట్ ధరించడం లేదని.. కొందరు ట్రాఫిక్‌లో సిగ్నల్స్‌ని ఉల్లంఘిస్తున్నారని లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమసయంలో వివరించారు. భారతదేశంలో బస్సు బాడీలను తయారు చేయడంలో అంతర్జాతీయ ప్రమాణాలను పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. బస్సుల్లో కిటికీలకు దగ్గరలో సుత్తి ఉండాలని.. ప్రమాదం జరిగిన సమయంలో సులువుగా బయటపడవచ్చన్నారు. అంతర్జాతీయ సదస్సులకు హాజరయ్యేందుకు వెళ్లినప్పుడల్లా భారత్‌లో రోడ్డు భద్రతా వ్యవస్థ గురించి మాట్లాడేందుకు ఇబ్బందికరంగా ఉంటుందని.. తలెత్తుకునే పరిస్థితి లేదని.. ముఖాన్ని దాచుకునే ప్రయత్నం చేస్తున్నానన్నారు. కొద్దిరోజుల కిందట కుటుంబం సైతం ప్రమాదం బారినపడ్డామని.. దేవుడి దయతో బతికి బయటపడ్డామన్నారు.



## విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**విశ్వంభర, పటాన్ చేరు:** ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.పటాన్ చేరు డివిజన్ పరిధిలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల పాఠశాలలో ఏర్పాటు చేసిన నూతన డైట్ మెనూ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అనంతరం మొట్టమొదటిసారి కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. ప్రభుత్వం ఆశించిన విధంగా ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యను అభ్యసించాలని కోరారు. ప్రతి ఏటా ఒక్కో విద్యార్థిపై లక్ష రూపాయల పైగా ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా గురుకుల పాఠశాలను ప్రభుత్వం బలోపేతం చేస్తూందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవూజ, పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దత్త జయంతి వేడుకలు

**స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, హోమం నిర్వహించిన భక్తులు**



**విశ్వంభర, పెద్ద శంకరంపేట:** దత్త జయంతి పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని మాణిక్య ప్రభు దేవాలయంలో, సంతోషిమాత ఆలయంలో శనివారం దత్త జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాణిక్యప్రభు మందిరంలో వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు హోమం నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఆలయ అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందించిన అన్నారం సత్యనారాయణ, ఆర్ ఎం దశరథ్ లను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు, మెమెంటోలతో చిరు సన్మానం చేశారు. ఆలయాన్ని వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు, అధిక సంఖ్యలో మహిళలు, చిన్నారులు, పెద్దలు, ప్రజలు, ఆలయ కమిటీ బాధ్యులు గాండ్ల సర్వేశ్వర్, దయానంద్, పల్లెబోయిన పున్నయ్య, రవివర్మ, కాంతం, నరసింహ చారి, సీతారామారావు దేశ్పాండే పాల్గొన్నారు.

## న్యూ కామన్ మెనూను ప్రారంభించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్



**విశ్వంభర, త్రిపురారం:** రాష్ట్ర ప్రభుత్వం గురుకుల, సోషల్ వెల్ఫేర్ విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమంలో భాగంగా త్రిపురారం మిని గురుకులం నందు న్యూ కామన్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి. శ్రీదేవి విచ్చేసారు. డైట్ అండ్ కాస్మెటిక్ చార్జీలు గత 2017 న ఇచ్చిన విధంగా నేటి వరకు అమలవుతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలనే సంకల్పంతో డైట్ 40 శాతం, కాస్మెటిక్ చార్జెస్ 200 శాతం పెంచడం జరిగింది. నేటి కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి. శ్రీదేవి కామన్ న్యూ కామన్ మెనూను ఆవిష్కరించారు. అలాగే హ్యాండ్ బుక్ ఫర్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమానికి విద్యార్థినులు వారి తల్లిదండ్రులు హాజరు కాగా విద్యార్థినులకు వివిధ సాంస్కృతిక మరియు క్విజ్ ప్రోగ్రామ్ లు నిర్వహించి బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల హెడ్మాస్టర్ భారతి, ఎం.ఈ.ఓ రవి నాయక్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏడాది పాలనలో మీరు సాధించిన ఘనత ఇదే..

**- రేవంత్‌పై హరీశ్‌రావు సెటైర్లు**



**విశ్వంభర, హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని సర్కారుపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు గుప్పించారు. 14 రోజులు గడిచినా జీతాలు ఇవ్వకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకటో తేదీ నాడే ఉద్యోగులకు జీతాలు అంటూ రేవంత్‌రెడ్డి గప్పాలు కొట్టారన్నారు. డిసెంబర్‌లో 14వ తేదీ వచ్చినా 39,568 మంది అంగన్‌వాడీ టీచర్లలు, ఆయాలు జీతాలు రాక ఆవేదన చెందుతున్న పరిస్థితి ఉందన్నారు. పది నెలలుగా అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దెలు కూడా చెల్లించని దుస్థితి నెలకొందన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో రేవంత్ సర్కారు సాధించిన ఘనత ఇదేనన్నారు.విశ్రాంత ఉపాధ్యాయులను, ఉద్యోగులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. హైకోర్టు ఉత్తర్వులు ఉంటే తప్ప హక్కుగా రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా వారిని, వారి కుటుంబాలను క్షోభకు గురి చేస్తున్నావంటూ మండిపడ్డారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఇలా లక్షల మంది సకాలంలో జీతాలు రాక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నట్లు చేస్తున్న డబ్బా ప్రచారాన్ని ఇకనైనా ఆపాలని.. ఉద్యోగులందరికీ సకాలంలో జీతాలు చెల్లించి మాట నిలుపుకోవాలని హితవు పలికారు.

## నందిని సిధారెడ్డి తెగువ..
## తెలంగాణ అస్థిత్వ పరిరక్షణలో ఓ మైలురాయి : కేటీఆర్



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ సాహితీ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన కవి, రచయిత నందిని సిధారెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామరావు మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రూ.కోటి నగదు పారితోషకం, ప్లాట్‌ను తిరస్కరించడం తెలంగాణ అస్థిత్వ పరిరక్షణలో ఓ మైలురాయిగా నిలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ అస్థిత్వ పరిరక్షణలో సిధారెడ్డి చూపిన నిబద్ధత, తెగువ తెలంగాణ చరిత్రలో చిరకాలం నిలిచి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన నిర్ణయంపై కేటీఆర్ ప్రశంసలు కురిపించారు. అల్వాల్‌లోని నివాసంలో జరిగిన సమావేశంలో కేటీఆర్, సిధారెడ్డితో ఉద్యమకాల స్మృతులను నెమరేసుకున్నారు. ప్రభుత్వమే తెలంగాణ అస్థిత్వంపై కుట్రలు చేస్తున్న ఈ తరుణంలో తెలంగాణ సమాజానికి నందిని సిధారెడ్డి గట్టి సందేశం పంపారన్నారు.తెలంగాణ బిడ్డలు తమ అస్థిత్వాన్ని కాపాడుకోవడానికి ఎన్ని త్యాగాలకైనా వెనుకాడరనే.. సిధారెడ్డి ఈ ధైర్యవంతమైన నిర్ణయం సమాజానికి గొప్ప సందేశం ఇచ్చిందని కేటీఆర్ అన్నారు. సమావేశంలో తెలంగాణపై ప్రస్తుతం జరుగుతున్న అస్థిత్వ దాడులపై చర్చ జరిగింది. ఇప్పుడు ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండి తమ హక్కులను రక్షించుకోవాల్సిన, అవసరం ఉందని, తెలంగాణ సమాజం మరోసారి ఐక్యంగా పోరాడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడంలో కవులు, కళాకారులు ఎప్పుడూ ముందుంటారని కేటీఆర్ అన్నారు. నందిని సిధారెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడిన కేటీఆర్, వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. నందిని సిధారెడ్డి తాను రాసిన కొన్ని పుస్తకాలను కేటీఆర్‌కు అందించారు. సమావేశంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్, దేవి ప్రసాద్, దాసోజు శ్రవణ్ పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి అజ్ఞానానికి
## ప్రభుత్వ ఉద్యోగి సంజీవరెడ్డి బలిపశువైండు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**విశ్వంభర, హైదరాబాద్:** రేవంత్ రెడ్డి అజ్ఞానానికి, అరాచకానికి మరో ప్రభుత్వ ఉద్యోగి సంజీవరెడ్డి బలిపశువైండని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రైతులకు బేడీలు వేసిన అమానవీయ సంఘటనలో సంబంధం లేని సంగారెడ్డి జైలు సూపరింటెండెంట్ సంజీవ రెడ్డిని అకారణంగా సస్పెండ్ చేశారని ఆయన విమర్శించారు. బేడీలు జైలు అధికారులు వేయరని.. ఆర్మడ్ రిజర్వ్ పోలీసులే వేస్తారు అన్న కామన్ సెన్స్ కూడా లేదు ఈ ప్రభుత్వానికి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ సంగారెడ్డి జైలుకు లగచర్ల రైలును పరామర్శించడానికి వెళ్తే.. సంజీవరెడ్డి సెల్యూట్ చేసిండని ఎవరో సీఎం చెప్పిండ్రంట!.. దాంతో ఆయనను పగబట్టిండని ఆరోపించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యేకు సెల్యూట్ చేయొద్దా? అంటూ ప్రశ్నించారు. నిజానికి ఈ విషయంలో సస్పెండ్ చేయాల్సింది ప్రస్తుత కొడంగల్ ఎమ్మెల్యే, హోంమంత్రి, సీయం రేవంత్ రెడ్డినేనన్నారు.లగచర్ల రైతుల భూములను బలవంతంగా గుంజుకునే కుట్ర చేసిందెవరు..? తన చేతికి మన్ను అంటకుండా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను, ఇతర అధికారులను రైతుల మీదికి ఉసిగొల్పింది రేవంతేనన్నారు. పోలీసుల ను కొడంగల్ రైతుల మీదకి పంపించి వాళ్లను జైల్లో వేయించిన హోం మంత్రి ఎవరు? తన ప్రజలకోసం పోరాడుతున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిని రైతులను అక్రమంగా నెల రోజుల నుండి జైలులో నిర్బంధించింది ఎవరు? నరేందర్ రెడ్డికి బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నదెవరు? తెలంగాణలో ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న ప్రతి పక్షాలపై రోజూ అక్రమ కేసులు పెడుతున్నదెవరు? అంటూ ఆయన నిలదీశారు. కొండారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ సాయి రెడ్డి ఆత్మహత్య కేసులో నిందితులైన ఎనుముల బ్రదర్స్‌ను కాపాడుతున్నది రేవంతేనని స్పష్టం చేశారు. ఇప్పుడు ఎవరిని సస్పెండ్ చేయాలి..? జైలర్ సంజీవరెడ్డినా..? జనకంటక రేవంత్ రెడ్డినా? అంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు.

## నీతీశ్‌కు బాధ్యతలు అప్పగించి ఉంటే
## ఇండియా కూటమిలోనే ఉండేవారు: ఒమర్





**ఢిల్లీ:** ఎన్నికల ముందు ఇండియా కూటమికి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్‌ను కన్వీనర్ చేసేందుకు ప్రయత్నాలు జరిగాయని జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఒకవేళ ఆయనకే నాయకత్వ బాధ్యతలు అప్పగించి ఉంటే ఆయన ఇండియా కూటమిలోనే కొనసాగి ఉండేవారని పేర్కొన్నారు. 'ఆజ్ తక్' ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ఇండియా కూటమిలో కాంగ్రెస్ నాయకత్వంపై వ్యక్తమవుతున్న భిన్నాభిప్రాయాలపైనా ఒమర్ అబ్దుల్లా స్పందించారు. పెద్దన్న బాధ్యత తీసుకోవడంతోపాటు దానికి కాంగ్రెస్ పార్టీ సార్థకత చేకూర్చాలని పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా ఆ పార్టీకి ప్రాతినిధ్యం ఉందని, పార్లమెంట్‌లో అతిపెద్ద పార్టీగా ఉందని గుర్తు చేశారు. ప్రతిపక్షాల్లోని ఏ ఇతర పార్టీకి గుర్తింపు లేదన్నారు. అయితే, నాయకత్వ హోదాలో ఉన్న పార్టీ తగిన రీతిలో స్పందించడం లేదనేదే కూటమి పార్టీల్లో అసహనానికి కారణమని పేర్కొన్నారు.

కూటమిని నడపడంలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ సమర్థంగా వ్యవహరించారని ఒమర్ కొనియాడారు. ఇండియా కూటమి ఏర్పటులో ఆమె పాత్ర కీలకమని వ్యాఖ్యానించారు. అయితే, ఇండియా కూటమికి నాయకత్వం వహించడానికి మమతా బెనర్జీ ముందుకు రావడం, దానికి లాలూ, శరద్ పవార్ వంటి నేతలు మద్దతు పలకడంపై స్పందిస్తూ.. పార్టీల మధ్య పొరపొచ్చాలు సహజమన్నారు. ఇలాంటి చిన్న చిన్న సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటే.. వివాదాలు ముదరవని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పనితీరునూ ఆయన తప్పుబట్టారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్‌కు 41 సీట్లు రాగా.. కాంగ్రెస్‌కు ఆరు సీట్లు మాత్రమే వచ్చాయి. ఈ క్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం

**నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



**విశ్వంభర, పెద్ద శంకరంపేట:** ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందేలా కృషి చేస్తాని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల పరిధిలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. కంగ్టి మండల ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో మండల పరిధలోని పలు గ్రామలకు చెందిన మొత్తం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 37 చెక్కులను, సీఎం ఆర్ఎస్ 49 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు పార్టీలకతీతంగా ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అందిస్తామన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 2 సంవత్సరాల నుండి 3 సంవత్సరాల వరకు కళ్యాణ లక్ష్మి చెక్కులు, షాది ముబారక్ చెక్కులను కాంగ్రెస్ వారు అని తెలిస్తే చాలు వారికి చెక్కులను ఇవ్వకుండా వారికి ఇబ్బందుల కలిగించేవారుని తెలిపారు. గత బీఆర్ఎస్ నాయకుల లాగా వ్యవహరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి వివాహం జరిగిన 5 నుడి 6 నెలల లోపు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు చేరే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు. ప్రతి ఒక్కరికి ప్రజా ప్రభుత్వంలో పార్టీతో సంబంధం లేకుండా ప్రతి పథకం అందే విధంగా కృషి చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఉన్నతాధికారులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితర మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

**ఆర్జీ కర్ మాజీ ప్రిన్సిపాల్‌కు బెయిల్‌పై..**

## కోల్‌కతాలో నిరసనలు



**కోల్‌కతా:** లేడీ డాక్టర్ హత్యాచారం కేసులో ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌కు బెయిల్‌పై కోల్‌కతాలో నిరసనలు వెల్లువెత్తాయి. బాధిత ట్రైనీ డాక్టర్ తల్లిదండ్రులు, పలు వైద్య సంఘాలు, రాజకీయ పార్టీలు శనివారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 'సీబీఐ ఏం ప్లాన్ చేస్తుందో మాకు తెలియదు. అయినప్పటికీ మేం ఆశ కోల్పోవడం లేదు. న్యాయం కోసం చివరి వరకు పోరాడుతాం. న్యాయ పోరాటం, వీధుల్లో పోరాటం కొనసాగుతాయి' అని బాధితురాలి తండ్రి అన్నారు.కాగా, పశ్చిమ బెంగాల్ జూనియర్ డాక్టర్స్ ఫ్రంట్ (డబ్ల్యూబీజేడీఎఫ్) శనివారం మధ్యాహ్నం కరుణామోయి నుంచి సాల్ట్ లేక్‌లోని సీబీఐ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించింది. సందీప్ ఘోష్‌కు బెయిల్ మంజూరు చేయడంపై జూనియర్ డాక్టర్లు మండిపడ్డారు. 'ఇవాళ ఘోష్ వంటి వ్యక్తులకు బెయిల్ మంజూరు చేశారు. రేపు ప్రసిద్ధ వైద్య కాలేజీలో తిరిగి నియమిస్తారు. మాకు న్యాయం జరిగే వరకు రోడ్లపైనే ఉంటాం. సీబీఐపై మాకు నమ్మకం ఉంది, కానీ ఆ సంస్థ ఏం చేస్తోంది?' అని ఆందోళన వ్యక్తం చేశారు.మరోవైపు కాంగ్రెస్, వామపక్ష అనుబంధ విద్యార్థి సంఘాలు కూడా పలు చోట్ల నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. సందీప్ ఘోష్‌కు బెయిల్ మంజూరు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 90 రోజుల వ్యవధిలో చార్జిషీట్ దాఖలు చేయడంలో సీబీఐ విఫలమైందని ఆరోపించారు.

**అసలు విషయాలు మాట్లాడటం**

## బీజేపీకి ఇష్టం లేదు : ప్రియాంకాగాంధీ



**ఢిల్లీ:** పార్లమెంట్‌లో అసలైన అంశాలు లేవనెత్తడం ఎన్డీఏ సర్కారు ఇష్టం లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి, ప్రియాంకాగాంధీ వాద్రా విమర్శించారు. శుక్రవారం లోక్‌సభలో చేసిన తొలి ప్రసంగంలోనే ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆమె.. శనివారం మరోసారి కేంద్ర సర్కారు వైఖరిని తప్పుపట్టారు. నిజాలు మాట్లాడితే కేంద్రానికి నచ్చడం లేదని అన్నారు. శుక్రవారం లోక్‌సభలో తాను చేసిన ప్రసంగం నుంచి అదానీ అనే పదాన్ని తొలగించారని ప్రియాంకాగాంధీ ఆరోపించారు. ఆ పదాన్ని ఎందుకు తొలగించాల్సి వచ్చిందని ఆమె ప్రశ్నించారు. అదానీ అనే పదం ఏమైనా అన్‌పార్లమెంటరీ పదమా..? అని ప్రియాంకా ఫైర్ అయ్యారు. వాళ్లు పార్లమెంటులో ఎవరి పేరైనా ఎత్తువచ్చు, కానీ తాము మాత్రం అదానీ పేరు ఎత్తకూడదా..? అని మండిపడ్డారు. బీజేపీ నేతలు తరచూ నెహ్రూ, ఇందిర, రాజీవ్ పేర్లు ప్రస్తావించడంపై ఆమె ఈ విధంగా స్పందించారు.

## మెరుగైన విద్య అందించడమే మా లక్ష్యం

**- ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్**

**విశ్వంభర, మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన డైట్ చార్జీలు 40 శాతం మరియు కాస్మాటిక్ చార్జీలు 200 శాతం పెంచిన సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో సందర్శించి డైట్ అండ్ కాస్మాటిక్ నూతన మెనూ ను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా బీఎల్ఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలు, గురుకులాలలో ఉండే విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలి అనే ఉద్దేశంతో వారు ఆరోగ్యంగా ఉంటేనే మంచిగా చదువుతారు అనే లక్ష్యంతో మన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైట్ మరియు కాస్మాటిక్ చార్జీలు పెంచారని అన్నారు. గతంలో 2008 తర్వాత మళ్ళీ ఈ ప్రజా ప్రభుత్వంలో విద్యార్థులకు అండగా ఉండే నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఈ విద్యార్థులను అందరినీ భవిషత్తు భావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలి అనే లక్ష్యంతో పనిచేస్తూ నేడు తెలంగాణ లోని 119 నియోజకవర్గాలలో నూతన మెనూ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. విద్యార్థులు అందరూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ మంచిగా చదువుకొని మన ఊరికి మన ప్రభుత్వానికి కీర్తిని పెంచాలి అని అన్నారు. విద్యార్థులకు నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్స్ విషయంలో ఎలాంటి అవసరాలు ఉన్నా నాకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# నేను ఎక్కడికీ పారిపోలేదు..

## అజ్ఞాతం వార్తలపై స్పందించిన మోహన్‌బాబు

**విశ్వంభర, హైదరాబాద్:** మంచు మోహన్ బాబు అజ్ఞాతం లోకి వెళ్లిపోయారంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. జర్నలిస్టుపై దాడి ఘటనకు సంబంధించి హత్యాయత్నం కేసులో స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసేందుకు పోలీసులు ప్రయత్నించగా మోహన్ బాబు కనిపించలేదని సదరు కథనాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో అజ్ఞాతం వార్తలపై మోహన్ బాబు స్పందించారు. తాను ఎక్కడికీ పారిపోలేదని.. ఇంట్లోనే వైద్య సంరక్షణలో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.'నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నా ముందస్తు బెయిల్ తిరస్కరించినట్లు వార్తలు వస్తున్నాయి. అందులో ఎలాంటి నిజం లేదు. నేను ఎక్కడికీ పారిపోలేదు. ప్రస్తుతం ఇంట్లో వైద్య సంరక్షణలో ఉన్నాను. వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు వార్తలు రాయొద్దని మీడియాను కోరుతున్నాను' అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.

కాగా, జల్‌పల్లిలో ఉన్న తన నివాసంలో జర్నలిస్టుపై దాడి ఘటనకు సంబంధించి మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదైన విషయం తెలిసిందే. దీంతో ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని.. అయితే



ఆయన ఎక్కడా కనిపించడం లేదని ఉదయం నుంచి వార్తలు వస్తున్నాయి. నిన్నటి నుంచి మోహన్‌బాబు కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నట్లు ప్రచారం జరిగింది. ఈ కేసులో ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మోహన్ బాబు అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించిందని.. దీంతో మోహన్ బాబు అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు వార్తలు వచ్చాయి.

### మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు..

మంగళవారం రాత్రి జల్‌పల్లిలో ఉన్న తన నివాసంలో జర్నలిస్టుపై దాడి ఘటనకు సంబంధించి ఆయనపై పహాడీ షరీఫ్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో మొదట మోహన్ బాబుపై 118(1) బీఎన్ఎస్ సెక్షన్ కింద కేసు నమోదయ్యింది. అనంతరం లీగల్ ఒపీనియన్ తీసుకున్న పహాడీ షరీఫ్ పోలీసులు గురువారం నాడు 109 సెక్షన్ కింద హత్యాయత్నం కేసు నమోదు చేశారు.

అయితే ఈ కేసుకు సంబంధించి హైకోర్టులో మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేసిన విషయం తెలిసిందే. పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా ఆదేశాలు ఇవ్వాలని ఈ పిటిషన్‌లో పేర్కొన్నాడు. కాగా.. ఈ పిటిషన్‌ను శుక్రవారం విచారించిన ధర్మాసనం పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలన్న మోహన్ బాబు అభ్యర్థనను తిరస్కరించింది. అలాగే ఈ పిటిషన్‌కు సంబంధించి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## కేంద్రంలో ప్రభుత్వాన్ని రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి

**- అఖిలేష్ యాదవ్**

**న్యూఢిల్లీ:** జమిలి ఎన్నికలకు సంబంధించిన 'ఒక దేశం, ఒకే ఎన్నిక' బిల్లు ప్రతిపాదనపై సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మండిపడ్డారు. ఇంత హడావిడి చేస్తున్న ప్రధాని మోదీ కేంద్రంలో ప్రభుత్వాన్ని రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. శనివారం పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చర్చ జరిగింది. ప్రధాని మోదీ హాజరై ఈ చర్చలో పాల్గొని ప్రసంగించారు.కాగా, అఖిలేష్ యాదవ్ ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై మండిపడ్డారు. 'ఈ నివేదికలో 2,000 పేజీలు ఉంటాయని నేను అనుకుంటున్నా. నివేదిక ఏమిటో కూడా మాకు తెలియదు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' తీసుకురావడానికి వారు ఇంత హడావిడి చేస్తున్నారు. ప్రధాని మోడీ ఇవాళ (పార్లమెంట్‌కు) వస్తున్నారు. ప్రభుత్వాన్ని ఆయన రద్దు చేయాలి. రాజ్యాంగంపై చర్చ జరుగుతున్నప్పుడు ఇదే మంచి సమయం. మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి' అని మీడియాతో అన్నారు.



## మన మాటలు, చేతలు మాతృభూమిని తక్కువ చేసేలా ఉండకూడదు: కిరణ్ రిజిజు



**ఢిల్లీ:** భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్‌సభలో రెండోరోజు ప్రత్యేక చర్చ జరుగుతోంది. ఇందులో కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చర్చను ప్రారంభించారు. ఈసందర్భంగా భారత్‌లోని మైనారిటీలకు న్యాయపరమైన రక్షణ లభిస్తోందన్నారు. 'మన మాటలు, చేతలు ప్రపంచం ముందు భారత్‌ను తక్కువ చేసి చూపేలా ఉండకూడదు. మన దేశంలో మైనారిటీలకు న్యాయపరమైన రక్షణతో పాటు వారి నమ్మకాలను కాపాడే చట్టాలున్నాయని, కాంగ్రెస్‌తో పాటు అనేక ప్రభుత్వాలు వారి సంక్షేమం కోసం కృషి చేశాయి' అని తెలిపారు.

రిపోర్టర్స్ కావలెను V3 NEWS లక్ష్యం సమాజహితం తెలుగు దినపత్రిక విశ్వంభర అక్షరం సాక్షిగా...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాల వారిగా
V3 న్యూస్ ఛానల్ & విశ్వంభర తెలుగు దిన పత్రికలో
పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్స్,
కెమెరామెన్స్, సబ్-ఎడిటర్లు, మార్కెటింగ్ ఎక్జిక్యూటివ్స్ కావలెను.
Wanted Reporters & Marketing Executives
Contact: 9441222429 | 8885402108

## ఇబ్బందులు రాకుండా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ చేపడతాం: సీఎం రేవంత్



**విశ్వంభర, హైదరాబాద్:** ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ అనుకూలమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన గ్లోబల్ మాదిగ డే2024 కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల డిక్లరేషన్ ద్వారా ఎస్సీ వర్గీకరణపై పార్టీ వైఖరిని ఖర్గే వెల్లడించారని సీఎం గుర్తు చేశారు. ''ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పులో మా ప్రభుత్వం కీలకపాత్ర పోషించింది. వారం రోజుల్లో ఎస్సీ వర్గీకరణపై షమీమ్ అక్తర్ కమిషన్ నివేదిక వచ్చే అవకాశముంది. ఇబ్బందులు రాకుండా వర్గీకరణ ప్రక్రియ చేపడతాం. రాజకీయ, అధికార నియామకాల్లో మాదిగలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. చరిత్రలో తొలిసారి ఓయూ వీసీగా మాదిగ వర్గానికి చెందిన వ్యక్తిని నియమించాం'' అని సీఎం వివరించారు.

## ఎన్టీఆర్‌కు భారతరత్న సాధిస్తాం

**- సీఎం చంద్రబాబు**

**విశ్వంభర, విజయవాడ:** పాత్రకు ప్రాణం పోసిన ఏకైక నటుడు .. ఎన్టీఆర్ అని సీఎం చంద్రబాబు కొనియాడారు. విజయవాడలోని పోరంకిలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాల్లో చంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని 'తారక రామం అన్నగారి అంతరంగం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ''ఎన్టీఆర్ 300 చిత్రాల్లో నటించారు. ప్రతి పాత్రలో జీవించారు. ఆయనలా వైవిధ్యమైన పాత్రలు పోషించిన నటుడు మరొకరు లేరు. ఎన్టీఆర్ రూపంలో మనం దేవుడిని చూస్తున్నాం. అన్ని రకాల పాత్రలు పోషించి ప్రజలను మెప్పించారు. పరిశోధన చేసి మరీ వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీనాథుడు పాత్రలు పోషించారు'' అని గుర్తు చేశారు. తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ చిరస్థాయిగా ఉంటుందని తెలిపారు.

''తెలుగు జాతి ఆత్మగౌరవం, పౌరుషం అంటే గుర్తొచ్చేది ఎన్టీఆర్. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభిస్తే ఇప్పటి వరకు 73లక్షల మంది సభ్యత్వం తీసుకున్నారు. జాతీయ భావాలతో ప్రాంతీయ పార్టీని నడిపిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. రాయలసీమలో కరువు, దివిసీమలో తుపాను వచ్చినప్పుడు.. జోలిపట్టి విరాళాలు సేకరించారు. సమాజమే దేవాలయం.. పేదలే దేవుళ్లని చెప్పారు.



ఎన్టీఆర్ స్ఫూర్తితో.. పేదరికం లేని సమాజం కోసం కృషి చేస్తున్నాం. స్వర్ణాంధ్ర2047 విజన్‌ డాక్యుమెంట్ విడుదల చేశాం. స్వర్ణాంధ్రప్రదేశ్ మన కల. అది సాధించే శక్తి మనదగ్గర ఉంది. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వడమంటే తెలుగు జాతిని గౌరవించడం. ఆయనకు భారతరత్న ఇచ్చే వరకు పోరాడుతాం.. సాధిస్తాం'' అని చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సినీనటి జయప్రద, నిర్మాతలు సురేష్‌బాబు, ఆదిశేషగిరిరావు, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## పార్లమెంటును తవ్వి ఏదన్నా దొరికితే అది నాదేనా?: అసదుద్దీన్ ఒవైసీ

**న్యూఢిల్లీ:** మతపరమైన కట్టడాలను సర్వే చేయాలనీ, కూల్చివేయాలన్న వాదనలపై ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంటును తవ్వి ఏదన్నా దొరికితే అది నాదే అవుతుందా? అని ప్రశ్నించారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం లోక్‌సభలో జరిగిన చర్చలో ఒవైసీ మాట్లాడారు. '500 ఏళ్ల క్రితం మసీదు ఉండేదా? అని నన్ను అడుగుతున్నారు. పార్లమెంటును తవ్వి ఏదైనా దొరికితే అది నాది అవుతుందా?' అని నిలదీశారు. ఈ సందర్భంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, దాని నిబంధనలను ఆయన ప్రస్తావించారు. అలాగే మతాలకు సంబంధించిన పలు ఆర్టికల్స్‌ను గుర్తు చేశారు.కాగా, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్తులను లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. 'ఆర్టికల్ 26 చదవండి. మతపరమైన, ధార్మిక ప్రయోజనాల కోసం సంస్థలను స్థాపించే, నిర్వహించే హక్కును మతపరమైన వారికి ఈ ఆర్టికల్ ఇస్తుంది. వక్ఫ్‌కు రాజ్యాంగంతో సంబంధం లేదని ప్రధానమంత్రి చెప్పారు. ప్రధానమంత్రికి ఎవరు బోధిస్తున్నారు? ఆర్టికల్ 26 చదివేలా చేయండి అన్నారు.

**ఎంపీ రవిచంద్ర సమీప బంధువు**

## నర్సయ్య కుటుంబ సభ్యులకు పరామర్శ



**విశ్వంభర, భూపాలపల్లి:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సమీప బంధువు స్వర్గీయ కటంగూరి నర్సయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం దమ్మన్నపేటకు చెందిన తపాల శాఖ రిటైర్డ్ ఉద్యోగి ఎంపీ రవిచంద్ర సమీప బంధువు నర్సయ్య ఈనెల 10 న స్వర్గస్తులయ్యారు. కాగా, ఎంపీ రవిచంద్ర శనివారం దమ్మన్నపేటలోని నర్సయ్య నివాసానికి విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలుచల్లి నివాళులర్పించారు.నర్సయ్య సతీమణి కమలమ్మ, కుమారులు రవీందర్, సురేందర్, సుధాకర్, కూతుళ్లు నిర్మల, సుజాత, వారి కుటుంబ సభ్యులను ఎంపీ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**తెలుగు భాష అంతరిస్తే..**

## తెలుగుజాతి అంతరిస్తుంది: జస్టిస్ ఎన్వీ రమణ

**విశ్వంభర, కడప:** తెలుగుభాష అంతరిస్తే.. తెలుగుజాతి అంతరిస్తుందని మాజీ సీజేఐ జస్టిస్ ఎన్.వి.రమణ అన్నారు. సీపీ బ్రౌన్ గ్రంథాలయంలో సాహితీమూర్తి జానమద్ది హనుమచ్ఛాస్త్రి శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ ఎన్.వి.రమణ తాళపత్ర గ్రంథాలు, అరుదైన పుస్తకాలను పరిశీలించారు. అనంతరం తెలుగు వైభవం అంశంపై స్మారక ఉపన్యాసం చేశారు.''తెలుగు భాష ఉన్నతికి సీపీ బ్రౌన్ ఎంతో కృషి చేశారు. తెలుగుభాష అద్భుతం.. అదొక సంగీత ప్రవాహం. విభజన తర్వాత తెలుగు భాషకు సంరక్షణ కరవైంది. నేతలు.. సంక్షేమ పథకాలు, ఉద్యోగాలపైనే దృష్టి పెడతారు. ఆంగ్ల మాధ్యమంలో చదివితేనే ఉద్యోగాలు వస్తాయనే భ్రమల్లో ప్రభుత్వాలున్నాయి. ఆంగ్లంలో బోధించాలనే ఎస్ఎల్‌పీ సుప్రీంకోర్టులో ఉంది. పిటిషన్ వెనక్కి తీసుకోవాలని చంద్రబాబు, లోకేశ్‌కు చెప్పా.



తెలుగు భాష విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. తమిళనాడు, కర్ణాటక నేతలు భాష కోసం ప్రాణం పెడతారు. తెలుగువారంతా మాతృభాషలోనే మాట్లాడాలి'' అని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు.

# నేను ఎలాంటి రాజీనామా చేయలేదు..

**క్లారిటీ ఇచ్చిన మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్**



**ముంబయి:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి బాధ్యత వహిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నానా పటోలే రాజీనామా చేశారంటూ వచ్చిన వార్తలను ఆయన కొట్టివేశారు. తాను ఎలాంటి రాజీనామా చేయలేదని క్లారిటీ ఇచ్చారు. వాస్తవానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా తన పదవీకాలం మూడేళ్లు మాత్రమేనని, కానీ తాను నాలుగేళ్లుగా అధ్యక్ష పదవిలో కొనసాగుతున్నానని ఆయన చెప్పారు.అయినా తాను పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీ చేయడం, చేయకపోవడం అనేది తమ పార్టీ అంతర్గత వ్యవహారమని పటోలే వ్యాఖ్యానించారు. అయితే ప్రతి ఒక్కరికీ పార్టీ కోసం పనిచేసే అవకాశం దక్కాలని ఆయన అభిప్రాయపడ్డారు. మా పార్టీ గెలిచిన క్రెడిట్ తాను ఎన్నడూ తన ఖాతాలో వేసుకోలేదని, అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి కూడా ప్రతి ఒక్కరూ బాధ్యులేనని ఆయన అన్నారు.కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి విజయం సాధిస్తుందని అంతా భావించారు. కానీ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ మళ్లీ బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమికే మరాఠీ ప్రజలు పట్టంకట్టారు. దాంతో దేవేంద్ర ఫడ్నవీస్ నేతృత్వంలో సంకీర్ణ సర్కారును ఏర్పాటు చేశారు. ఏక్‌నాథ్ షిండే శివసేన పార్టీ అధ్యక్షుడు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ ఎన్సీపీ పార్టీ చీఫ్ అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

PMC By TATA TATA PROJECTS
Marketed By South Icon Group Your Trust Our Legacy
RICHMOND
LIVING SPACES
at ISNAPUR, (Patancheruvu)
COMING SOON....
A life worthy to be called
Your Life



Project Highlights
Grand Club House | Half Basketball Court | Tennis Court | Badminton Court
Infinity Swimming Pool | Party Lawn | Kids Play Area | Business Lounge
Spa And Saloon | Super Market | ATM Centre | Gym | Conference Rooms
Banquet Hall | Jogging Track | Cricket Net | Open Amphitheater | Traffic Free Podium
Reading Lounge | Box Cricket | Creche Area For Kids | Squah Court
Skating Rink | Guest Rooms | Pool View Sundeck
For Offers and more details Contact
9652167668

# బౌలింగ్ యాక్షన్‌పై ఫిర్యాదులు.. షకీబ్‌పై ఈసీబీ వేటు



**ఢాకా:** బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ షకీబ్ అల్ హసన్‌పై ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు వేటు వేసింది. దేశంలో జరిగే పోటీల్లో బౌలింగ్ చేయకుండా నిషేధం విధించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో సర్రే తరఫున బరిలోకి దిగాడు. ఓ మ్యాచ్‌లో బౌలింగ్ యాక్షన్‌పై ఫీల్డ్ అంపైర్ అభ్యంతరం వ్యక్తంచేశాడు. దీంతో విచారణ చేపట్టిన ఈసీబీ ఈమేరకు నిర్ణయం తీసుకుంది. సోమర్‌సెట్‌తో జరిగిన పోరులో షకీబ్ 9 వికెట్లు పడగొట్టాడు. ''బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్ బౌలింగ్‌ను మేం నిషేధించాం. ఈసీబీ పోటీల్లో అతడు బౌలింగ్ చేయడానికి వీల్లేదు. బౌలింగ్ యాక్షన్‌కు సంబంధించి స్వతంత్ర విచారణలో ఇల్లీగల్ అని తేలింది. సోమర్‌సెట్ - సర్రే మ్యాచ్‌లో షకీబ్ బౌలింగ్ యాక్షన్‌పై అంపైర్ల నుంచి ఫిర్యాదులు అందాయి. అతడి బౌలింగ్ యాక్షన్‌ను పరీక్షించాం. అతడి మోచేయి 15 డిగ్రీల కంటే ఎక్కువగా వంగుతున్నట్లు ఫలితాల్లో తేలింది. దీంతో అతడిపై వేటు వేశాం. ఇది డిసెంబర్ 10 నుంచి అమల్లోకి వచ్చినట్లే'' అని ఈసీబీ వెల్లడించింది.

# టీ20ల్లో రికార్డు.. క్రిస్ గేల్‌ను అధిగమించిన పాక్ బ్యాటర్ బాబర్ అజామ్



**ఇస్లామాబాద్** పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ అజామ్ సరికొత్త రికార్డు సృష్టించాడు. టీ20ల్లో అత్యంత వేగంగా 11వేలకు పైగా పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇప్పటివరకు ఈ ఘనత యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ పేరిట ఉండేది. టీ20ల్లో 11వేల పరుగులు చేసిన 11 మంది బ్యాటర్ల జాబితాలోకి చేరాడు. ప్రస్తుతం దక్షిణాఫ్రికాతో పాక్ టీ20 సిరీస్‌లో తలపడుతోంది. రెండో టీ20లో బాబర్ అజామ్ 20 బంతుల్లో 31 పరుగులు చేశాడు. దీంతో మొత్తం టీ20ల్లో 11,020 పరుగులు సాధించాడు. 309 మ్యాచుల్లో 298 ఇన్నింగ్స్‌ల్లో 11 సెంచరీలు, 90 హాఫ్ సెంచరీలు చేశాడు. అయితే, అత్యంత తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే ఈ మార్క్‌ను తాకిన తొలి బ్యాటర్‌గా బాబర్ నిలిచాడు. క్రిస్ గేల్ 314 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయి అందుకొన్నాడు. ప్రపంచ పొట్టి ఫార్మాట్‌లో ఇప్పటివరకు 11 మంది మాత్రమే 11వేలకుపైగా పరుగులు సాధించారు. క్రిస్ గేల్ (14,562) అందరికంటే ముందున్నాడు. షోయబ్ మాలిక్ (13,415), కీరన్ పొలార్డ్ (13,335), హేల్స్ (12,987), విరాట్ కోహ్లీ (12,886), డేవిడ్ వార్నర్ (12,411), జోస్ బట్లర్ (11,967), రోహిత్ శర్మ (11,830), ఆరోన్ ఫించ్ (11,458), విన్స్ (11,158) పరుగులు సాధించారు.

**పాక్‌కు తప్పని ఓటమి**

దక్షిణాఫ్రికా - పాకిస్థాన్ జట్ల మధ్య మూడు టీ20ల సిరీస్ భాగంగా సెంచూరియన్ వేదికగా రెండో మ్యాచ్ జరిగింది. ఇప్పటికే తొలి టీ20లో ఓడిపోయిన పాక్‌కు మరోసారి పరాజయం ఎదురైంది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ 206/5 భారీ స్కోరు చేసింది. సైమ్ అయూబ్ (98*) అదరగొట్టాడు. అతడితోపాటు బాబర్ (31), ఇర్ఫాన్ ఖాన్ (30) ఫర్వాలేదనిపించారు. లక్ష్య ఛేదనలో రీజా హెండ్రిక్స్ (117) సెంచరీతో దక్షిణాఫ్రికాను గెలిపించాడు. రీజాతోపాటు వాన్‌డర్ డస్సెన్ (66) రాణించడంతో 19.3 ఓవర్లలో కేవలం 3 వికెట్లను కోల్పోయి 210 పరుగులు చేసి సఫారీ జట్టు విజయం సాధించింది. దీంతో 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

# ఘనంగా పీవీ సింధు నిశ్చితార్థం



**హైదరాబాద్:** భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు త్వరలోనే పెళ్లిపీటలెక్కబోతున్న సంగతి తెలిసిందే. ఈ నెల 22న వెంకట దత్త సాయిని ఆమె వివాహం చేసుకోనుంది. కాగా.. శనివారం (డిసెంబరు 14న) సింధు, వెంకటసాయిల నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది. కాబోయే వధూవరులు ఉంగరాలు మార్చుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోను సింధు సోషల్ మీడియాలో పంచుకుంటూ 'ఒకరి ప్రేమ మనకు దక్కినప్పుడు, మనం కూడా తిరిగి ప్రేమించాలి. ఎందుకంటే ప్రేమ తనంతట తానుగా ఏమీ ఇవ్వదు' అనే లెబనీస్ రచయిత ఖలీల్ జిబ్రాన్ కోట్‌ను క్యాప్షన్‌గా జోడించింది. పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్త సాయిని సింధు ఈ నెల 22న వివాహమాడనుంది. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో వీరి పెళ్లి జరుగుతుంది. ఈ నెల 20 నుంచి సింధు పెళ్లి వేడుకలు మొదలు కానున్నాయి. డిసెంబర్ 24న హైదరాబాద్‌లో రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు. ''మా రెండు కుటుంబాలకు ఎప్పట్నుంచో పరిచయం ఉంది. కానీ నెల కిందటే పెళ్లి ఖాయం చేసుకున్నాం. జనవరి నుంచి సింధు వరుసగా టోర్నీలు ఆడబోతోంది. అందుకే డిసెంబరు 22న పెళ్లి వేడుకకు ముహూర్తం నిర్ణయించాం. 24న హైదరాబాద్‌లో విందు ఉంటుంది'' అని సింధు తండ్రి పీవీ రమణ మీడియాకు తెలిపారు. కాబోయే దంపతులు సచిన్ తెందూల్కర్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. తదితర ప్రముఖులను కలిసి తమ పెళ్లికి హాజరుకావాలని కోరారు.

# గబ్బాలో తొలిరోజు వరుణుడిదే ఆధిక్యం



**గబ్బా:** బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో మూడో టెస్టుకు వరుణుడి గండం ఎదురైంది. గబ్బా వేదికగా మొదలైన మ్యాచ్‌లో తొలి రోజు కేవలం 13.2 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యపడింది. దాదాపు రెండున్నర సెషన్ల ఆట వర్షార్పణమైంది. టాస్ నెగ్గిన భారత్ బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన ఆసీస్ తొలిరోజు ముగిసేసరికి వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేసింది. క్రీజ్‌లో నాథన్ మెక్‌స్వీనీ (4*), ఉస్మాన్ ఖవాజా (19*) ఉన్నారు. భారత బౌలర్లు జస్‌ప్రీత్ బుమ్రా, సిరాజ్, ఆకాశ్‌దీప్ కట్టుదిట్టంగా బంతులేసినా ఆసీస్ మాత్రం వికెట్ ఇవ్వలేదు.

**ఆదివారం అదనంగా కొన్ని ఓవర్లు**

ఇవాళ కేవలం గంట ఆట మాత్రమే సాధ్యం కావడంతో రెండో రోజు (ఆదివారం) అదనంగా ఓవర్లను పొడిగించడం విశేషం. వాతావరణం అనుకూలిస్తే 98 ఓవర్లపాటు ఆట జరిగే అవకాశం ఉంది. ఆటను కూడా అర్ధగంట ముందుగానే ప్రారంభిస్తారు. అయితే, వాతావరణ శాఖ మాత్రం ఈ వారమంతా వర్షం పడే అవకాశాలు ఉన్నట్లు చెబుతోంది. దీంతో మ్యాచ్ ఫలితం చూస్తామా? లేదా? అని అభిమానుల్లో టెన్షన్ నెలకొంది. మరో వైపు మ్యాచ్‌ను చూద్దామని వచ్చిన అభిమానులకు ఇవాళ తీవ్ర నిరాశే ఎదురైంది. కానీ, క్రికెట్ ఆస్ట్రేలియా మాత్రం వారికి ఊరటనిచ్చేలా టికెట్ల సొమ్మును రిఫండ్ చేస్తామని ప్రకటించింది.

**రెండో రోజు ఆట టైమింగ్స్ ఇలా..**
**(భారత కాలమానం)**

**తొలి సెషన్ :** ఉదయం 5.20 గంటల నుంచి 7.50 గంటల వరకు
**లంచ్ బ్రేక్:** ఉదయం 7.50 నుంచి 8.30 వరకు
**రెండో సెషన్:** ఉదయం 8.30 నుంచి 10.30 గంటల వరకు
**టీ బ్రేక్:** ఉదయం 10.30 గంటల నుంచి 10.50 గంటల వరకు
**మూడో సెషన్:** ఉదయం 10.50 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 గంటల వరకు పూర్తి ఓవర్ల కోటాను వేయించేందుకు అవసరమైతే మధ్యాహ్నం 1.20 గంటల వరకు పొడిగించే అవకాశం

**బ్రిస్బేన్‌లో సారా తెందూల్కర్?**

భారత క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ కుమార్తె సారా తెందూల్కర్ బ్రిస్బేన్‌లో కనిపించారు. మూడో టెస్టు మ్యాచ్‌ను వీక్షించేందుకు మైదానానికి వచ్చింది. భారత మాజీ క్రికెటర్లు హర్భజన్ సింగ్, జహీర్ ఖాన్ కూడా లైవ్ స్ట్రీమింగ్‌లో కనిపించారు.

# బుమ్రా.. టెస్టులను వదిలేయ్

## షోయబ్ అక్తర్ సూచన



**లాహోర్:** టీమ్ఇండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్‌ను టెస్టుల నుంచి వైదొలగాలని పాకిస్థాన్ మాజీ ఫాస్ట్‌బౌలర్ షోయబ్ అక్తర్ సూచించాడు. ఎక్కువకాలంపాటు కెరీర్‌ను కొనసాగించాలంటే టెస్టులను వదిలేసి పరిమిత ఓవర్ల క్రికెట్‌పైనే దృష్టిపెట్టాలన్నాడు. టెస్టు క్రికెట్‌కు అవసరమైన ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడంలో ఫాస్ట్‌బౌలర్లు సవాళ్లు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నాడు. ఈ క్రమంలోనే ప్రస్తుతం ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్‌గా ఉన్న బుమ్రా ఫిట్‌నెస్ గురించి అక్తర్ ఆందోళన వ్యక్తం చేశాడు. 'టీ20, వన్డే ఫార్మాట్లు బుమ్రాకు నప్పుతాయి. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అతను బాగా రాణిస్తాడు. ఎందుకంటే అతను లెంగ్త్‌ని అర్థం చేసుకున్నాడు. డెత్ ఓవర్లలో, పవర్‌ప్లేలో బంతిని రెండు వైపుల స్వింగ్ చేయగలడు. అయితే, టెస్టు క్రికెట్‌లో సుదీర్ఘ స్పెల్స్ వేయాల్సి ఉంటుంది. బ్యాటర్లు పేసర్ల బౌలింగ్‌లో షాట్లు ఆడటానికి ఇష్టపడరు. అప్పుడు వేగం కీలకమవుతుంది. బంతిని వేగంగా సంధించకపోతే బాల్ సిమ్ లేదా రివర్స్ స్వింగ్ కాదు. ఇప్పుడు ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇది బౌలింగ్ తీరుపై పలు ప్రశ్నలకు లేవనెత్తుతుంది. టెస్ట్ క్రికెట్‌లో బుమ్రా వికెట్లు తీస్తాడు. కానీ, టెస్టుల్లో కొనసాగాలంటే అతను వేగాన్ని పెంచాలి. ఇలా చేయడం వల్ల అతను గాయపడే ప్రమాదం ఉంది. నేను బుమ్రా స్థానంలో ఉంటే వన్డేలు, టీ20లకే పరిమితమయ్యేవాడిని. అతను ఐపీఎల్, వన్డేలు, టెస్టులు ఆడాలనుకుంటున్నాడు. కాబట్టి, శరీరం అలసటకు గురవకుండా చూసుకోవాలి. బుమ్రా ప్రపంచ క్రికెట్‌కు గొప్ప ఆస్తి. అలాంటి ప్లేయర్లపై ఎక్కువ భారం పడకుండా మనం కాపాడుకోవాలి' అని షోయబ్ అక్తర్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.

# రెండోసారి రిటైర్‌మెంట్ ప్రకటించిన పాకిస్థాన్ క్రికెటర్



**లాహోర్:** పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ ఆమిర్ మరోసారి అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. పాక్ 2017లో ఛాంపియన్స్ ట్రోఫీని సాధించడంలో కీలకపాత్ర పోషించిన ఆమిర్.. 2020 డిసెంబరులో తొలిసారి రిటైర్‌మెంట్ ప్రకటించాడు. అయితే, 2024 మార్చిలో ఆ నిర్ణయంపై వెనక్కి తగ్గాడు. ఈ ఏడాది జూన్‌లో జరిగిన టీ20 ప్రపంచ కప్‌లో పాక్ తరఫున నాలుగు మ్యాచ్‌లు ఆడి ఏడు వికెట్లు పడగొట్టాడు. ఈ టోర్నీలో పాకిస్థాన్ గ్రూపు దశలోనే ఇంటిముఖం పట్టిన సంగతి తెలిసిందే. 'అన్ని రకాలుగా జాగ్రత్తగా ఆలోచించిన తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్‌మెంట్‌పై కఠినమైన నిర్ణయం తీసుకున్నాను.ఇది అనివార్యమైనది. తర్వాతి తరం పాక్ క్రికెట్‌ను మరింత ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు ఇదే సరైన సమయమని భావిస్తున్నాను. నా దేశానికి ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలో ఎప్పటికీ గొప్ప గౌరవం. పీసీబీకి, నా కుటుంబ సభ్యులకు, స్నేహితులకు అన్నింటికంటే మించి నాకు మద్దతుగా నిలిచిన అభిమానులకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను' అని మహమ్మద్ ఆమిర్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు.

**నిషేధం ఎదుర్కొని..**

2009లో అరంగేట్రం చేసిన ఈ ఎడమ చేతివాటం పేసర్ అన్ని ఫార్మాట్లలో కలిపి 271 వికెట్లు పడగొట్టాడు. పాకిస్థాన్ 2009 టీ20 ప్రపంచ కప్ సాధించిన జట్టులో ఇతను భాగంగా ఉన్నాడు. 2010లో ఇంగ్లాండ్‌లో స్పాట్ ఫిక్సింగ్‌కు పాల్పడి ఐదేళ్లు నిషేధం ఎదుర్కొన్నాడు. 2016లో రీ ఎంట్రీ ఇచ్చిన ఆమిర్.. 2017లో పాకిస్థాన్ ఛాంపియన్స్ ట్రోఫీ సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. భారత్‌తో జరిగిన ఫైనల్‌లో ఆమిర్ 3/16తో మెరిశాడు.

# వర్ధమాన క్రీడాకారులకు స్ఫూర్తిగా గుకేశ్

## విశ్వనాథన్ ఆనంద్

**ఢిల్లీ:** ఇటీవల ముగిసిన ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో గుకేశ్ విశ్వవిజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. హోరాహోరీగా సాగిన ప్రపంచ మ్యాచ్‌లో 14వ రౌండ్లో.. అనుభవజ్ఞుడు, డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్‌ను ఓడించిన గుకేశ్ మొత్తంగా 7.5 పాయింట్లతో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచాడు. గుకేశ్ పిన్న వయసులో (18 ఏళ్ల 08 నెలల 14 రోజులు) ఈ ఘనత సాధించిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. అంతేకాదు చెస్ మేటి విశ్వనాథన్ ఆనంద్ (5 సార్లు) తర్వాత జగజ్జేతగా నిలిచిన రెండో భారతీయుడిగా నిలిచాడు. దీంతో గుకేశ్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. విశ్వనాథన్ ఆనంద్ కూడా గుకేశ్‌కు అభినందనలు తెలిపాడు. 18 ఏళ్లకే ప్రపంచ ఛాంపియన్ అవడం చిన్న విషయం కాదన్న ఆనంద్.. ఇది వర్ధమాన క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుందన్నాడు. గుకేశ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న విశ్వనాథన్ ఆనంద్.. ఓ పాత న్యూస్ పేపర్ కటింగ్‌ను సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. ఆనంద్ స్థాపించిన వెస్ట్‌బ్రిడ్జ్ ఆనంద్ చెస్ అకాడమీ మొదటి బ్యాచ్‌లో గుకేశ్ భాగంగా ఉన్నాడు. అప్పుడే గుకేశ్‌ను మొదటిసారి కలిశానని ఆనంద్ పేర్కొన్నాడు. 'మీరు ఇద్దరు ప్రపంచ ఛాంపియన్‌లను గుర్తించగలరా? గుకేశ్ ఇక్కడ ఉన్నాడని మొదటిసారి గమనించాను. తరగది గదిలో నిశ్శబ్దంగా ఉండేవాడు, ఎల్లప్పుడూ చెప్పే విషయాలను ఎంతో శ్రద్ధతో వింటూ అర్థం చేసుకునేవాడు' అని పేర్కొంటూ పాత న్యూస్ పేపర్ కట్టింగ్‌ను సోషల్ మీడియాలో పంచుకున్నాడు. ప్రజ్ఞానంద, రక్షిత రవి, లియోన్ ల్యూక్ వంటి యువ చెస్ ప్లేయర్ల పేర్లను ప్రస్తావిస్తూ వాకాలోనే వారి అద్భుతమైన కెరీర్‌కు నాంది పడిందన్నాడు. 2020 నుంచి వాకాలో విశ్వనాథన్ ఆనంద్ మార్గనిర్దేశనం గుకేశ్ కెరీర్‌ను మలుపు తిప్పింది.ఈ వీడియో..

**నా కుటుంబ వారసత్వ సంపదలో భాగమవుతుంది: ఆనంద్ మహీంద్రా**

ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన గుకేశ్‌కు ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా గతేడాది దుబాయ్‌లో గుకేశ్‌తో కలిసి చెస్ ఆడిన విషయాన్ని గుర్తచేసుకున్నాడు. ఆ వీడియోను తాజాగా 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేసిన మహీంద్రా.. ఇది తన కుటుంబ వారసత్వ సంపదలో భాగమవుతుందని వెల్లడించారు.



# 2025 చివరికి 26600కు నిఫ్టీ



**ముంబయి:** వినియోగం తగ్గుముఖం పట్టడం, అధిక ద్రవ్యోల్బణం, నిధుల వ్యయం అధికంగా ఉండటం వల్ల కార్పొరేట్ సంస్థల ఆదాయాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆకర్షణీయంగా నమోదు కావడం లేదు. సెప్టెంబరు త్రైమాసికంలో దేశ వృద్ధి రేటు కూడా అంచనాల కంటే తగ్గడంతో, పూర్తి ఆర్థిక సంవత్సరానికీ వృద్ధిరేటు అంచనాలను ఆర్‌బీఐ తగ్గించింది. దీంతో స్టాక్ మార్కెట్లో విదేశీ మదుపరులు తమ పెట్టుబడులను కొంత వెనక్కి తీసుకోవడం, పోర్ట్‌ఫోలియోల్లో మార్పులు చేసుకుంటున్నారు. అయితే డిసెంబరులో విదేశీ మదుపర్లు మళ్లీ కొనుగోళ్లకు దిగడం గమనార్హం. మన స్టాక్‌మార్కెట్ ప్రస్థానంపై అంతర్జాతీయ బ్రోకింగ్, ఆర్థిక సేవల సంస్థ జెఫ్రీస్ తాజాగా ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. వచ్చే ఏడాది డిసెంబరుకు నిఫ్టీ 50 సూచీ 26,600 పాయింట్ల వద్ద ఉంటుందని తాజాగా అంచనా వేసింది.

**ఈ నివేదిక ప్రకారం..**

ప్రస్తుతం నిఫ్టీ 50, ముందస్తు పీఈ నిష్పత్తి (ఫార్వార్డ్ ప్రైస్ ఎర్నింగ్ రేషియో) గత అయిదేళ్ల సగటు కంటే ఎక్కువగా ఉంది. ఇక్కడి నుంచి కూడా 10% లాభాలు ఆర్జించే అవకాశం ఉంది. వచ్చే ఏడాదిలో కార్పొరేట్ సంస్థలు అధిక ఆదాయాలు నమోదు చేసే అవకాశం ఉండటం ఇందుకు నేపథ్యం. స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్‌తో పోల్చితే లార్జ్ క్యాప్ కంపెనీలే పెట్టుబడులకు మేలు. ఆర్థిక సేవలు, ఐటీ, టెలికాం, ఆటోమొబైల్, వైద్య ఆరోగ్య సేవలు, వినియోగం, విద్యుత్తు, స్థిరాస్తి రంగాల్లో పెట్టుబడులు మంచి ప్రతిఫలాన్ని ఇచ్చే అవకాశం ఉంది.

**వృద్ధి రేటు కోలుకుంటుంది:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు కొంత మందగమనం కనిపిస్తున్నా, దేశ వృద్ధి రేటు వచ్చే ఏడాది ద్వితీయార్థం నుంచి మెరుగుపడుతుందని జెఫ్రీస్ అంచనా వేస్తోంది. గత రెండు నెలల్లో స్టాక్‌మార్కెట్లో విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) లు పెద్దఎత్తున పెట్టుబడులు ఉపసంహరించుకున్నారు. దీనివల్ల స్టాక్‌మార్కెట్లో 'కరెక్షన్' వచ్చింది. అయితే దేశీయ సంస్థలు, రిటైల్ మదుపరుల నుంచి పెట్టుబడుల ప్రవాహం ఆగకపోవటంతో ఎక్కువ నష్టం జరగలేదు. పైగా త్వరగా సూచీలు కోలుకున్నాయి. ఎఫ్ఐఐలు ఈ నెలలో తొలి 10 రోజుల్లోనే రూ.25,000 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టారు. ఈ ఏడాదిలో చూస్తే, ఐపీఓల ద్వారా వివిధ కంపెనీలు రూ.1.5 లక్షల కోట్లు సమీకరించాయి. ఐపీఓల జోరు వచ్చే ఏడాదిలోనూ కొనసాగుతుందని జెఫ్రీస్ వివరించింది.

**మొబిక్విక్ ఇష్యూకు 119 రెట్ల స్పందన**

రూ.572 కోట్ల సమీకరణ నిమిత్తం వన్ మొబిక్విక్ సిస్టమ్స్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకు వచ్చింది. ఇష్యూ ముగిసేసరికి 119.38 రెట్ల స్పందన లభించింది. ఇష్యూలో 1,18,71,696 షేర్లను విక్రయానికి ఉంచగా.. 1,41,72,65,686 షేర్లకు బిడ్‌లు వచ్చాయి. రిటైల్ మదుపర్ల విభాగంలో విశేష స్థాయిలో 134.67 రెట్ల స్పందన లభించింది.

**2025లో జెఫ్రీస్ అధిక ఆశాభావంతో ఉన్న కంపెనీలివీ**

కోల్ ఇండియా, యాక్సిస్ బ్యాంక్, టీవీఎస్ మోటార్, గోద్రేజ్ ప్రాపర్టీస్, జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, ఎస్‌బీఐ, భారతీ ఎయిర్‌టెల్, సన్ ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్.



## మాస్ అవతార్‌లో నరేశ్..

### ఆకట్టుకునేలా 'బచ్చల మల్లి' ట్రైలర్

**హైదరాబాద్:** అల్లరి నరేశ్ కథానాయకుడిగా నటిస్తోన్న చిత్రం 'బచ్చల మల్లి' . అమృత అయ్యర్ కథానాయిక. సుబ్బు మంగదేవి దర్శకత్వం వహిస్తున్నారు. హాస్య మూవీస్ పతాకంపై రాజేశ్ దండా, బాలాజీ గుత్తా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. డిసెంబర్ 20న ఈ సినిమా విడుదల కానుంది. తాజాగా ఈసినిమా ట్రైలర్ ను చిత్రబృందం విడుదల చేసింది. 1990 నేపథ్యంలో సాగే ఈ కథలో నరేశ్ యాక్టింగ్ అద్భుతంగా ఉంది. నరేశ్ మాస్ లుక్‌లో కనిపించారు. ప్రతి విషయంలో గొడవపడే వ్యక్తి ప్రేమలో పడటం.. ఆతర్వాత అతడికి ఎదురైన సంఘటనలేమిటి? అనే అంశాలతో ఆసక్తికరంగా ట్రైలర్ సాగింది.

## మీ పిల్లలకు ఇదొక్కటి నేర్పండి

ఎన్నో మంచి అలవాట్లు వస్తాయి: పూరి జగన్నాథ్



పిల్లలకు పరిశుభ్రంగా ఉండటం, ఉంచటం నేర్పితే ఎన్నో మంచి అలవాట్లు వస్తాయని సినీ దర్శకుడు పూరి జగన్నాథ్ అన్నారు. 'పూరి మ్యూజింగ్స్' పేరుతో ఆయన వివిధ అంశాలపై మాట్లాడుతున్న సంగతి తెలిసిందే. తాజాగా 'టాయ్‌లెట్ గాడెస్' అనే దానిపై మాట్లాడారు. ''జపాన్ సంస్కృతిలో కొంతమంది దేవతలున్నారు. అందులో ఒక దేవత టాయ్‌లెట్ గాడెస్. ఆమె పేరు ఉకెమోచి నకోమి . జపాన్‌లో టాయ్‌లెట్ అంటే, ఒక పవిత్ర ప్రదేశం. దానిని శుభ్రంగా ఉంచితే ఆరోగ్యం, సౌభాగ్యం కలుగుతాయని వాళ్ల నమ్మకం. అందుకే వాళ్ల పిల్లలకు చిన్నప్పటి నుంచే క్లీనింగ్ నేర్పుతారు. బాత్రూమ్ తలుపు తెరవగానే గుడ్ ఫీలింగ్ రావాలి. ఎక్కడా ఒక్క మచ్చ కూడా ఉండకూడదు. మంచి సువాసన రావాలి. పరిశుభ్రత అనేది వాళ్ల ఇంటి పనిలో ఒక భాగం. ఎప్పుడు టాయ్‌లెట్‌కు వెళ్లినా, వాడుకున్న తర్వాత శుభ్రం చేసి పెట్టడం వాళ్లకు అలవాటు. ఒకవేళ వాళ్లు వేరే వాళ్ల ఇంటికి వెళ్లినా, అక్కడా అలాగే చేస్తారు. పరిశుభ్రంగా ఉండటమనేది వాళ్ల రక్తంలో ఉంది. ఇది శుభ్రత, సౌభాగ్యం, ఆధ్యాత్మికతల కలయిక. ఈ టాయ్‌లెట్ గాడెస్ మీద పాట కూడా ఉంది. అది పిల్లలందరికీ నేర్పుతారు. ఈ పాటను వారంతా పవిత్రంగా పాడతారు. ఇవన్నీ మనకు జోక్‌లా అనిపించవచ్చు. కానీ, ఒక మంచి అలవాటుని తర్వాతి తరాలు మర్చిపోకుండా పాటించాలంటే, వాళ్ల చేసే పనిమీద భక్తిని పెంపొందించాలి''. ''పరిశుభ్రమైన టాయ్‌లెట్ సంపద, అందాన్ని తీసుకొస్తుంది. ఇది నిజం. జపాన్‌లో పబ్లిక్ టాయ్‌లెట్స్ కూడా క్లీన్‌గా ఉంటాయి. ప్రతి మనిషి రోజూ చేయాల్సిన పనులు ఫాలో అవుతారు. ఇంటి ముందు చెప్పులు ఒక క్రమ పద్ధతిలో పెట్టడం, ఇల్లు శుభ్రం చేయటం ఇలా ఎన్నో విషయాల్లో పిల్లలకు శిక్షణ ఇస్తారు. ఎలా కూర్చోవాలో కూడా చెబుతారు. అక్కడ ఒక్కో మంచి పనికి ఒక్కో దేవత ఉంది. మొత్తం 65మంది దేవతలున్నారు. వీరంతా వాళ్ల మతం షింటో నుంచి వచ్చారు. షింటో బుద్ధిజం నుంచి వచ్చింది. బోధిసత్వుడు చెప్పిందే వాళ్లకు వేదం. మనం కూడా మన పిల్లలకు చదువుతో పాటు క్లీన్‌గా ఉండటం అలవాటు చేయాలి. చిన్నప్పుడే ఇంట్లో పనులు చెప్పటం, వస్తువులు సర్ది పెట్టడం నేర్పాలి. పరిశుభ్రంగా ఉండటం అలవాటైతే తెలియకుండా ఇంకెన్నో మంచి అలవాట్లు వస్తాయి'' అని పూరి జగన్నాథ్ అన్నారు.

## 'పుష్ప-3'లో విజయ్ దేవరకొండ



'పుష్ప ది రైజ్', 'పుష్ప 2 ది రూల్'కు కొనసాగింపుగా 'పుష్ప 3: ది ర్యాంపేజ్' తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఈ విషయాన్ని తెలియజేస్తూ 'పార్ట్ 2' క్లైమాక్స్‌లో పుష్పరాజ్‌పై ఒక వ్యక్తి బాంబు దాడికి పాల్పడినట్లు చూపించారు. అయితే ఆ వ్యక్తి విజయ్ దేవరకొండ అని వార్తలు వస్తున్నాయి. 'పుష్ప 3'లో విజయ్ దేవరకొండ హీరోగా కనిపించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. దీనిపై తాజాగా నటి రష్మిక స్పందించారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె దీని గురించి మాట్లాడారు. ''మీలాగే నాక్కూడా ఆ విషయం గురించి తెలియదు. దర్శకుడు సుకుమార్ ప్రతి విషయంలో సస్పెన్స్ కొనసాగిస్తారు. చివరి వరకూ విషయాన్ని బయటపెట్టరు. 'పుష్ప 2'కు సంబంధించిన విషయాలను కూడా షూట్ సమయంలోనే చెప్పేవారు. సినిమా క్లైమాక్స్‌లో కనిపించిన వ్యక్తిని చూసి.. 'ఇతనెవరు?' అని నేనూ ఆశ్చర్యపోయా'' అని రష్మిక సమాధానం ఇచ్చారు. ప్రేక్షకుల మాదిరిగానే తాను కూడా ఆ వ్యక్తి ఎవరో తెలుసుకోవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని చెప్పారు. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ తెరకెక్కించిన సరికొత్త చిత్రం 'పుష్ప 2 ది రూల్'. 2021లో విడుదలైన 'పుష్ప ది రైజ్'కు కొనసాగింపుగా ఇది రూపుదిద్దుకుంది. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై ఇది నిర్మితమైంది. ఫహాద్ ఫాజిల్, అనసూయ, సునీల్, జగపతి బాబు కీలకపాత్రలు పోషించారు. పుష్ప రాజ్‌గా అల్లు అర్జున్, శ్రీవల్లిగా రష్మిక నటన అందరినీ ఆకట్టుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా దూసుకెళ్తోంది. విడుదలైన ఆరు రోజుల్లోనే రూ.1000 కోట్ల గ్రాస్ వసూలు చేసి సరికొత్త రికార్డులు సృష్టించింది. అతి తక్కువ సమయంలో రూ.1000 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టిన సినిమాగా రికార్డు సృష్టించింది.

## బాలకృష్ణ 'డాకు మహారాజ్' ఫస్ట్ సింగిల్ వచ్చేసింది!



బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'డాకు మహారాజ్'. శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్ కథానాయికలు. బాబీ దేవోల్, చాందిని చౌదరి ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శనివారం చిత్రంలోని ఫస్ట్ సింగిల్ 'ది రేజ్ ఆఫ్ డాకు' లిరికల్ వీడియోను విడుదల చేశారు. తమన్ స్వరాలు సమకూర్చిన ఈ పాటకు అనంత్ శ్రీరామ్ సాహిత్యం అందించారు. భరత్ రాజ్, నకాష్ అజీజ్, రితేష్ జి రావ్, కె.ప్రణతి ఆలపించారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ఈసినిమా ద్వారా మీముందుకు జంద్యాల కామెడీ



చెన్న క్రియేషన్స్ పై బ్యానర్ పై " తెలియదు.. గుర్తులేదు.. మర్చిపోయా " అనే సినిమా నిర్మించడం అయినది.. పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉండగా డైరెక్టర్ వెంకటేష్ వీరవరపు మీడియా తో మాట్లాడుతూ ఏజే కథలు సంస్థ ద్వారా నాకు ఈ సినిమా అవకాశం వచ్చింది. జంద్యాల స్లాప్ స్టిక్ కామెడీ కి పునాది వేశారు ఆ రోజుల్లో..అలాంటి స్లాప్ స్టిక్ కామెడీ ని మళ్ళీ మీ ముందుకు తీసుకువస్తున్నాను అని ధైర్యంగా చెప్తున్నాను.ఈ చిత్రం లో మెయిన్ లీడ్ గా చేస్తున్న నివాస్ కూడా పక్కనే ఉండి తన ఈ సినిమా ప్రస్థానం కూడా తెలియచేసారు.ఏజే కథలు సంస్థ ద్వారా తనకి మెయిన్ లీడ్ గా అవకాశం వచ్చిందని చెప్పారు.. వైజాగ్ లో స్టడీస్ కంప్లీట్ అవ్వగానే.. ఈ సినిమా లో సీనియర్ ఆర్టిస్టులు తో పని చెయ్యడం చాలా ఆనందం గా ఉందని.. చెప్పారు.. **చిత్రం:** తెలియదు.. గుర్తులేదు.. మర్చిపోయా.. **డైరెక్టర్:** వెంకటేష్ వీరవరపు **కథ:** ఏ.జె. కథలు **సంగీతం :** అజయ్ పట్నాయక్..

## 'లంచ్ కొస్తావా మంచె కొస్తావా' పాటకు స్టెప్పులేసిన రాజమౌళి దంపతులు

ప్రముఖ సంగీత దర్శకుడు ఎమ్. ఎమ్. కీరవాణి ఇంట్లో పెళ్లి సందడి నెలకొన్న విషయం తెలిసిందే. ఆయన చిన్న కుమారుడు శ్రీ సింహా త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్నాడు. సీనియర్ నటుడు మురళీ మోహన్ మనవరాలు రాగ మాగంటి ని వివాహం చేసుకోబోతున్నాడు. ఇప్పటికే వీరిద్దరి ఎంగేజ్‌మెంట్ గ్రాండ్‌గా జరిగిన విషయం తెలిసిందే.దుబాయ్‌లో వీరి పెళ్లి జరగబోతుండగా.. ఈ పెళ్లి వేడుకకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్‌లో భాగంగా.. సంగీత్ వేడుక జరుగగా.. ఈ వేడుకలో దర్శకధీరుడు రాజమౌళి తన డాన్స్‌తో అలరించాడు. అమ్మా నాన్న ఓ తమిళ అమ్మాయి సినిమాలోని 'లంచ్ కొస్తావా మంచె కొస్తావా' పాటకు రాజమౌళి దంపతులు కలిసి స్టెప్పులేశారు. ఎప్పుడు సినిమాలతో బిజీగా ఉండే రాజమౌళి తన భార్యతో కలిసి సరదాగా డాన్స్ చేయడంతో ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.



## భారతీయ సినిమాకు రాజ్‌కపూర్ అందించిన సేవలు ఎనలేనివి



**అమరావతి:** భారతీయ సినిమాకు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు, పద్మభూషణ్ గ్రహీత రాజ్‌కపూర్ చేసిన కృషి ఎనలేనిదని ఏపీ డిప్యూటీ సీఎం, ప్రముఖ సినీనటుడు పవన్‌కల్యాణ్‌అన్నారు. రాజ్‌కపూర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా పవన్‌కల్యాణ్ ట్వీటర్ వేదిక ద్వారా నివాళి అర్పించారు. ది షోమ్యాన్ ఆఫ్ ఇండియన్ సినిమా' గుర్తింపు పొందిన రాజ్‌కపూర్ భారతీయ సినిమాకు అందించిన అపారమైన సేవలకు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. తన అసాధారణమైన నటనతో హిందీ చిత్ర పరిశ్రమను పునర్నిర్మించారని తెలిపారు.మూడు జాతీయ అవార్డులు, 11 ఫిల్మ్‌ఫేర్ అవార్డులు సొంతం చేసుకుని అంతర్జాతీయ గుర్తింపు పొందారని కొనియాడారు. అతని టైమ్‌లెస్ క్లాసిక్ ' ఆవారా' మూవీ నేటికి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను అలరిస్తూనే ఉందని తెలిపారు. కపూర్ కుటుంబం రాజ్‌కపూర్ వారసత్వాన్ని నిలబెట్టిందని కొనియాడారు.

## నీ నుంచి ఎంతో స్ఫూర్తి పొందాను.. రానాకు సమంత బర్త్‌డే విషెస్



రానా దగ్గుబాటి పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా అభిమానులు ఆయనకు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇదే సమయంలో సినీ సెలబ్రిటీలు సైతం రానాకు విషెస్ తెలుపుతున్నారు. ఈ క్రమంలో స్టార్ నటి సమంత సైతం రానాకు ప్రత్యేకంగా బర్త్‌డే విషెస్ తెలియజేశారు. 'హ్యాపీ బర్త్ డే రానా. నువ్వు చేసే ప్రతి పనిలోనూ వంద శాతం ఫోకస్ పెడుతుంటావు. ఈ విషయంలో నీ నుంచి నేను ఎంతో స్ఫూర్తి పొందాను. నేను ఎప్పటికీ నీ అభిమానినే. దేవుడు ఆశీర్వాదులు నీకు ఎప్పుడూ ఉండాలి' అంటూ ఇన్‌స్టా వేదికగా పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. కాగా, రానా ప్రస్తుతం సరికొత్త టాక్ షోతో ప్రేక్షకులను అలరిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే 'నం1 యారి' అంటూ ఓటీటీలో సందడి చేసిన రానా.. ఇప్పుడు 'ది రానా దగ్గుబాటి షో' అనే పేరుతో అభిమానులను అలరిస్తున్నాడు. ఈ షో ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో నవంబర్ 23 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com